


THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Thursday, the 18th October 1956

The House met in the Assembly Hall Kurnool, at nine of the clock Mr Speaker (The Hon Sri R Lakshminarasimham Dora) in the Chair

I QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

Transfer of Government Servants

404

* 489 Q SRI M NAGI REDDI — Will the Hon the Chief Minister be pleased to state

whether it is a fact that the Government have issued orders not to transfer the Government servants who are about to retire to their own districts ?

THE HON Dr B GOPALA REDDI —No such general orders have been issusd

SRI S VEMAYYA — గవర్నమెంటు order యివ్వకపోయినప్పటికీ కనీసము retire అయ్యే సమయములో వారి జన్మస్థానాలైన ప్రదేశాలకు transfer చేసేదానికి ప్రభుత్వము ఇప్పటికైనా instructions యిచ్చేదానికి పూనుకుంటుందా?

THE HON Dr B GOPALA REDDI —మామూలుగా సర్వీస్‌లో కొందరు ఉద్యోగస్థులు వాండ్ల వాండ్ల జిల్లాలలో వుండకుండావుంటే మంచిదేమోనని ఒకటివుంది తీరా retire అయ్యేటప్పుడు మళ్లీ ఆజిల్లాకు పంపించడమంటే చాల dislocation ఔతుందేమోనని భయముంది

SRI VAVILALA GOPALAKRISHNAYYA —అధ్యక్షా ఇదిమార్చడానికి యిబ్బందిగా వుంటుందని అంటున్నారు కనీసము వాండ్లు retire అయ్యేముందు వాండ్లకు యివ్వవలసిన pension regularise చేస్తారా ? Retire అయిన వాండ్లు చాలాయిబ్బందులు పడుతున్నారు వాండ్లు retire అయిన తర్వాత ఒకసంవత్సరము రెండు సంవత్సరాలుకూడా ఔతుంది వాండ్లకు pension రావటానికి దానిని immediate గా యిచ్చేటట్లు చూస్తారా ?

[18th October 1956

THE HON Dr B GOPALA REDDI — ఇటీవల దానిని గురించి A G కి, గవర్నమెంటుకు చాల ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినాయి Retire అయ్యేదానికి 6 నెలల ముందే pension papers అంతాకూడా తయారుచేయవలసిందని మేము ఉత్తరువులు చేసినాము ఐనప్పటికికూడా కొంత ఆలస్యమౌతుంది ఈవిషయంలో A G Dept వారు కూడా పరిశీలన చేస్తున్నారు

SRI G YELLAMANDA REDDI —Gezetted officers ను మార్చకుండ వుండడము మంచిదే కాని N G Os విషయంలో మార్చడానికి ఆక్షేపణ ఏమైనా వుందా ?

THE HON Dr B GOPALA REDDI — N G Os ముప్పాతిక ముప్వీసము వారి వారి జిల్లాలలోనే వుంటారు ఎవరో Sanitary Inspectors అలాంటివారు బయటవుంటారు తీరా వాండ్లు retire అయ్యేటపుడు వాండ్లను వారి వారి జిల్లాలకు పంపించాలంటే కొంత dislocation అవుతుంది

Flood Relief works in Vedullagedda

405

*633 Q SRI B APPARAO —Will the Hon the Deputy Chief Minister be pleased to state

(a) the amount sanctioned for Flood Relief works in respect of Vedullagedda in Anakapalli Taluk,

(b) why the works under execution were stopped, and

(c) when will the works be com-leted?

THE HON SRI N SANJEEVA REDDI —

(a) Rs 29 100/- comprising Rs 13,800/ for the left flood bank and Rs 15,300/- for the right flood bank of Vedullagedda

(b) and (c) The repairs to the right flood bank of Vedullagedda and also to the left flood bank excepting the portion in S No 134 are reported to have been completed The work in S No 134 alone was deferred by Executive Engineer, Visakhapatnam Division as he received a suit notice from Sri Kakarlapudi Satyanarayanaraju saying that the restoration of the flood bank could not be proceeded with until the land is acquired and compensation paid to him The Executive Engineer has since received the consent statement of the owner and the work is proposed to be taken up after the rainy season is over and completed before the end of January 1957

Irrigation Tank of Balusapadu

406

* 802-Q SRI VAVILALA GOPALAKRISHNAYYA —Will the Hon the Minister for Revenue be pleased to state

(a) whether it is a fact that the Irrigation Tank of Balusapadu of Sattenapalli taluk was breached and washed away 140 houses this year and last year and

(b) if so, what was the action taken to protect the tank and the houses ?

THE HON SRI K CHANDRAMOULI —

(a) & (b) The Minor Irrigation tank of Balusapadu village of Sattenapalli taluk was breached due to heavy rains in September 1954 One hundred and twenty five houses were damaged of which three were tiled houses, and the rest thatched Necessary repairs to the tank were executed during 1954 55 at an estimated cost of Rs 2 550/ In deserving cases the victims of the cyclone were also awarded a cash grant of Rs 870/ by the Revenue Divisional Officer, Guntur

The tank was not breached during 1955 On 30 7 56 the tank bund was cut open wantonly and deliberately by some of the villagers There was however no damage to any houses Action is being taken to prosecute the culprits and also to repair the tank

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అధ్యక్షా యీ ఇండ్లు ప్రతి తడవకూడా ఏమాత్రము ప్రవాహము వచ్చినా మునిగిపోతూ వుంటాయి వాండ్లకు మరొక స్థలము ఏదైనా యిప్పించే ఏర్పాటుచేయించుతారా ?

THE HON SRI K CHANDRAMOULI —అటువంటి అవసరము ఏదైనావుంటే చేయనేచేస్తాము

SRI S VEMAYYA — 125 ఇండ్లు పడిపోయినవి వారికి సహాయము చేశామన్నారే ఎంతమందికి సహాయము చేశారు ?

THE HON SRI K CHANDRAMOULI — వివరాలు లేవండి Cash grant of Rs 870 వారికి మొత్తము మీద sanction చేశారు

Reservation of jobs for Scheduled Castes and Backward Classes

407

* 847 Q —SRI NAMBURI SREENIVASA RAO —Will the Hon the Minister for Planning and Industries be pleased to state

(a) Whether the rule of reservation for scheduled castes and backward classes in the matter of recruitment of candidates for temporary and permanent posts is being observed in Planning and Development department and

(b) if so, how many scheduled castes and backward classes candidates were selected in the cadre of Social Education Organisers and Publicity Assistants?

THE HON SRI K VENKATA RAO —

(a) The posts in the Community Development Programme are temporary and no ad hoc rules have been framed governing the conditions of service of the staff Preference is however shown to the candidates belonging to Schedule Tribes, Schedule Castes and Backward Classes

(b) Three candidates from Backward Classes, one from scheduled castes and one from scheduled tribes were selected for appointment as Social Education Organisers Final selection of Publicity Assistants has not yet been made

(ఎ) Community Development Programme లో వున్నటువంటి ఉద్యోగాలు అన్నికూడా తాత్కాలికమైనవే అందుచేత reservation అనేది లేదు కాని Schedule Tribes కు Schedule Castes కు Backward Classes కు ప్రత్యేకమైనటువంటి ఆస్కారము యివ్వబడుతుంది

(బి) Backward Classes నుంచి ముగ్గురు Schedule Castes నుంచి ఒక్కరు Schedule Tribes నుంచి ఒకరు, ఇదివరకు S E O s క్రింద select అయివున్నారు Publicity Assts గురించి final selection ఇంకా పూర్తికాలేదు

SRI N SRINIVASA RAO — అధ్యక్షా ఆదినుంచి యీ హరిజన సమస్యను ఆదరాభిమానాలతో చూస్తున్నటువంటి Hon Minister గారు temporary posts ఐనప్పటికీ చాలమంది హరిజన్ graduates గా వున్నవారు efficiency వున్నవారుకూడా వున్నారు వారిని competition లో పెట్టితే వాండ్లకు సహాయము జరుగదు కాబట్టి ఇక జరుగబోయే విషయంలోనైనా ఆలాంటి ఏర్పాటు చేసి యితోధికంగా హరిజనులకు సహాయంచేసే ఆలోచన చేస్తారా ?

THE HON SRI K VENKATA RAO —ఆలాంటి పద్ధతికి నేను హామీ యివ్వలేను అంతేకాకుండా యీలాంటి ఉద్యోగాలకు సాధారణంగా హరిజనులు దరఖాస్తులు పెట్టడము లేదు ఈ 840 దరఖాస్తులువస్తే ఎనిమిదో తొమ్మిదో హరిజనులవి వున్నాయి ఎనిమిదో తొమ్మిదో హరిజనులవి అవడమువల్లనే selection కావడమంటే అసంభవము ఏదీ యివ్వకపోతే మన

మంత్రులు కోపపడుతారు కనుక ఏ 35వ 36వ 37వ rank లో వున్నవారిని కూడా పైకి అనుకొచ్చి ఉద్యోగము యివ్వడము ఏర్పడుతున్నది

SRI P SRIRAMULU —ఇపుడు యీ కమ్యూనిటీ Block లో ఉండే ఉద్యోగస్తులందరికీ ఇపుడు మంత్రిగారు చెప్పనదానినిబట్టి సర్విస్ గారంటీ లేదన్న మాటా అండీ ?

THE HON SRI K VENKATA RAO —ఇంతవరకు ఆ నిర్ణయము జరుగలేదు

SRI V KURMAYYA —ఏదో ఒకటి రెండు దయదలచి యివ్వడము కాదండి ఇపుడు Service Commission Rules ను యీ ఉద్యోగాలు temporary ఐనా కూడా అమలుపరచి హరిజనులకు రావలసిన quota గవర్నమెంటు ఇస్తారా లేకపోతే యివ్వరా ? Categorical గా చెప్తే మంచిది

THE HON SRI K VENKATA RAO — Categorical గా యివ్వరని చెప్పుతున్నాను

SRI P NARASIMHAPPA RAO — అధ్యక్షా యీ Publicity officers selection ఇంకా కాలేదన్నారు వాటికంటె వెనుక అయినవి selection అయినాయికదా ? ఎందుచేత వాటిని వెనుక వుంచేసినారు? Settle కానందుకు కారణమేమో అడుగుతున్నాను

THE HON SRI K VENKATA RAO — పదకొండుగురిని select చేయాలి ఈ పదకుండుగురిని గురించి పోలీసు reports కు పంపిస్తారు వారి యొక్క చర్యలనుగురించి నడవడులను గురించి తెలుసుకోడానికి ఆ reports పూర్తికాకపోవడమువల్ల వారు ప్రశ్న వేసిన తారీకునాటికి అది పూర్తి కాలేదు ఇప్పటికప్పుడే తొమ్మిది orders వెళ్లాయి

SRI M NAGI REDDI —అధ్యక్షా యీ Community Development Block లలో పనిచేసేవారు temporary అని మంత్రిగారు చెప్పుతున్నారు 10 ఏండ్లయిన తర్వాత వాండ్లు మళ్లీ వారికి service begin అయ్యేదానికంటే యీ department ఎత్తివేసినపుడు యీ service ను account లోనికి తీసుకొని ఇంకొక department లో యివ్వడానికి వీలు వుంటుందా ? ఉదాహరణకు agriculture demonstrators వున్నారు వాండ్లను కూడా 10 ఏండ్లు అయిన తర్వాత తీసివేసేదానికంటే మిగతా డిపార్టుమెంట్సులో recruit చేయడానికి service ను అక్కౌంటులోకి తీసుకోడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON SRI K VENKATA RAO — అసలు సంగతి తెలుసుకోకుండా ప్రశ్న వేశారు అక్కడవున్న officers అందరుకూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేత recruitment అయి parent dept లో నుంచి యీ department లోనికి service కోసము తీసుకోబడినవారే అందుచేత వాండ్ల emoluments విషయంలో కాని వాండ్ల service period విషయంలో కాని తోటి ఉద్యోగస్థులకు ఉండే అన్ని హక్కులను పొందుతారు

SRI G YELLAMANDA REDDI —మంత్రిగారు చెప్పుతూ కొంత మందిని services నుంచి తీసుకున్నారన్నారు కాని lower services లో Village Level Workers అలాంటి వాండ్లకు promotion యిచ్చే సందర్భములో గత సర్వీస్‌ను కౌంట్ చేయకుండా promotions యిస్తున్నారు కాబట్టి గతములో వుండిన సర్వీస్‌ను కూడా కౌంట్ చేం promotions యిస్తారా ?

THE HON SRI K VENKATA RAO —Village Level Workers విషయంలో ఇతర departments నుంచి ఎవరిని తీసుకోలేదు అందుచేత యీ ప్రశ్నకు అర్థము లేదు

SRI PRAGADA KOTAIAH —అధ్యక్షా ఇప్పుడు reservation క్రింద సర్వీస్ కమిషన్ తీసుకొనేటటువంటి అన్ని ఉద్యోగాలలో ఒక సిద్ధాంతాన్ని అనుసరిస్తూ వుండగా ప్రభుత్వం సరాసరిగా నియమించేటటువంటి యీ ఉద్యోగాలలో అదే సిద్ధాంతాన్ని అవలంభించకపోవడానికి వున్నటువంటి ప్రత్యేకమైన కారణా లేమిటో వివరిస్తారా ?

THE HON SRI K VENKATA RAO —ప్రత్యేకమైనటువంటి అర్హతలు ప్రత్యేకమైనటువంటు propaganda కావాలి కనుక యీవిషయంలో దేశభక్తి కలిగి ఒక ఉత్సాహముతోటి నూతనమైనటువంటి Development Programme ను నడిపించ గలిగినటువంటి శక్తి సామర్థ్యాన్ని చూపెట్టగలిగినవాండ్లనే ప్రత్యేకమైనటువంటి కమిటీలు వారు ఏర్పాటు చేస్తున్నారు

SRI G RAMI REDDI — అధ్యక్షా మంత్రిగారు సెలవిస్తూ యితర parent departments లోంచి తీసుకున్నవారికి మాత్రమే యిస్తాం అన్నారు గాని అట్లాకాకుండా కొంతమందిని Planning Department recruit చేస్తున్నారు కదా వారివిషయం 10 years అయిపోయిన తరువాత ఏమిటి ?

THE HON SRI K VENKATA RAO — ఇది temporary department అనేసంగతి తెలుసుకొనే దరఖాస్తుపెట్టి దీనిలోకి వచ్చినటువంటివారికి వేరే guarantee ఎక్కడనుంచి వస్తుంది ?

SRI PRAGADA KOTAIAH — అధ్యక్షా మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రత్యేకమైన అర్హతలు కావాలి అలాంటి వారిని పరిశీలించి ఏదో నిర్ణయం చేస్తున్నాం అన్నారు బహుశ Backward classes లో హరిజనులలో అలాంటివారు లేరని అభిప్రాయం మంత్రిగారిదా ?

THE HON SRI K VENKATA RAO — Backward classes హరిజనులు చాలమందివున్నారు Planning Department లో క్రిందటిమారు నేను లెక్కలు చెప్పాను కాని మేము హరిజనులం Backward classes అని హక్కు క్రింద స్థాపించుకుని అన్నీ ఇవ్వాలా అనే విషయంలో నేను మాట్లాడుతున్నాను కాని మిగిలినవారెంత దేశభక్తులో వీరందరిలోకూడా అంతకంటె ఎక్కువ దేశభక్తులున్నారన్నసంగతి నాకుతెలుసు

SRI V KURMAYYA — మంత్రిగారు చెబుతూ categorical గా మేము Service Commission rules apply చేయం అన్నారు ఇది ప్రభుత్వ నిర్ణయమా లేక మంత్రిగారి నిర్ణయమా ?

THE HON SRI K VENKATA RAO — మంత్రిగారు ప్రభుత్వంలో భాగం మంత్రిగారి నిర్ణయం ప్రభుత్వనిర్ణయం ప్రభుత్వనిర్ణయం మంత్రిగారి నిర్ణయం The wolf belongs to the pack and the pack belongs to the wolf

Representation from the Villages of Gudavalli

408

*161 Q SRI V VISWESWARA RAO —Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

(a) whether the Government received any representation from the Villagers of Gudavalli of Vijayawada Taluk for legal assistance in a case between the village Munsiff and the Harijans of the said village and

(b) if so, the action taken thereon ?

THE HON SRI G LATCHANNA —

(a) The answer is in the affirmative

(b) The matter is under consideration of Government

(a) అవును

(b) ఇది ఒక government పోరంబోకు భూమికి సంబంధించిన civil case కాబట్టి దీనికి ప్రత్యేకమైన assistance అవసరంలేదు అనే Revenue Board వారి అభిప్రాయాన్ని ప్రభుత్వం అంగీకరించింది

SRI V VISWESWARA RAO — అధ్యక్షా సివిలు వ్యవహారం అంటున్నారు అయినప్పటికీకూడా ప్రభుత్వం హరిజనులకు కోర్టులో ఖర్చులకొరకు కొంత సహాయం చేస్తారని లోగడ అనేకసార్లుచెప్పారు అయినప్పటికీ సివిలువ్యవహారంలో ఎందుకు యివ్వటానికి నిరాకరించిందో వివరాలు చెబుతారా ?

THE HON SRI G LATCHANNA — ఇది government పోరంబోకు భూమి అనికూడా మనవిచేశాను ఒకగ్రామమునసబుకు స్థానికహరిజనులకు దాని మీద శివాయి జమీగొడ్డు మాది మాది అని వచ్చినతగాదాఇది మునసబుకు హక్కు లేదని ప్రభుత్వం స్పష్టపరచింది ఇక మునసబు సివిలుకోర్టుకువెళ్ళి ఒక stay order తెచ్చివున్నారు సివిలుకోర్టులో ఇదిజరుగుతోంది ప్రభుత్వంకూడా దీనిలో ఒకపార్టీ అందువల్ల ఇది ప్రభుత్వం హరిజనులకుయిచ్చే సహాయంకాదు ఇటువంటి case లలో ఏదయినా అనవసరమయినటువంటి ఒత్తిడిజరుగుతున్న హరిజనులకు ప్రత్యేకంగా స్వశక్తిలేని వారికి సహాయంచేయాలని ప్రభుత్వంవారి G O ఈ case లో ప్రభుత్వం ప్రత్యేకం సహాయం చేయవలసిన పరిస్థితిలేదని ప్రభుత్వం అభిప్రాయం

SRI M NAGI REDDI —అధ్యక్షా ఈశివాయ జమీభూమి విషయంలో మునసబుకు వాళ్ళకు వచ్చిదంటున్నారు గ్రామోద్యోగులు శివాయి జమీభూమిని ఆక్రమించాలంటే Board Standing orders ప్రకారం government permission తోటి ఆక్రమించాలి అలాంటి permission ఏదయినా మునసబుకుఉందా ? లేక కోర్టులోవేసి stay తెచ్చుకోవడమే కారణమా ?

THE HON SRI G LATCHANNA — ఆ రూలుకు సంబంధించి మునసబుకు ఏవిధమయిన హక్కులేదని Government order జారీచేసినది

SRI V VISWESWARA RAO —అధ్యక్షా మునసబుగారికేమీ అధికారంలేదని Government order pass చేసినదంటున్నారు కాని మునసబు కోర్టులో ఆయన injunction తెచ్చుకున్నారని మంత్రిగారే సెలవిచ్చారు అటువంటప్పుడు మునసబుగారు కోర్టులకీడ్చి వారందరినీ బాధపెడుతున్నప్పుడు హరిజనులకు సహాయం చేయవలసిన అవసరం వుందా లేదా అని ప్రశ్నిస్తున్నాను

THE HON SRI G LATCHANNA — ప్రభుత్వం pass చేసిన orders, G O లు Revenue Board rules యివన్నీకూడా కోర్టు పరిశీలించి Award యిస్తుంది

Exemption of the Power driven hand grinders from sales tax

409

* 564 Q SRI M NAGI REDDI —Will the Hon the Minister for Co operation and Commercial Taxes be pleased to state

(a) whether it is a fact that the Government have decided to withdraw the exemption of Sales Tax on the power driven hand grinders, and

(b) if so, the reasons therefor?

THE HON SRI D SANJIVAYYA —

(a) No, Sir

(b) Does not arise

Land Cesses due to the Kurnool District Board from Adoni and Alur Taluks

410

*842 Q SRI V VISWESWARA RAO —Will the Hon the Minister for Local Administration and Prohibition be pleased to state

(a) whether it is a fact that the Government have not taken steps to adjust the land cesses due from Adoni and Alur Taluks to the Kurnool District Board

(b) if so, why, and

(c) when will the cesses be adjusted?

THE HON SRI A B NAGESWARA RAO —

(a) The answer is in the negative

(b) Does not arise

(c) The Government of Mysore have been addressed in the matter and their reply is awaited Action will be taken to adjust the cesses on receipt of the reply of the Government of Mysore

SRI V VISWESWARA RAO —అధ్యక్షా ఇప్పుడు ఆలూరు ఆదోనీలు ఆంధ్రరాష్ట్రంలో చేర్చబడి 3 సంవత్సరాలయినది గాని జిల్లాబోర్డుకు funds లేవని ఎప్పటి కప్పుడనుకొంటున్నాం ఆ గ్రామాలనుండి వచ్చే cess ఎంతో చాలా తేలిగ్గా తెలుస్తుంది అయినా Government కు అసలా లెక్కలమీద grip లేదని అనుకోవలసిన అవసరంవుంది యింకా పరిశీలిస్తున్నాం అంటే

THE HON SRI A B NAGESWA RARAO —ఇదివరకు ఆలూరు ఆదోని తాలూకాలు బళ్లారి జిల్లాబోర్డులో నున్నాయి బళ్లారి జిల్లాబోర్డుయొక్క అప్పులు ఆస్తులు కర్నూలు జిల్లాబోర్డుకు చెందాయి బళ్లారిజిల్లా మైసూరు రాష్ట్రంలో వుంది కాబట్టి అక్కడనుంచి అంకెలు వస్తేగాని యిది adjust చేయడానికి వీలులేదు

[18th October 1956

SRI VAVILALA GOPALA KRISHNAYYA — అధ్యక్షా మన ప్రభుత్వం వైపునుంచి అది సరిగానే ఉంది కాని provident fund యివన్నీ అక్కడుండిపోయిన teachers యొక్క amount Adjust కాకపోతేవీలులేదు 3 సంవత్సరాలైంది దీని గురించి ప్రభుత్వం strong గా అడగవలసిన అవసరముంది ఆలోచిస్తారా ?

THE HON SRI A B NAGESWARA RAO — Strong గానే అడుగుతున్నాం ఇందులో తక్కువగా అడగడం అంటూ ఏమీ లేదు

SRI G YELLAMANDA REDDI — ప్రభుత్వం యీ విషయంలో Mysore State తో correspond చేసినదా ? ఏ stage లో వుంది ?

THE HON SRI A B NAGESWARA RAO — March లో ఒక reminder కు వీలయినంత త్వరలో పంపిస్తాం అని జవాబు వచ్చింది తరువాత 2 3 reminders యివ్వడం కూడా తటస్థించింది Final reply యింకా రాలేదు

SRI V VISWESWARA RAO — Madras నుంచి ఆంధ్రరాష్ట్రం చీలిపోయినప్పుడు పంపణీకి ఒక basis నిర్మించడం అనేది జరిగింది అదే basis క్రింద దీనికి సంబంధం వుందనుకుంటాను తరువాత అక్కడ భూమెంతుందో ఎంత land revenue వస్తుందో లెక్కలుకూడా తెలుస్తాయి అటువంటి పరిస్థితిలో 3 సంవత్సరాలుగా మేం పరిశీలిస్తున్నాం అంటే మార్చిలో వ్రాశామంటే యింతవరకు పరిశీలన కాలేదంటే యింకా ఎంతకాలంపడుతుందో, కనీసం అదయినా చెబుతారా? ఒకప్రక్కన జిల్లాబోర్డుకు రోడ్లులేవు వున్నరోడ్లు పూర్తిగా పాడయిపోయినాయి అనుకుంటూ యిదిలేకుండా కాలయాపన చేస్తున్నాం అనేది మంత్రిగారు గుర్తిస్తారా?

THE HON SRI A B NAGESWARA RAO — ఇది కాలయాపన కాదు ఈప్రభుత్వ పరిశీలనకాదు బళ్లారి జిల్లాబోర్డు యిప్పుడు మైసూరురాష్ట్రంలో వుందికాబట్టి అంకెలు మైసూరురాష్ట్రంనుంచి రావాలి అంకెలు వచ్చిన తక్షణం యీ ప్రభుత్వం adjust చేస్తుంది

Vizagapatnam Sugars and Refinery Ltd , Thummapala

411

*630 Q SRI BEESETTY APPARAO — } Will the Hon the
SRI V VISWESWARA RAO — } Minister for Agriculture be pleased to state —

(a) whether the Government are aware the Vizagapatnam Sugars and Refinery Limited, Thummapala have not implemented the award

18th October 1956]

given by the Honourable Chief Minister on 23 3 1956 in regard to payments according to SISMA

(b) what are the reasons for not making payments according to the award, and

(c) what is the action taken by the Government to implement the award?

THE HON SRI K OBULA REDDI —

(a) The answer is in the affirmative

(b) & (c) The factory management of M/S V S R Limited, Thummapala have agreed to pay the extra amount as per the award given by the Chief Minister so far as 1953-54 season is concerned As regards 1952 53 season the management have proposed to submit a further representation to the Government

SRI V VISWESWARA RAO — బహుశః 4 5 సమావేశాలు జరిగినతరువాత మిల్లు యజమానులకు ప్రభుత్వానికి రైతులకుకూడా ఒక ఒడం బడిక జరగడంకూడా జరిగింది దాని ప్రకారం మిగిలిన Mills అన్నీ కూడా పంచి పెట్టడం జరిగింది దీనివిషయంలో ప్రభుత్వం వెంటనే గట్టి చర్యలేమైనా తీసుకుని 1953 54 విషయంలో పంచిపెట్టడానికి చర్య తీసుకుంటారా ?

THE HON SRI K OBUL REDDI — గట్టిచర్యలు తీసుకొనడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది

SRI M NAGI REDDI — ఒకసారి award యిచ్చారని మంత్రిగారే చెప్పారు తరువాత మళ్లీ representation వచ్చిందని దానికోసం కాలయాపన చేయడం అనేదానికంటే ఒకసారి నిర్ణయం వచ్చిందికనుక వెంటనే payment చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

THE HON SRI K OBULA REDDI — ఇక్కడ తుమ్మపాల Factory Manager చాలా పేచీకోరు అది వాస్తవమే అందువల్ల కాలయాపన చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడు రెండుఉత్తరాలు వ్రాశాం సమాధానం రప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం చివరకతనికొక చివరితేదీ ఏర్పాటుచేసి ఆ తేదీలోగా పంపించకపోతే మేము నవిలుచర్యలు తీసుకుంటాం అని వ్రాశాం ఆ మోస్తరుగానే ప్రభుత్వం నడిపిస్తుంది

SRI N SRINIVASA RAO — అధ్యక్షా అటువంటి పేచీకోరుల పీడ వదలించటానికి సత్వరమైన చర్య తీసుకురావాలనే భావనగా మంత్రిగారు యోచన చేస్తారా ?

[18th October 1956

THE HON SRI K OBULA REDDI — ఇదివరకే సమాధానం చెప్పాను

Pay and allowances for the Government servants in Andhra Pradesh

412

* 595 Q SRI M NAGI REDDI —Will the Hon the Chief Minister be pleased to state

(a) whether the Governments of Andhra and Hyderabad have come to a decision to adopt in the Reorganised State of Andhra Pradesh the same scales of pay and allowances for the Government servants as are now in force in Andhra and

(b) if so, on what basis that decision was taken ?

THE HON Dr B GOPALA REDDI —

(a) The matter is under consideration

(b) Does not arise

SRI M NAGI REDDI — Consideration లో ఉన్నాయి అంటున్నారే— ఏ points ఎట్లా ఆలోచిస్తారో చెబుతారా ?

THE HON Dr B GOPALA REDDI — సమస్య అంతా సమగ్రమైన పరిశీలనలో ఉన్నది అక్టోబరు 31 న అమలులో ఉన్న scales నవంబరు 1 న కూడా అమలులో ఉంటాయి తరువాత ఏమి జరిగేది ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారు ఆలోచిస్తారు అక్కడ scales అక్కడ ఉంటాయి ఇక్కడ scales ఇక్కడ ఉంటాయి అంటే పరిస్థితి తథాస్తుగా ఉంటుంది అన్నమాట

SRI S VEMAYYA — ఒకే ఆఫీసులో పనిచేసేవారి మధ్య తారతమ్యంతో కూడిన scales of pay ఉండడం సబబుకాదు కాబట్టి తక్కువ scales ను పై వాటితో సమంగాచేయడానికి ఇపుడుకాకపోయినా త్వరలోనైనా ప్రయత్నాలు చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — సబబుకాదు అనేది స్పష్టమే ఎట్లా సమన్వయం చేయాలనే విషయంపై దీర్ఘంగా ఆలోచిస్తున్నాము ఇతర రాష్ట్రాలలో ఎట్లా చేస్తున్నదీ, మన ఆర్థికపరిస్థితి - అన్నీ ఆలోచించుకోవాలి

SRI PRAGADA KOTAIAH — ఇక్కడ మనతాసల్దారు Non gazetted Officer, అక్కడ తాసిల్దారు Gazetted Officer అక్కడకు వెళ్లిన తరువాత అక్కడ డిప్యూటీ తాసల్దారు ఒకడు తాసల్దారు అవుతాడు అపుడు ఏ గ్రేడ్‌లోనికి వస్తాడు - గెజెటెడ్ అవుతాడా నాన్‌గెజెటెడ్ అవుతాడా?

18th October 1956]

THE HON Dr B GOPALA REDDI — ఈ విషయాలన్నీ పరిశీలనలో ఉన్నాయి

SRI A KALESWARA RAO — జీతాలు ఇవ్వడం విషయంలో ఆర్థిక పరిస్థితులు గమనించాలన్నది నిజమే కాని హోదాల విషయంలోనైనా సమంగా చేస్తే ఏమిపోయింది? వారిని వీరినికూడా Gazetted Officers గానే చేయండి ఈ విషయం ఆలోచిస్తారా?

THE HON Dr B GOPALA REDDI — ఎట్లా చేసినా మామూల్లె ఏమీపోదు అందరిని Gazetted Officers చేయడమా లేక అందరిని Non-gazetted Officers చేయడమా - ఇందులోఉండే సాధక బాధకాలు అన్నీ పరిశీలనలో ఉన్నాయి

SRI P SREERAMULU — ఉద్యోగస్థుల హోదాలు పరిశీలనలో ఉన్నాయని ముఖ్యమంత్రిగారుచెప్పారు శాగానేఉన్నది M L As కు అక్కడమాదిరిగా రు 200 లకు పెంచుతారా? లేక అందరిని రు 150లు లోనికి దించుతారా ?

THE HON Dr B GOPALA REDDI — ఈ విషయంలో legal position గమనించవలసి ఉంటుంది మనది Continuing State అందుచేత ఇక్కడ అమలులోఉన్న Salaries Act అమలులో ఉంటుంది అందుచేత వారందరు రు 150 లోనికి వస్తారేమోఅని భయంవేస్తోంది

SRI P NARASIMHAPAPPA RAO — ఇదేమాదిరిగా ఉద్యోగస్థులకు కూడా ఒకే scales ఎందుకు పెట్టకూడదు?

THE HON Dr B GOPALA REDDI —M L As జీతాలకు సంబంధించిన Act continue అవుతుంది గవర్నమెంటు ఉద్యోగస్థులకు ఇదే మాదిరి scales of pay నిర్ణయిస్తే చాలా అలజడి అవుతుంది రాజకీయంగా అట్లా చేయడానికి వీలు ఉంటుందేమో చూడవలసి యున్నది ఇది చాలా చిక్కు అయిన విషయము

SRI S VEMAYYA —Scales of pay విషయం ఎట్లా ఉన్నా కనీసం Dearness allowance విషయంలోనైనా వారికి వీరికి ఎలాంటి తేడా కాకుండా చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

THE HON Dr B GOPALA REDDI — Dearness allowance విషయం మేము పరిశీలన చేయలేదు Basic pay గురించి మాత్రమే పరిశీలన చేశాము అదికూడా దీనికి అనుబంధమైన విషయమే, అదికూడా పరిశీలనచేయవచ్చు

[18th October 1956

SRI M NAGI REDDI —జీతాల విషయంలో తధాస్తుగా ఉంటాయి అన్నారు. అంటే తక్కువలో ఉన్నవాళ్ళకు హెచ్చు జీతాలు పైన ఉండేవాళ్ళకు తక్కువ జీతాలు ఉండడంవల్ల వారు చేసే పని కూడా తధాస్తుగా ఉంటుందేమో పరిశీలిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI —అన్నీ చూస్తాము

SRI PRAGADA KOTAIAH — తెలంగాణా వారికి రక్షణఅవకాశాలున్నాయి కాబట్టి వారిజీతాలు అట్లానే ఉంటాయి అన్నారు ప్రజలలో భాగమైన శాసన సభ్యులకు వారి జీతాలు అట్లాగే ఉండవా ?

THE HON Dr B GOPALA REDDI —మన చట్టాలు వారికి apply కావడంవల్ల మన రు 150 వారికి వస్తుందేమోనని నేను అన్నది

SRI P GUNNAYYA— కర్నూలులో అంటే M L As కు రు 12 లు దినభత్యం సరిపోతుంది హైదరాబాదువంటి పట్టణంలో కష్టం కాబట్టి అక్కడ మాదిరి రు 25 లు దినభత్యం చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI —ఈవిషయంకూడా పరిశీలింపవలసి ఉంటుంది

SRI PILLALAMARRI VENKATESWARLU — తెలంగాణాకు ఇచ్చిన రక్షణలు M L As వర్తించవా ?

THE HON Dr B GOPALA REDDI —వర్తించవేమోఅనుకుంటాను

SRI A VENKATARAMA RAJU — హైదరాబాదులో అమలులో వున్న జీతాలకు, ఇక్కడవున్న జీతాలకు ఉన్న తేడా మొత్తం ఎంతఅవుతుంది ?

THE HON Dr B GOPALA REDDI — కోటి రూ॥ లు కావచ్చును

Flood bank from Hamsaladıvı to Etımoga

413

*838 Q SRI VAVILALA GOPALAKRISHNAYYA —Will the Hon the Deputy Chief Minister be pleased to State

(a) whether there was any proposal for the formation of a flood bank from Hamsaladıvı to Etımoga for the Krishna River and also to construct a tidal lock to obstruct sea water and

(b) if so, when they will be taken up for execution

THE HON SRI N SANJEEVA REDDI —

(a) The answer is in the affirmative

(b) The question of executing this scheme will be considered after the Government of India sanction the loan assistance

SRI V VISWESWARA RAO — ఎంత estimate వేశారు ? Plans పూర్తిఅయినాయా ?

THE HON SRI N SANJEEVA REDDI — 5 లక్షల 68 వేల రూపాయలు estimate 5 లక్షలలోపునే మనం పూర్తిచేయవచ్చును ఇందులో ఒక hitch వచ్చింది ఇది flood protection work అవుతుందా tidel protection work అవుతుందా అనే విషయమై కేంద్రప్రభుత్వంవారికి మనకు అభిప్రాయభేదం వచ్చింది ఈ విషయం clarify అయినాక చేస్తాము

Committee for Antarvedi Devasthanam

414

* 853 Q SRI A VENKATARAMA RAJU —Will the Hon the Minister for Revenue be pleased to state

(a) whether the Government constituted a Committee newly for the Antarvedi Devasthanam, Razole Taluk, East Godavari District,

(b) if so, the number of members on it

(c) whether the Local M L A, and any Harijan are nominated to that Committee, and

(d) if not why not?

THE HON SRI K CHANDRAMOULI,—

(a) Yes

(b) Nine

(c) Sri Alluri Venkataramaraju, a local M. L A was appointed as a member of the Committee, but no Harijan was nominated

(d) The above Committee was constituted to fix fair rents in respect of temple lands in the possession of tenants One of the terms of the compromise is that some of the members of the Committee should be persons nominated by the tenants The question of nominating a Harijan as a member did not arise

SRI A VENKATARAMA RAJU — దేవస్థానానికి సంబంధించి వందలాది హరిజన రైతులున్నారు అందుచేత Trust Board లో ఒక హరిజన సభ్యుణ్ని వేస్తారా ?

THE HON SRI K. CHANDRAMOULI — ఈ ఆలోచన జరిగినపుడు గౌరవసభ్యునికి తెలుసు వారుచెప్పిన ఒకటి రెండు లోపాలు సవరించి hereditary trustee గా వారిని కమిటీలో వేయడం జరిగింది

SRI N SREENIVASA RAO — దేవస్థానాల మంత్రిగారు ఇదివరలో చెబుతూ ప్రతిదేవస్థానంలోను హరిజన్‌ను అల్వారుమాదిరి పెడతామని చెప్పారు దానిని అమలు చేస్తారా ?

THE HON SRI K CHANDRAMOULI — శ్రీనివాసరావు గారికి అసలువిషయం అర్థంకాలేదు ఇది రైతులకు అర్చకులకు ఉండే relationship కు సంబంధించినకమిటీ దానిని అక్కడ వారే ఏర్పాటుచేసుకుంటే మేము ఆమోదించాము

Indent for Electrical Goods

415

*908 Q SRI PILLALAMARRI VENKATESWARLU —Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

(a) whether it is a fact that a firm of Calcutta which had been on the black list was given an indent for electrical goods by the Department to the tune of Rs 18 00,000 during the year 1954 55,

(b) if so, what action has been taken for this irregularity, and

(c) who are the Officers responsible for this ?

THE HON SRI G LATCHANNA —

(a) The answer is in the negative

(b) and (c) Do not arise

SRI PILLALAMARRI VENKATESWARLU — ఏమిటి లేదు అంటారు— Black list లేదు అంటారా ? contract ఇవ్వలేదు అంటారా ?

THE HON SRI G LATCHANNA — ప్రశ్న సరిగా చూసుకోనండి Black list లో ఉన్న కలకత్తా firm కు order ఇచ్చినారా అని ప్రశ్న—లేదు అని జవాబు

SRI PILLALAMARRI VEKATESWARLU — ఎంతో కొంతకైన ఇచ్చారా ?

THE HON SRI G LATCHANNA — Contract ఇవ్వలేదన్నాను కదా

SRI G YELLAMANDA REDDI —Electricity Department వారు కలకత్తాలోని ఏ firm కయినా orders యిచ్చారా ?

18th October 1956]

THE HON SRI G LATCHANNA — కలకత్తాలో black list లో వున్న ఏదైనా firm కు order యిచ్చారా అనేది ప్రశ్న Black list లో వున్న ఏ firm కూ order ఇవ్వలేదు

SRI N P CHENGALRAYA NAIDU — Electricity Department వారు stores కొనే విషయంలో చాలా మోసంజరుగుతున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయని చెప్పుకుంటున్నారు దానిని గురించి మంత్రిగారు శాసన సభ్యులకు విపులంగా తెలుపుతారా ?

THE HON SRI G LATCHANNA — క్రిందటిసారి budget సమావేశంలో వచ్చిన చర్చలో ఈ విషయం తెలియచేశాను గౌ॥ సభ్యులకు జ్ఞాపకం ఉంటుందనుకొంటాను ఇప్పుడు electricity stores ు orders అన్నీ Chief Engineer గారొక్కరే కాకుండా P W D Secretary, Finance Secretary, Chief Engineer ఈ ముగ్గురినీ ఒకకమిటీగా ఏర్పాటు చేశారు ఈ కమిటీ వారు విచారణ జరిపినతరువాత orders యిస్తా ు

SRI G YELLAMANDA REDDI — కలకత్తాలోనున్న Electricity Department వారు ఏమైనా orders యిచ్చారా ? లేదా ?

THE HON SRI G LATCHANNA — అది వేరే ప్రశ్నఅవుతుంది Black lists క్రింద అడిగిన ప్రశ్నకు మంచి list ను తీసుకువచ్చే అవకాశం వుండదని మనవి చేస్తున్నాను

SRI PILLALAMARRI VENKATESWARLU — కలకత్తా లో కాకపోయినా ఇంక మరేపట్టణాలలో అయినా black lists లోవున్న కంపెనీలకు orders యిచ్చారా ?

THE HON SRI G LATCHANNA — Black list లో ఉన్న కంపెనీలకు orders ఇవ్వడం సాధారణంగా జరగదు ఇప్పటి పరిస్థితులలో black list లో వున్నవాటినిగురించి ఏదైనా జరిగిందా? లేదా? అనే విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించవలసియున్నది అది పరిశీలనలో ఉన్నది కాబట్టి మిగతా supplementary questions కు జవాబు చెప్పే అవకాశం లేదు

SRI PRAGADA KOTAIAH — Black list అంటున్నారు అది మన State తయారుచేసినదా ? అక్కడ State తయారుచేసినదా ? మన రాష్ట్రం తయారుచేసిన list వుంటే ఒకసారి చదువుతారా ?

THE HON SRI G LATCHANNA — Black list లను India Government వారు తయారుచేస్తారు దానినే రాష్ట్రప్రభుత్వాలకు పంపిస్తారు

Utilisation of Forest produce

416

* 758 Q SRI M R APPA RAO —Will the Hon the Minister for Agriculture be pleased to state

(a) whether the Government are aware of the hardship caused to the Public on account of rules framed by Forest Department putting restrictions on the utilisation of forest produce such as stone fuel and pasture in Zamindari forest areas and

(b) if so whether the Government propose to appoint a Special Officer to look into the necessities of the people in those areas?

THE HON SRI K OBULA REDDI —

(a) Some representations were made to the Government when the forests were taken over in 1951 The Government examined the alleged grievances and issued a Press Note explaining the position

(b) No, Sir But the question of sanctioning additional staff for early demarcation survey and settlement of the forests in the taken over villages is under consideration

Mileage for the Assistant and Executive Engineers

417

* 623 Q —SRI VAVILALA GOPALAKRISHNAYYA —Will the Hon the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Assistant and Executive Engineers are given mileage at three annas per mile while the other Gazetted Officers of the same rank are given mileage ranging from six to nine annas per mile (vide rules 25 (b) (1) and 27 (1) (2) & (3) of the M T A Rules read with G O No 837, Finance (C S R,) Dated 11-8 1949 and G O No 1488, Finance, Dated 16-11-1952, and

(b) if so, why the discrimination?

THE HON Dr B GOPALA REDDI —

(a) It is presumed that the Hon ble Member is referring to Assistant Engineers and Executive Engineers belonging to Grade V (i e those drawing Rs 550/ and below) and to the mileage allowed to them in respect of journeys performed by them in their own motar cars between places unconnected by railway but connected by public motor service If so, it is true that these officers are now allowed mileage at 3 annas in respect of journeys referred to above But other officers (except Revenue Divisional Officers, Regional Transport Officers, Police Officers and District Fire Officers) of the same grade are also allowed to draw mileage at 3 annas only

(b) Police Officers and District Fire Officers are given certain concessions in the form of higher milege in respect of journey performed by them in their motor cars, as they are required to maintain motor cars for the efficient discharge of their official duties Regional Transport Officers are allowed similar concessions, as they have to be on the road constantly in connection with their duties Revenue Divisional Officers have to discharge duties of a very important nature They have to be in touch with the people constantly and have to do intensive touring They are therefore allowed higher mileage

SRI VAVILALA GOPALAKRISHNAYYA —Highways Department లో వున్న Divisional Engineers కు యిదే పద్ధతిలో ఇస్తున్నారు Transport Officers కు ఎక్కువ సౌకర్యాలు కల్గచేశామంటున్నారు వారికి మోటారు రవాణా వున్నది వారికి motor దిగవలసిన అవసరంలేదు రవాణా సౌకర్యాలు లేనిచోట్లకు పోయి వసూలుచేయడానికి అవకాశం ఇవ్వడం లేదు హైవేస్ వారిని గురించి ఈ విషయం పునరాలోచిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — వారు bus లో పోయి busses ను పరిశీలన చేయలేరు ఆ code లో వారంతా R T O వస్తున్నాడని చెబుతూ వుంటారు అందువల్ల వారు private గా కొన్ని cars లో వెళ్లి check చేయవలసి ఉంటుంది అట్లాగే లారీలనుకూడా check చేయాలి Motor Transport Service వున్నదని ఆ concessions deny చేస్తే బాగుండదు

SRI N P CHENGALRAYA NAIDU —Assistant Engineers 3 అణాలు యిచ్చుటవలన బస్సులలో బయలుదేరి నేరుగా వెడితే దోవలో వుండే బ్రిడ్జీలుగాని మట్టి దిబ్బలుగాని గులకరాళ్ల దిబ్బలుగానిcheck చేయకుండా వెళ్లి పోతున్నారు కనీసం 6 అణాలు యిచ్చినట్లయితే కారులో వెళ్లి దోవలో వాటిని check చేయడానికి అవకాశం వుంటుంది ఆవిషయం ప్రభుత్వంవారు ఎందుకు ఆలోచించకూడదు ?

THE HON Dr B GOPALA REDDI — మద్రాసు ప్రభుత్వంలో వుండగా సమగ్రంగా పరిశీలవజరిగిన T A O విషయం యిది వీటికి సంబంధించిన file ను మద్రాసునుండి తెప్పించడానికి ప్రయత్నం జరుగుతోంది ఇంకా రాలేదు ఆ file వచ్చినతరువాత సమగ్రంగా పరిశీలన చేయాలి

SRI B RAMA REDDI — P W D Assistant Engineers కు vehicles ఇవ్వకపోవడంవల్ల గొప్ప ప్రమాదకరంగావున్నది అక్కడక్కడ కొండ వాగులదగ్గర కొన్ని ప్రాజెక్టులనుకట్టటమంటే సామానులు అక్కడకు పంపుటకు vehicles లేవు అక్కడకుపోవడం చాలకష్టం అని ఒకే మంత్రంగా చెబుతున్నారు

Vehicles లేకపోవడమే కారణమని కొందరు చెప్పుతున్నారు అధమపక్షం P W D Assistant Engineers కు అయినా vehicles యిచ్చి ఏర్పాటు చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — ఎక్కడెక్కడ అవసరమున్నదో అక్కడ యిచ్చారు అవసరంలేనిచోట్ల ఇవ్వలేదు

SRI VAVILALA GOPALAKRISHNAYYA — కేంద్రప్రభుత్వంవారు ఇదివరకు పరిశీలనచేశారు పరిశీలనజరిగినతరువాత Divisional Engineers కు allow చేశారు తరువాత మళ్లీ withdraw చేశారు ఎందుకు withdraw చేశారు? Withdraw చేయకుండా ఏర్పాటు చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — ఆfile మద్రాసునుండి తెప్పించడానికి ప్రయత్నం జరుగుతోంది వచ్చినతరువాత సమగ్రంగా పరిశీలిస్తాము ఆంధ్ర ప్రభుత్వంవారొచ్చినాక withdraw చేశారంటారా ? I don t think

SRI V VISWESWARA RAO — Officers' కు vehicles ను provide చేసే విషయంలో ప్రత్యేకంగా Forest Officers కు— D F O కు కూడా vehicles లేకపోవడంవల్ల forest మధ్యలోకి వెళ్లవలసినపరిస్థితి లేదు Boundaries విషయంలో వారి దగ్గరకే వెళ్లి చెప్పినప్పటికీ మాకు vehicles లేవు మేము forest లోకి వెళ్ళుటకు అవకాశం లేద ని చెబుతున్నారు ఈ విషయంలో Forest Department ను కూడా దృష్టిలోకి తీసుకుంటారా అని అడుగుతున్నాను ?

THE HON Dr B GOPALA REDDI — T A విషయంలోంచి జీపులు supply లోనికి వచ్చాము Forest Department వారికి 3 జీపులు యిచ్చారని జ్ఞాపకం గుంటూరు జిల్లాలో యిచ్చారు

జీపులు లేకపోతే మేము వెళ్లలేమని ప్రతివారూ అంటున్నారు అది వాస్తవమే ఆ విషయం తరువాత ఆలోచిస్తాము

Lock at Gopayalanka

418

* 819 Q SRI G NARASIMHA MURTHY —Will the Hon the Deputy Chief Minister be pleased to state,

whether the Government propose to construct a lock at Gopayalanka connecting the Benda canal with the Godavari?

THE HON SRI N SANJEEVA REDDI — The proposal is under consideration of the local Public Works Department officers

ఈ విషయం ఆలోచనలో ఉన్నది

18th October 1956]

SRI G NARASIMHA MURTHY — ఇప్పటికి చాలా సంవత్సరాల నుండి దీని ఆవశ్యకతను గురించి అనేక representations వస్తున్నాయి ఇంకా ఆలోచనలో వుందంటున్నారు ఈ సంవత్సరమైనా దీనిని అమలులోకి తీసుకు వస్తారా ?

THE HON SRI N SANJEEVA REDDI — దీనినిగురించి మద్రాసు ప్రభుత్వంవారు ఆలోచించి అవసరంలేదని తీర్మానించారు దానిని మళ్ళీ తిరగదోడి revise చేయించి ఆలోచిద్దామని పెట్టాము అప్పుడు Andhra State రాలేదని 17-6-53న ఇది అవసరంలేదని drop చేసి complete గా తీసేశారు మనం వచ్చినతరువాత revise estimates ఏమైనా ఆలోచించమని పంపోశాము

SRI S VEMAYYA — ఆ లాకు కట్టడానికి ఎంతఖర్చు అవుతుంది? మద్రాసు ప్రభుత్వంవారు పరిశీలించి ఏయే కారణాలను పురస్కరించుకొని దానిని చేయకూడదని విరమించారు ?

THE HON SRI N SANJEEVA REDDI — పాత రికార్డులన్నీ తీసి చదివితే ఇప్పుడుకూడా విరమించవలసి వస్తుందేమోనని అవన్నీ చదవలేదు

House sites for Harijans

419

*915 Q SRI P GUNNAYYA —Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

the amount allotted to each district for providing house-sites to Harijans during the year 1956 57 ?

THE HON SRI G LATCHANNA —The information is furnished in the statement* placed on the Table of the House

ఎవరాలతోకూడిన statement బల్లపైన పెట్టబడింది

SRI P GUNNAYYA — ఇప్పుడు table మీద పెట్టిన list ను బట్టి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 2 లక్షల రూపాయిలు నివేశన స్థలాలకు ఇచ్చినట్లు వున్నది గుంటూరుజిల్లాకు 1 లక్ష రూ॥లు ఇచ్చినట్లు వున్నది ఈ రెండుజిల్లాల లోనూ మంత్రులులేరని ఈవిధంగా ఇచ్చారా ? శ్రీకాకుళంజిల్లాకు హెచ్చు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON G LATCHANNA —మంత్రులున్న జిల్లా మంత్రులు లేని జిల్లా అనేవిధంగా పంపకం జరగలేదు ఈ విషయం శాసనసభలో ఇదివరకు అనేకసార్లు మనవిచేశాను ఇదివరకు notify stage కు వచ్చిన కేసులు deposit

---

Vide appendix I printed at page 259 infra

చేసిన కేసులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వంవారు orders ఇచ్చినందువల్ల ఆయా జిల్లాలలో notify అయిన కేసుల నిర్ణయాన్నిబట్టి ఆయా జిల్లాలకు కేటాయించడమైనదని మనవి చేస్తున్నాను

SRI V VISWESWARA RAO — గత శాసనసభలోనూ ఇదివరకు అనేక సందర్భాలలో కూడా మంత్రిగారు వాగ్దానాలు చేశారు ఇప్పుడు కూడా చెప్పారు Notify ఐన వాటిని final stage లోకి వచ్చిన వాటిని డబ్బు చెల్లించిన వారికి ముందు యివ్వాలని చెప్పారు ఆ విధంగా చూసినట్లయితే కృష్ణాజిల్లాలో 15 లక్షల రు ల విలువగల House sites కావాలనీ అవి final stage లో వున్నాయనీ కలెక్టరుగారు చెప్పడం District Planning Committee లో కూడా తీర్మానం pass చేయడం జరిగింది అటువంటప్పుడు కృష్ణా జిల్లాకు 15 వేలు మాత్రమే ఇవ్వడానికి కారణమేమిటో మంత్రిగారు తెలవిస్తారా ?

THE HON SRI G LATCHANNA —నేను మనవి చేసినది వారు పొరపాటుగా భావించినారనుకుంటాను Notify అనేది award issue చేయనటువంటి stage కి priority ఇస్తున్నాము Notification జరుగవచ్చు Awards issue అయిపోయి, final stage కి వచ్చిన కేసులను తీసుకోవాలన్నప్పుడు ఆయా జిల్లాలకు వాటి Proposals ను బట్టి ఇది దామాషాగా బట్వాడా చేయడమైనదని డైరెక్టరుగారిచ్చిన report లో ఉన్నది

SRI K PUNNAYYA — అధ్యక్షా Award stage కి reach అయినటువంటివాటికి ఈవిధంగా పంచబడినట్లు మంత్రిగారు తెలియజేశారు శ్రీకాకుళం జిల్లాకు ఇచ్చినటువంటి 22 వేల రూపాయలలో award stage కి వచ్చినటువంటి cases 6 7 ఉన్నాయి ఆ కేసులకే 20 వేల రూపాయలు ఖర్చుచేస్తే తక్కిన కేసులను ఏవిధంగా dispose చేస్తారో తెలవిస్తారా ?

THE HON SRI G LATCHANNA — అందుకే దామాషానుబట్టి చేస్తున్నామని మనవిచేశాను అన్నిజిల్లాలకు సర్దాలి ఈ award మొత్తం 6 లక్షల రూపాయలనుకూడా ఒకజిల్లాలోనే ఖర్చుపెట్టే అవకాశంఉన్నది అందువల్ల ఒక్క జిల్లాలో ఖర్చుపెట్టే అవకాశంలేకుండా ఆయాజిల్లాలలో award కు వచ్చినటువంటి కేసులయొక్క మొత్తం విలువలనుబట్టి మన allotment యొక్క మొత్తాన్ని దామాషాగా తయారుచేయడం జరిగింది ఈ allotment అంతా డైరెక్టరుగారు చేస్తూఉంటారు

SRI D KONDAIAH CHOUDARY — ఇందులో ఉండే allotments ప్రకారం చూస్తే wide discrimination ఉన్నది కాబట్టి ఇకమీదనైనా ఈ

డబ్బును కేటాయించేటప్పుడు జిల్లాలవారీగా హరిజనులు ఎక్కడ ఎక్కువ నివసిస్తున్నారో వారి జనాభానుబట్టి ఆయాజిల్లాలలో డబ్బును కేటాయించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

THE HON SRI G LATCHANNA — ప్రభుత్వం ఇంతవరకు ఆ సూత్రాన్ని ఆలోచనచేయకపోలేదు కాని ఇదివరకే దరఖాస్తువచ్చి విచారణ జరిగి award stage కి వచ్చినటువంటి సందర్భాలను మనం ఉపేక్షించే అవకాశం లేదని ప్రభుత్వం అభిప్రాయపడి award stage కి వచ్చినవాటికి ప్రభుత్వానికి ఉన్న స్తోమతనుబట్టి ఇచ్చినటువంటి కేటాయింపునుండి దామాషాగా బట్వాడాచేయవలసిందని డైరక్టరుగారికి ప్రభుత్వం ఉత్తరువులు యివ్వడం ఆవిధంగా డైరక్టర్ గారు బట్వాడాచేయడం జరిగింది

ఈ 6 లక్షలుకాక కేంద్రప్రభుత్వం కేంద్రకార్యక్రమాలకుగాను ఇచ్చినటువంటి డబ్బులోనుండి మరొక 4 లక్షలను ఇళ్లస్థలాలకు కేటాయించుటకుగాను ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఆ ఆలోచనననుసరించి అదనంగా జిల్లాలవారీగా కేటాయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను

SRI T GOPALA KRISHNAYYA GUPTA — House sites ను acquire చేయడానికి ఎక్కువమొత్తం అవుతోందా ? లేక acquire చెయ్యడానికి వెళ్లె ఆపీసర్ల యొక్క T A లు ఎక్కువ అవుతున్నాయో శెలవిస్తారా ?

THE HON SRI G LATCHANNA — ఏ పరిస్థితులలో కూడా T A ఎక్కువకాదు

SRI S VEMAYYA —ఇక్కడ Table పై పెట్టినటువంటి statement లో కడప జిల్లాలో 12 వేల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టినట్లు తెలుస్తున్నది అక్కడ Labour Officer వగైరాలు లేరా? లేకపోతే ఇంతస్వల్పమైన మొత్తమును ఖర్చుపెట్టడానికి కారణం ఏమిటి ?

THE HON SRI G LATCHANNA — Award Stage కి వచ్చినటువంటి కేసుల యొక్క మొత్తం విలువను బట్టి మనం కేటాయించిన మొత్తాన్ని దామాషాగా డైరక్టరుగారు బట్వాడా చేశారు

SRI B SANKARAIAH — క్రొత్తగావచ్చే డబ్బునైనా జనాభా ప్రాతిపదికనుబట్టి జిల్లాలకు ఇచ్చేందుకు చూస్తారా ?

THE HON SRI G LATCHANNA — అది ఇప్పుడు ఇదమిత్థంగా చెప్పలేము డైరక్టరుగారి రిపోర్టు రావాలి ఇంకా ఎన్నో కేసులు ఉన్నాయి అందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవన్నీ ఆలోచించవచ్చు

SRI V KURMAYYA — Award అయినటువంటివాళ్లకే డబ్బు ఇవ్వాలని ప్రభుత్వం level లో ఒక decision తీసుకొన్నారు హరిజనులకు house sites కావాలనే proposals ఎక్కువగా ఒక జిల్లానుంచే వస్తున్నాయి అందువల్ల డబ్బంతా ఒకేజిల్లాకు కేటాయించడం జరుగుతోంది కాబట్టి ఇకముందునుంచి ప్రభుత్వము ఖర్చుపెట్టేడబ్బును అన్నిజిల్లాలకు సమానంగా allot చేసే proposals ను call for చేస్తారా ?

THE HON SRI G LATCHANNA — నూతనంగా వచ్చేవాటిని గురించి పరిశీలించతగినటువంటి సలహా యిది కాని ఇదివరకే జరిగినది కాబట్టి ఉపేక్షించే అవకాశంలేక ఈ పద్ధతిని అవలంబించవలసి వచ్చింది

SRI V VISWESWARA RAO —Award stage కివచ్చినటువంటి వాటికి priority ఇచ్చామని మంత్రిగారు చెపుతున్నారు మా కృష్ణాజిల్లాలో award stageకి వచ్చి pass చేయకుండా ఉన్న కేసులు చాలాఉన్నాయి కాని వారిని వెళ్ళి అడిగితే డబ్బులేదు 15 వెల రూపాయలే ఉన్నాయి మేమేమి award pass చెయ్యము అని చెప్పడం జరుగుతోంది మంత్రిగారు award stage కి వచ్చినటువంటివి దృష్టిలో పెట్టుకొనే ఇచ్చామని చెపుతున్నారు కాని డబ్బు లేనందువల్ల award ను pass చేయలేదని చెపుతున్నాను ఈ రెంటికి పరస్పర విరుద్ధంఏమిటో మంత్రిగారు తెలివిస్తారా ?

THE HON SRI G LATCHANNA — పరస్పర విరుద్ధం ఏమిలేదు సభ్యులయొక్క అభిప్రాయంలోతప్పు వచ్చినటువంటి దరఖాస్తుల జాబితాను maintain చేస్తున్నామని శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చాము ఆ జాబితాయొక్క వరుసక్రమాన్ని తప్పే అవకాశంలేదు అందువల్ల ప్రభుత్వం చేసిన కేటాయింపు జిల్లాలవారీగా జాబితాలో ఉన్నవరుస క్రమంప్రకారం అమలు జరుగుతోంది

SRI G NAGESWARA RAO —అధ్యక్షా, Award pass అయి చాల కాలం అయినప్పటికి ఆ స్థలాలను acquire చేసి హరిజనులకుగాని petitioners కు గాని ఇవ్వడంలేదు చాల ఆలస్యం అయింది అందుచేత వెంటనే acquire చేయడానికి చర్యలు తీసుకొంటూరా ? అని అడుగుతున్నాను

THE HON SRI G LATCHANNA — అటువంటి సమస్య లేవైన ఉంటే గౌరవసభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొంటాము

SRI G NARASIMHA MURTY — అధ్యక్షా ప్రభుత్వమే ఈ స్థలాలను acquire చేయడంవల్ల చాల ఆలస్యం అవుతోంది అందువల్ల హరిజనులే

18th October 1956]

ఆ స్థలాలకయ్యే కిమ్మత్తు ఇచ్చుకోవడానికి సిద్ధపడినపుడు వాటికి వెంటనే acquisition proceedings మరుగ్గా నడిపించేందుకు ప్రయత్నం చేస్తారా ? వారు ఇళ్ళు కట్టుకొనేటప్పుడు ఆ కిమ్మత్తు హరిజనులకు ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తుందా ?

THE HON SRI G LATCHANNA — స్థలాలగురించిన డబ్బే ఎలా సర్దుకోవడమా ? అని శాసనసభవారు చర్చిస్తున్నారు ఇల్లు కట్టుకోవడం అనేది చాల గడ్డుసమస్య

డబ్బు చెల్లించుకోటానికి సిద్ధమైనవారికే top priority ఇవ్వమని ప్రభుత్వం వారి తాఖీదు

Board High School, Pedanandipadu (Guntur District) not closed on Tilak s Birth day and Bakrid Day

420

* 825 Q SRI M NAGI REDDI —Will the Hon the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Head Master, Board High School, Pedanandipadu of Guntur District did not close the High School on the Tilak s Birthday Centenary and on the Bakrid day even though those days were declared as Public Holidays,

(b) if so, the reasons therefor,

(c) what are the steps taken by the Government against the persons responsible?

THE HON Dr B GOPALA REDDI —

(a) The answer is in the affirmative

(b) The Headmaster of the Board High School, Pedanandipadu is reported to have not received any communication either from the management or from educational officers declaring Tilak's Birthday Centenary and Bakrid as Public Holidays However, he is reported to have permitted the Muslim boys of the school to stay away from the school on 'Bakrid festival day

(c) The Special Officer, District Board, Guntur is examining the question regarding the extent to which the Headmaster can be held responsible for this act, and will take action against him, if necessary

SRI M NAGI REDDI — అధ్యక్షా, Communication లేదని Headmaster చెప్పినది తప్పుకోవడానికి వంకగా కనబడుతోంది Paper లలో కూడా

పడింది తిలక్ జయంతి ఉత్సవాలని అన్నిచోట్ల సెలవులుఇచ్చారని ఊళ్లోవాళ్లందరు వెళ్లి ఆయనను అడిగారు అన్నిచోట్ల చేస్తే చేయమని తాను చేయనని చెప్పారు

THE HON Dr B GOPALA REDDI — Collector గారు District Board కు instructions ఇచ్చారు వచ్చిన తరువాత కూడా ఆయన కావాలని ఏదైన చేసినట్లయితే punishment ఇస్తారు

SRI S RANGANATHA MUDALIAR — Will the Government be pleased to note that we are suffering from too many holidays and will Government take steps to reduce the number of holidays and salvage the wastage of man power?

THE HON Dr B GOPALA REDDI — That is an independent question It has to be examined very carefully whether some of these Muslim holidays and some of these National festivals can be declared as holidays or not That is a matter which has to be examined separately

SRI V KURMAYYA —Communication రాలేదని అంటున్నారు Government Holdings అన్నీ list గా తయారుచేసి Government Office లకు Headmasters కు పంపిస్తారు ముందుగానే అటువంటప్పుడు communication రాలేదని Headmaster చెప్పినది కుంటిసాకుగదా ?

THE HON Dr B GOPALA REDDI —ఈ సంవత్సరం బక్రీదును Public Holidays నుంచి exclude చేశారు మళ్లీ representations వచ్చినందువల్ల Government of India వారు ఏదో కొంత authority గా వ్రాసినందువల్ల బక్రీదును మళ్లీ holiday గా declare చేశారు కాని orders రావడంలో కొంత ఆలస్యం జరిగిందేమో అందువలన అన్ని సంస్థలకు అందిఉండకపోవచ్చు

Tilak s Birthday Centenary ప్రత్యేకంగా వచ్చినది అది మొదట Public Holiday గా declare చేయలేదు Declare చేసిన తరువాత అన్ని సంస్థలకు అందలేదేమో ననుకొంటాను బహుశా Headmaster కు కూడా official communication అందకపోయినందున మూసి వేయలేదనుకొంటాను

SRI V VISWESWARA RAO — Tilak's Birthday Centenary మొత్తం భారతదేశంలో జరిగితేనే ఈ Headmaster కు తెలియలేదు అంటున్నారు November 1 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ప్రారంభోత్సవ దినము జరుగుతూ ఉంటుంది దానినికూడా అందరు పెద్ద ఎత్తున జరిపేటట్లుగా Headmasters కు తాఖీదులు పంపిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — Headmaster miss వేశాడో లేక District Board Officer రాలేదని ఎదురుచూస్తున్నాడో భారత దేశంలో జరుగుతున్నటువంటి విషయం అని తెలిస్తే ఉండవచ్చు అందువలననే దానిని పరిశీలన చేస్తున్నామని చెప్పాను

నవంబరు విషయం తప్పకుండా చూస్తాము

Drowning of Coolies on a Ballacut in Teki drain in Pallipalem limits

421

* 851 A-Q SRI R TIRUPATHIRAO — Will the Hon the Deputy Chief Minister be pleased to state —

(a) whether it is a fact that many coolies lost their lives on a single occasion in the month of July while crossing Teki drain in Pallipalem limits Kakinada Taluk,

(b) if so how many lives were lost

(c) why was the Government ferry boat (permanent ballacut) not delivered in season

(d) what action was taken against persons responsible for the delay in delivering the ballacut in season

(e) what steps do Government propose to see that permanent ferry boats reach their destinations in season and no delay is allowed and

(f) whether the Government propose to give any financial help to the poor families dependant on persons who lost their lives ?

THE HON SRI N SANJEEVA REDDI —

(a) & (b) It is a fact that there was a drowning accident in a drainage canal near Pallipalem in July 1956 Ten women died as a result of the accident

(c) (d) & (e) The information is not readily available with the Government The matter has been referred to the departmental officers for a detailed report and it will be dealt with by the Government on its receipt

(f) Revenue authorities are taking necessary steps for sanction of relief to the families of the deceased

Employees' State Insurance Scheme

422

* 983 Q SRI VAVILALA GOPALAKRISHNAYYA —Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

(a) whether the Government propose to ımplement the Employees' State Insurance Scheme ,

(b) ıf so at how many places and how many employees wıll be benefitted , and

(c) ıf not, wıll the Government consıder ıntroducıng the Scheme ?

THE HON SRI G LATCHANNA —

(a) The Employees State Insurance Scheme has already been mplemented ın thıs State, from 8th August, 1955

The Scheme was ımplemented ın seven places and about 15,00 Insured labourers are benefittted

(c) Does not arıse

(ఎ) Insurance Scheme ఇదివరకే అమలు పరచబడింది

(బి) అది ఏడు స్థలాలలో 15 వందల మంది పనివారికి ఉపయోగపడే విధంగా అము లు చేయబడింది

(సి) ఈ ప్రశ్నకు అవకాశం లేదు

SRI VAVILALA GOPALAKRISHNAYYA —విశాఖ పట్టణంలో ఉన్నటువంటి shıpyard workers కు ఇది apply అయిందా ?

THE HON SRI G LATCHANNA — ఈ shıpyards కు మొదట అమలుపరచారు తరువాత వారి representatıon మీద కేంద్రప్రభుత్వంవారు exemptıon temporary గా ఇచ్చారు

SRI S VEMAYYA —ఇది ఏడు ప్రదేశాలలో అమలు జరుపబడిందన్నారు అవి ఎక్కడెక్కడో సెలవిస్తారా ?

THE HON SRI G LATCHANNA —విశాఖ పట్టణము, చిట్టివలస నెల్లిమర్ల ఏలూరు విజయవాడ గుంటూరు

SRI PRAGADA KOTAIAH — ఈ State Insurance Scheme క్రింద ఎన్ని రూపాయలు జీతము సంపాదిస్తున్న కార్మికుడు నెలకు ఎంతెంత ఇచ్చుకోవాలి? సంవత్సరానికి మొత్తంమీద ఎన్ని సెలవులు ఉంటాయి ? కార్మికునికి ఒక్కనికే వైద్యసౌకర్యం ఇస్తారా ? లేక అతని కుటుంబంలో ఉన్న మిగతా వారికికూడ కలుగజేస్తారా ?

THE HON SRI G LATCHANNA —ఈ scheme సెలవులకు సంబంధించిది కాదు Sıckness, maternıty, employment ınjury ప్రత్యేకంగా

వీటికి సంబంధించిన స్కీము నాలుగువందల లోపుగా జీతము తీసుకొన్నవా రందరికి కూడ ఇది వర్తిస్తుంది

SRI S VEMAYYA — ఈ Insurance Scheme Introduce చేసే టప్పుడు ఏయే ప్రాతిపదికలను ఆధారము చేసికొని ప్రదేశాలను select చేస్తారో చెప్పుతారా ?

THE HON SRI G LATCHANNA — ప్రభుత్వంవారు ఈ scheme అమలు పరచడానికి కేటాయించేడబ్బు ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజల నుంచి వారు వసూలు చేయగలిగినడబ్బు వీటిని అనుసరించి ఏ ఏడాది ఎంతవరకు ఏయే రాష్ట్రములో ఈ scheme ను విస్తరింపచేయవచ్చునో అది కేంద్రప్రభుత్వం వారు నిర్ణయించిన Corporation వారు నిర్ణయిస్తూ ఉంటారు ఇప్పుడు ఈద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఇంక ఏయే కేంద్రాలలో దీనిని అదనంగా విస్తరింప చేయ వచ్చునో దానిని పరిశీలించి కేంద్రానికి recommend చేయడానికిగాను ఒక ప్రత్యేక అధికారిని నియమించారు ఆ అధికారి మన రాష్ట్రంలోకూడ పరిశీలన చేశారు వారి recommendation పంపించబడింది Corporation వారి యొక్క తుదినిర్ణయం ఇంక రావలసియున్నది

SRI V VISWESWARA RAO — అధ్యక్షా ఈ State Insurance Scheme విజయవాడలో కూడ అమలు జరుగుతున్నదని అంటున్నారు అక్కడ ఈ scheme ప్రకారం Cement Factory దగ్గర hospital open చేశారు అక్కడికి కార్మికులు వెళ్లడానికి చాలా దూరముగా నున్నదని కనుక గవర్నరుపేటలో గాని గాంధీనగర్ లోగాని ఒకటి ఏర్పాటుచేయాలని State Advisory Councilలో ఒకసారి సూచన వచ్చిందనుకొంటాను అంతేకాకుండా అది ఎరిగా 8 గంటలకు open చేయడం జరుగుతుంది 8 గంటలకే Workers Factory కి పోవలసి యున్నందువల్ల వాళ్లు దానివల్ల ఎక్కువ benefit పొందలేక పోతున్నారు కనుక ఆ timings మార్చాలనికూడ ప్రభుత్వానికి represent చేయడం జరిగింది వీటి విషయంలో ప్రభుత్వము పరిశీలించి ఏమైనా నిర్ణయంచేసిందా?

THE HON SRI G LATCHANNA — ఇదివరలో Director of Medical Services దీనిని అమలుపరచే బాధ్యతగల Insurance Scheme Regional Director, Commissioner of Labour, ఈ ముగ్గురిని సమావేశపరచి, ఏయే స్థలాలలో కార్మికులకు ఏయే ఇబ్బందులు కలుగుతున్నవో వాటిని నివారించ వలసిందని వారికి ప్రభుత్వము తెలియపరచారు

SRI VAVILALA GOPALAKRISHNAYYA — ఈ workers కుటుంబాలకు ఈ సౌకర్యం వర్తిస్తుందా ? వర్తిస్తే వారికిచ్చే సౌకర్యాలు ఏమిటి?

THE HON SRI G LATCHANNA — కుటుంబాలకుకూడ వర్తింప చేయడం న్యాయమని కేంద్రప్రభుత్వానికి recommend చేశారు

SRI PRAGADA KOTAIAH — అధ్యక్షా ఈ 4 వందలకు లోపువారు ఏదో proportionate గా కట్టవలసియుంటుందని చెప్పారు ఆ proportion ఏమిటి? మామూలుగా 50 రూపాయలు జీతమువచ్చేటటువంటివారు నెలకు ఎంతకట్టాలి? అతనికి సంవత్సరంలో maximum benefit ఎంతవస్తుంది ?

THE HON SRI G LATCHANNA — వేరేప్రశ్న వేస్తే ఆవివరాలు తెలియచేస్తాను

Flood Control Scheme in respect of Vamsadhara River

423

* 914 Q SRI P GUNNAYYA —Will the Hon the Deputy Chief Minister be pleased to state

whether the Government have prepared any flood control Scheme in respect of the Vamsadhara river to protect the villages of Tallada, Baleru, Nivagam Matali and Mokhalingam etc in Srikakulam District etc , from the flood havoc caused by that river ?

THE HON SRI N SANJEEVA REDDI —Schemes for the flood protective works in respect of the villages referred to are under the consideration of the local officers If and when they are received by the Government, they will take necessary action in the matter

SRI P GUNNAYYA — అధ్యక్షా ఈ పాలాడ, నెలగాము మొగల పెదన గ్రామాలున్నవి ఈ నాలుగు స్థలాలకు దగ్గరగా ఈ వంశధార నది నీరు ఎక్కువ అయినందువలన గట్లు విరిగి కొన్ని వేల భూములు మునిగిపోతున్నాయి కనీసం 50 60 గ్రామాలు కూడ దెబ్బతింటున్నాయని చాలాకాలంనుంచి ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము కనుక త్వరలోనే అక్కడ flood banks కట్టించి ఆ ప్రజలను రక్షించడానికి పూనుకొంటారా ?

THE HON SRI N SANJEEVA REDDI — అందుకు గానే ఆ నష్టాన్ని నివారించడానికి గానే ప్రయత్నం చేస్తున్నాము Estimates వగైరాలు తెప్పించి ఆలోచన చేస్తున్నాము

SRI G SURYANARAYANA — ఆ నాలుగు గ్రామాలే కాకుండా, వంశధార ప్రాజెక్టు క్రింద భువనవల్లి గార కళింగపట్నం కూడ ఈ మధ్య

చాలా ముంపు అయిపోతున్నాయని ప్రభుత్వానికి తెలుసునా? వీటిని గురించి ఏమి చర్య తీసుకొంటున్నారు?

THE HON SRI N SANJEEVA REDDI — మీరు చెప్పిన గ్రామాలే కాదు ఆ పొడుగునా రెండుప్రక్కల కొన్ని గ్రామాలు ఉన్నాయి వాటన్నింటిని గురించి ప్రభుత్వము ఆలోచనచేస్తున్నాము

SRI D GOPALA RAO — Are the schemes that come under Flood Control completed?

THE HON SRI N SANJEEVA REDDI — How can they be completed? The world is not going to come to an end at any stage It will continue We only do a particular thing, and it will be continued by our successors

SRI S VEMAYYA — ఇది ఎంతకాలంనుంచి ప్రభుత్వ ఆలోచనలో ఉంటున్నది? ఈ ప్రశ్నవచ్చిన తరువాత నేనా లేక అంతకుపూర్వంకూడ investigation లో ఉన్నదా?

THE HON SRI N SANJEEVA REDDI — ఈ flood control schemes కు ప్రాముఖ్యత ఈ మధ్యనే వచ్చింది ఇంతకుముందు ఆలోచనలో ఉంటూఉండినదేమో నాకు తెలియదుగాని వాటినిగురించి ఇప్పుడిప్పుడే సమగ్రంగా ఆలోచన చేస్తున్నాము

[NOTE — An asterisk at the commencement of a speech indicates revision by the Member]

II POINT OF INFORMATION RE SHIFTING OF OFFICES TO HYDERABAD

SRI P SREERAMULU — On a point of in formation, Sir, ఇప్పుడు నవంబరు మొదటితేదీన హైదరాబాదుకు మారేటప్పుడు కర్నూలునుంచి Secretariat గుంటూరునుంచి Highcourt ఇంకా ఏ ఏ ఆఫీసులు హైదరాబాదుకు వెళ్లుతాయి? తరువాత మద్రాసునుంచి కర్నూలుకు గుంటూరుకు ఏ ఏ ఆఫీసులు మారుతాయో ఆ వివరాలు సభ్యులకు చెప్పుతారా?

THE HON Dr B GOPALA REDDI — దీనికి మీరు short notice question ఇస్తే రేపో ఎల్లుండో answer ఇస్తాను

Mr SPEAKER — The Hon Member may put a short notice question

III MOTION UNDER RULE 74 OF THE ASSEMBLY RULES

1 Opening of fair price shops in all the villages

Mr SPEAKER — Sri Vavilala Gopalakrishnayya wants to bring to the notice of the Chief Minister about the opening of fair price shops in every village and wishes to know how many shops were opend district wise, the prices of grains, the stocks available, the management who are conducting and how they are being conducted I think it cannot be answered without notice

THE HON Dr B GOPALA REDDI — అది అక్కడ మద్రాసులో Board of Revenue వారు చేస్తున్నారు ఇక్కడం మాదగ్గర ఆ ఫోగట్టాలేదు

SRI VAVILALA GOPALAKRISHNAYYA — చేసినంత వరకు రిపోర్టుఇస్తే బాగుంటుంది ఎందువల్లనంటే అక్కడ జరుగుతున్నటువంటిది ఏమి సంతృప్తికరంగా లేదు

Mr SPEAKER — It cannot be answered off hand

SRI VAVILALA GOPALAKRISHNAYYA — రేపటికైనా తెప్పించి ఇస్తారా?

Mr SPEAKER — It is impossible, we can do in the next session

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అసలు shops open చేసినట్లు కన్పడడంలేదు అందువల్ల అడుగుతున్నాము మీకేమైనా తెలిసిఉంటే, తెలిసినంతవరకు చెప్పవలసిందని కోరుతున్నాను

THE HON Dr B GOPALA REDDI — ఆంధ్రరాష్ట్రంలో 17వేల గ్రామాలున్నాయి ఆ 17వేల గ్రామాలలోకూడ open చేయవలసిందని మీరు కోరారు అదే మీ ఉద్దేశమనుకొంటాను Board of Revenue వారు 40 shops open చేయాలని అనుకొంటున్నట్లున్నది

Mr SPEAKER — The Hon Member may draw the attention of the Hon Minister on the first item in the next meeting

(2) Failure of the Government for not giving protection to the tenants of Telangana Khandriga

Mr SPEAKER —Sri Visweswara Rao wants to bring to the notice of the Minister for Revenue the failure of the Government for not giving protection to the tenants of Telangana khandriga of Bigavalli village, Nuzvid Taluk, Krishna district from mass scale eviction of the tenants by the help of Police force and unlawful arrest of tenants at the instigation of inamdars

wish to know whether the Minister requires some notice

THE HON SRI K VENKATA RAO —In the first place Government have no information In the second place law confers that right both on the landowner as well as on the tenant If there is mass eviction I think if the law is in favour of the landowner it will be operated in his favour We have to change the law to give protection If the Police are called in I presume they were called in on account of the petition filed before the responsible authority to avoid violence or some such thing If there is anything else other than this if the Hon Member brings to the notice of the Government we will take the requisite action

Mr SPEAKER —We now go to the next item in the agenda

SRI S VEMAYYA — అధ్యక్షా ఆ బిల్లువిషయములో రూల్సు frame చేసినను అవి అందకపోవడమువల్ల వాళ్లు appeal చేసుకోటానికిగాని యింకా ఏదైనా complaint చేసుకోటానికిగాని వీలులేకుండాపోయింది కాబట్టి ఆరూల్సును expedite చేస్తే అది వాళ్లకు అందితే యీ తగాదాలు కొంతవరకు నివృత్తిఅయి పోతవి అందువల్ల ఆరూల్సును త్వరలో అందేటట్లు చేయాలని అంటున్నాను

THE HON SRI K VENKATA RAO — అదేగనుక తప్పుఅయితే ఆతప్పు సరిదిద్దటానికి ప్రయత్నముచేస్తాము

IV GOVERNMENT BILL

THE MADRAS ESTATES LAND (ANDHRA AMENDMENT) BILL 1955 (L A BILL No 27 OF 1955) AS REPORTED BY THE SELECT COMMITTEE

Clause 2

THE HON SRI K VENKATA RAO —There is an amendment of the Government I would like to invite the attention of the House to this particular thing The Select Committee Report is before the House We have circulated another notice in which we carried out the amendments as reported by the Select Committee

Mr SPEAKER —Sir, I beg to move the following amendment

THE MADRAS ESTATES LAND (ANDHRA AMENDMENT) BILL, 1955 (L A BILL No 27 OF 1955) AS REPORTED BY THE SELECT COMMITTEE

Mr Speaker] [18th October 1956

Clause 2

(1) For sub clause (i) substitute the following —

(i) for the portion before Explanation (1) the following be substituted namely —

(d) (i) any inam village, or

(ii) any hamlet or khandriga in an inam village

of which the grant as inam has been made, confirmed or recognised by the Government notwithstanding that subsequent the grant, such village, hamlet or khandriga has been partitoned among the grantees, or the successors in title of the grantee or grantees '

(2) in sub clause (ii)—

(a) in Explanation (1 A), for the expression ' An inam village specified in item (1) above or portion of an inam village specified in item (ii) above *substitute* An inam village, hamlet or khandriga in an inam village' ,

(b) omit explanation (1 B)

Clause 2 (iii)

For Explanation (1 B) substitute the following Explanation —

"*Explanation (1 B)* If such hamlet or khandriga was at any time designated as an inam village or as a part thereof in the Revenue accounts it shall, for purposes of item (ii) of sub clause (d) be treated as being a hamlet or khandriga of an inam village, notwithstanding that subsequently it came to be designated in the Revenue accounts as a ryotwari or zamindari village or part thereof '

Mr SPEAKER —Amendment moved —

Clause 2

(1) For sub clause (i) substitute the following —

"(i) for the portion before Explanation (I), the following shall be substituted namely

"(d) (i) any inam village or

(ii) any hamlet or Khandriga in an inam village

of which the grant as an inam has been made, confirmed or recognised by the Government notwithstanding that subsequent to the grant such village hamlet or khandriga has been partitioned among the grantees, or the successors in title of the grantee or grantees "

(2) in sub clause (ii)

(a) in explanation (1 A) for the expression An inam village specified in item (1) above, or portion of an inam village specified in item (ii) above substitute An inam village, hamlet or khandriga in an inam village

(b) omit explanation (1 B)

Clause 2 (iii)

For Explanation (1 B) substitute the following Explanation

Explanation (1 B) If such hamlet or khandriga was at any time designated as an inam village or a part thereof in the Revenue accounts, it shall, for purposes of item (ii) of sub clause (d) be treated as being a hamlet or khandriga of an inam village notwithstanding that subsequently it came to be designated in the Revenue accounts as a ryotwari or zamindari village or part thereof '

The Government amendment is now before the House Hon Members may come in with their amendments

SRI PILLALAMARRI VENKATESWARLU —మంత్రిగారు ప్రతిపాదించిన amendment కు వారు explanation యిచ్చారు వారు ప్రతిపాదించిన amendment కు యింకాకొన్ని amendments యిచ్చాము ఆ amendments యిప్పుడు move చేస్తే వాటిని గురించి discuss చేయవచ్చునని అంటున్నారు

Mr SPEAKER — మీ సవరణలను ప్రతిపాదించండి

SRI PILLALAMARRI VENKATESWARLU —Sir, I move the following amendment —

To the amendments proposed to be moved by the Minister for Land Revenue and Endowments (issued in a notice paper dated 30-7 1956)—

For sub clause (i) substitute the following —

'(d) (i) any village or

(ii) any hamlet or khandriga

(iii) any portion of a village the area of which is not less than one half of the total extent of the village as recorded in the revenue accounts of the village of the lands if any in the village which have already been granted on service or other tenure or been reserved for communal purpose,

of which the grant as an inam has been made, confirmed or recognised by the Government notwithstanding that subsequent to the grant the village hamlet, khandriga or a portion of village aforesaid has been partitioned among the grantee or the successors in title of the grantee or grantees

The amendment was duly seconded

Mr SPEAKER —Amendment moved

To the amendments proposed to be moved by the Minister for Land Revenue and Endowments (issued in notice a paper dated 30-7 1956)

For sub clause (i) substitute the following—

'(d) (i) any village or

(ii) any hamlet or khandriga

(iii) any portion of a village the area of which is not less than one half of the total extent of the village as recorded in the revenue accounts of the village of the lands f any, in the village which have already been granted on service or other tenure or been reserved for communal purpose, of which the grant as an inam has been made, con firmed or recognised by the Government notwithstanding that subsequent to the grant, the village hamlet, khandriga or a portion of village afore said has been partitioned among the grantees or the successors in title of the grantee or grantees '

Mr SPEAKER —What is now proposed by Sri Venkateswarlu is contained in the original Bill It was amended by the Select Committee As amended by the Select Committee, the Bill is before the House So Mr Venkateswarlu wants to substitute the original clause for which the Government have given an amendment.

SRI G YELLAMANDA REDDI —Sir, I move the following amendment

In the Government amendments issued in a Notice Paper dated 30 7 1956, in the new sub clause (d) (i) of clause 2, for the words ' any inam village, or' substitute the words any villages which was designa ted as inam village in Revenue accounts "

In the Government amendments issued in a Notice Paper dated 30 7 1956, add the following as new sub-clause (d) (iii) of clause 2

"(d) (iii) Any khandriga or hamlet which was given in inam in which the tenants are having occupancy rights "

18th October 1956]

Mr SPEAKER —Amendment moved in the Government Amendments issued in a Notice Paper dated 30-7 1956, in the new sub-clause (d) (i) of clause 2 for the words any inam village or substitute the words any village which was designated as inam village in Revenue accounts

In the Government amendments issued in a notice paper dated 30 7 1955, add the following as new sub clause (d) (iii) of clause 2

'(d) (iii) Any khandriga or hamlet which was given in inam in which the tenants are having occupancy rights

SRI PILLALAMARRI VENKATESWARLU —పబ్లిషుచేసినబిల్లులో కూడ ఏ ఏ definitions అయితే ప్రభుత్వం యిచ్చిందో అవే తీసుకునివచ్చి పెట్టాలని మా కోరిక ఇదివరకు పబ్లిషు చేసిన బిల్లులో Any Village Any hamlet or khandriga అని వున్నది కాని యిప్పుడు ఆ ' Any అనేమాట తీసివేస్తూ పబ్లిషు చేశారు అది ఎందువల్ల మార్చవలసి వచ్చిందో మంత్రిగారు explain చేయ లేదు అది యిప్పుడు explain చేయవలసి ఉన్నది మొదట ఎందువల్ల Any Village etc అని పెట్టారు యిప్పుడు ఎందుకు ఊరికేనే village etc అన్నారు ? అది explain చేయాలి అంటున్నాను

THE HON SRI K VENKATA RAO —ఇప్పుడు ఒక విషయము చెబితే వెంకటేశ్వర్లుగారికి అర్థం అవుతుంది అనుకుంటాను మొట్టమొదట బిల్లు పెట్టినప్పుడు మేము Estate Abolition Act యొక్క 3 (2) (d) section ను amend చేస్తే బాగుంటుందని పెట్టిన definition యిది తరువాత సెలెక్టు కమిటీ వారి రిపోర్టు వచ్చిన తరువాత ఈ బిల్లును రెండు భాగాలుగా విభజించడము జరిగింది ఒక భాగములో Sec 3 (2) (d) క్రింద Hamlets కు Khandriga కు Any Village ' అనేదానికి Court వారు యిచ్చిన తీర్పు ఎంతవరకైతే cover చేస్తుందో అంతవరకే యీ బిల్లులో అట్టే పెట్టాము మిగిలినదానికి అన్ని Inam Villages న్నూ abolish చేసి వాటిని రైతుస్వాధీనము చేయడానికి వేరే బిల్లును పెట్టడంచేత యీ amendment పెట్టవలసిన అవసరము ఏర్పడింది scope of the Bill, change చేసి వాటిని విభజించడమువల్ల యీ విధంగా change చేశాముగాని మరొక కారణము ఏమీలేదు

Mr SPEAKER —Is Sri Venkateswarlu apprehensive that the Government would not move it ?

SRI PILLALAMARRI VENKATESWARLU —That is not it Sir It is not going to meet my point.

THE MADRAS ESTATES LAND (ANDHRA AMENDMENT) BILL 1955 (L A BILL No 27 OF 1955) AS REPORTED BY THE SELECT COMMITTEE

[18th October 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA —Sir I move the following amendment

Add the following exception at the end of sub-clause (i) of clause 2

' Exception (1) Any share in an inam village, hamlet or khandriga held by an inamdar which is an extent to five standard acres shall be exempted from the operation of this Act '

The amendment was duly seconded

Mr SPEAKER —Amendment moved

Add the following exception at the end of sub clause (i) of clause 2

' Exception (1) Any share in an inam village, hamelt or khandriga held by an inamdar which is an extent to five standard acres shall be exempted from the operation of this Act "

The amendment was duly seconded

SRI B RATHNASABHAPATHI —Sir, I move the following amendment

In the Government amendments issued in a Notice paper dated 30-7 1956, in new sub clause (d) (ii) of clause 2, for the words "an inam village ' substitute the words ' any village "

The amendment was duly seconded

Mr SPEAKER —Amendment moved

In the Government amendments issued in a notice paper dated 30 7-56, in new sub clause (d) (ii) of clause 2, for the words an inam village' substitute the words ' any village "

SRI B SANKARAIAH —Sir, I move the following amendment

In the Government amendments issued in a Notice paper dated 30 7-1956, in new sub clause (d) (ii) of clause 2, delete the words "in an inam village "

In the Government amendment issued in a Notice paper dated 16 10 1956, in the new explanation (I-B) in line 2, delete the word ' village '

The amendment was duly seconded

18th October 1956]

Mr SPEAKER —Amendment moved

In the Government amendments issued in a Notice paper dated 30 7 1956 in new sub clause (d) (ii) of clause 2, delete the words in an inam village

In the Government amendment issued in a Notice paper dated 16 10-1956, in the new Explanation (1 B) in line 2, delete the word village'

SRI A KALESWARA RAO —Sir I move the following amendments —

Add the following Exceptions at the end of sub clause (1) of clause 2 —

Exception (1)—Any share in an inam village hamlet or khandriga held by an inamdar which is in extent ten acres or wet land or less or its equivalent in any dry land or both wet and dry calculated at the rate of one acre of wet land being equal to two and half acres of dry land shall be exempted from the operation of this Act

(2) Any share in an inam village or hamlet or khandriga held by a female inamdar for her maintenance shall also be exempted from the operation of this Act '

The amendment was duly seconded

Mr SPEAKER —Amendment moved

Add the following exceptions at the end of sub clause (1) of Clause 2

Exception (1)—Any share in an inam village hamlet or khandriga held by an inamdar which is in extent ten acres of wet land or less or its equivalent in dry land or both wet and dry calculated at the rate of one acre of wet land being equal to two and half acres of dry land shall be exempted from the operation of this Act

(2) Any share in an inam village or hamlet or khandriga held by a female inamdar for her maintenance shall also be exempted from the operation of this Act '

SRI VAVILALA GOPALAKRISHNAYYA —Sir, I move the following amendment

For the existing Explanation (1-A), substitute the following —

" Explanation (1-A)—An inam village specified in item (i) above or a khandriga or a hamlet specified in item (ii) shall be deemed to be

an estate, even though it was granted confirmed or reorganised on different dates or by different title deeds, or in favour of different persons

The amendment was duly seconded

Mr SPEAKER — Amendment moved

For the existing Explanation (1 A), substitute the following

'Explanation (1 A)–An inam village specified in item (i) above or a khandriga, or a hamlet specified in item (ii) shall be deemed to be an estate even though it was granted confirmed or recognised on different dates, or by different title deeds, or in favour of different persons'

SRI A KALESWARA RAO — రైత్వారిపట్టాలు యివ్వాలనిన్నీ Andhra Tenancy Act apply కావాలని consequential గా సవరణ యిచ్చాను clause 11 క్రింద Municipality ల విషయంలోకూడా సవరణ యిచ్చానుకాని ఇపుడు నేను ఎందుకు move చేయడములేదంటే ఒకసారికనుక అదిపోతే చాల చిక్కు వస్తుంది కళా వెంకటరావుగారు తోడిపెండ్లికొడుకు సర్ధంగా వున్నాడు కొట్టివేయడానికి అసలుపెండ్లికొడుకు ఇపుడు లేకపోయినప్పటికీ కొట్టివేయడానికి సిద్ధంగా వుండడమువల్ల బహుశా గవర్నమెంటు చేసిన mistakes వల్ల clause 12 అంతా confusion గా వున్నది కనుక అది అటుల వుండనివ్వండి I do not want to move that now Only these two exceptions, I want to move

THE HON SRI K VENKATA RAO — I would respectfully suggest to the Hon Members that since they want to substitute all villages instead of inam villages, it is better they concentrate their speeches on that point

SRI B RATHNASABHAPATHY — అధ్యక్షా 1955 వ సంవత్సరం అక్టోబర్ 22 తారీఖున యీ బిల్లు ప్రవేశపెట్టినపుడు ఒక అర్ధభాగంకంటే తక్కువగా వున్నటువంటి ఈనాములకు మినహా మిగతా అన్నిటికీ అన్వయించేటట్లు ఉన్నది ఆ రోజు రెవిన్యూమంత్రిగారు దానిపైన statement యిస్తూ యీ బిల్లు సుమారు 286 గ్రామాలకు వర్తిస్తుందన్నారు

SRI PILLALAMARRI VENKATESWARLU — తొందరగా finish చేసే అవకాశము వెంకటరావుగారు యిస్తారేమోనని అనుకొన్నామండి కాని వారు ఆ mood లో లేరు

18th October 1956]

Mr SPEAKER —హెచ్చు వ్యవధిలేదు తొందరగా పూ_ర్తిచేయడం మంచిది

SRI PILLALAMARRI VENKATESWARLU —ఇది అయిపోయిన తర్వాత మిగిలినవన్నీకూడా తొందరగా finish చేయవచ్చును

కాని ఒక చిక్కు వుందండి ఇదివరకు తీసుకొచ్చిన బిల్లును అనేక రూపాలలో మారుస్తూవచ్చారు Final గానేమో ఇది పెట్టారు ఇదివరకూ ఒకటి discuss చేశాము ఆ basis మారింది మళ్లీ ఇంకొక basis వచ్చింది

SRI B RATNASABHAPATHI — ఆబిల్లు ప్రవేశపెట్టుతూ రివెన్యూ మంత్రిగారు ఒక statement యిచ్చారు ఆ statement లో అప్పుడున్నటువంటి బిల్లు ప్రకారం 236 గ్రామాలకు మాత్రము అన్వయిస్తుందని చెప్పారు ఆ తర్వాత Select Committee పోయివచ్చింది కొన్ని సవరణలు చేశారు తర్వాత మళ్లీ ప్రభుత్వంవారు మొదటి బిల్లును రెండుగా విభజించి అందులో వున్నటువంటి కొన్ని Inams కు వర్తించేటటువంటి వేరే బిల్లును తీసుకొచ్చారు

తరువాత యీబిల్లు ఎన్నిగ్రామాలకు వర్తిస్తుంది అనేది మనకు లెక్కలేమీ లేవు కాని Select Committee లో వెంకట్రావుగారు తెలియజేసిన వార్తనుబట్టి మాకు తెలిసినటువంటిదానినిబట్టి చూస్తే యిది 30 గ్రామాలకో 20 గ్రామాలకో కంటేఎక్కువగా వర్తించేటట్టులేదు అసలుబిల్లే 25 గ్రామాలకు వర్తించడానికి అవకాశంలేదు అనుకునేటప్పుడు మళ్లీయిందులోనే ఒక amendment వుంది అందులో ఖండ్రికలకు hamlet లకు అన్వయించేటట్టుగా దీనినిసవరించారు ఈఖండ్రికలుకూడా యీ hamlet లు కూడా ఇనాంగ్రామంలో ఉంటేతప్ప యివి ప్రత్యేకంగా ఒక రైత్వారీగ్రామంలో hamlet లు గాని ఖండ్రికలుగానివుంటే వర్తించకుండా కేవలం యీనాం గ్రామానికి సంబంధించివుంటేతప్ప అన్వయించదని ఒకసవరణ తీసుకువచ్చారు దీనినిబట్టిచూస్తే అసలు వారు మొట్టమొదట తెలియజేసిన వార్త ప్రకారం 30 గ్రామాలకుకూడా అన్వయిస్తుందా లేదా అనే సందేహంవస్తుంది నాకు అందినట్టి భోగట్టానుబట్టి ఇది 10-15 గ్రామాలకంటే ఎక్కువ వర్తించదనే అనుకుంటున్నాను కనుక ఒకబిల్లు యింతచర్చించి యిన్నిరోజులు మనం దీనిపైన కాలం వ్యయపరచి ఒక 15 గ్రామాలకు మాత్రమే అన్వయించేబిల్లు తయారుచేసే అవసరం ఎందుకువచ్చిందని అడుగుతున్నాను ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో అంతా ప్రత్యేకించి జమీందారీ area లు hamlet లు ఖండ్రికలు చాలావున్నాయి రైత్వారీ గ్రామాలలోకూడా చాలావున్నాయి నెల్లూరుజిల్లాలో సుమారు 400,

50 గ్రామాలవరకు ఖండ్రికలు hamlet లు రైత్వారీకి సంబంధించినట్టి వున్నాయని తెలుస్తున్నది మన ముఖ్యమంత్రిగారి constituency లోనే మాకు తెలిసినంత వరకు - అవి గర్భఖండ్రికలంటారు అలాంటి గర్భఖండ్రికలు 7 8 ఉన్నాయి అవి రైత్వారీగ్రామాలకు సంబంధించి రైత్వారీగ్రామాలలో కలసి ఒకభాగంగా వుంటున్నాయి ఈ బిల్లుప్రకారం యిప్పుడు తీసుకువచ్చిన యీ సవరణ ప్రకారం అవి యీబిల్లుక్రిందికిరావు పోతే కొంతసేపటికి మనం చర్చించబోయే బిలులోకి వస్తాయాఅంటే యీ గర్భఖండ్రికలుగాని రైత్వారీగ్రామాలకు సంబంధించిన జమీందారీ గ్రామాలకు సంబంధించిన hamlets గాని ఖండ్రికలుగాని మరి ఏ రకమైన భూమిగాని యీ bill లో అన్వయించకుండా చేశారు కనుక అక్కడున్నటువంటి రైతులకు యీ bill లో protection యివ్వకపోయినా relief యివ్వకపోయినా కనీసం ఆ బిల్లులో కూడా యివ్వకుండాపోతున్నారు కనుక పెద్దపెద్ద గ్రామాలలో ఖండ్రికలు hamlet లు పెద్దపెద్ద భూఖామందులు అందరూకూడా ఈ రెండు బిల్లులలో సంబంధంలేకుండా వాళ్లకు కావలసినటువంటి పట్టాలు వస్తున్నాయి కనుక ఈబిల్లు కేవలం 15 16 గ్రామాలకుమాత్రమే ఉపయోగపడుతుంది ఇంతగా మనం దీనిపై చర్చ జరిపాము ఇంతగా మనం కష్టపడి కూడా ఆఖరుకు ఈ bill నిరుపయోగం అయిపోతుందని మీకు మనవిచేస్తున్నాను అందుచేత నేను మొన్న suggest చేసినదేమంటే మొట్టమొదట inam village అన్నారు Government తెచ్చినటువంటి amendment తరువాత any hamlet or Khandrika in a non-village అన్నారు Hamlet, ఖండ్రిక ఇదిinam village కి సంబంధించి వుంటేనే తప్ప యీ amendment అన్వయించదు కనుక in any village అంటే గర్భఖండ్రికలు లేదా hamlet లు రైత్వారీ గ్రామాలలో వున్నప్పటికీ దానికి అన్వయించేటట్టు చేస్తే కనీసం ఆ 30 గ్రామాలకైనా యీ బిల్లు వర్తించి complete గా యినాంలు అంతకూ కూడా రైతులకు relief వచ్చేదానికి అవకాశం వుంటుంది కనుక యీ differentiation కూడా unjust అనీ కేవలం అక్రమము అన్యాయమనీ తెలియజేస్తున్నాను Inam village అనేది amend చేస్తూ any village అనేది దీనికి యిక్కడ పెట్టి సవరించి అన్ని ఖండ్రికలు అన్ని యినాంలు అన్ని gift లుగా యిచ్చినటువంటి గ్రామాలకు ఆ రైతులందరికి protection యివ్వవలసినదిగా నేను మీకు సలహా యిస్తున్నాను అంతకంటే ఎక్కువ లేదు ఈ బిల్లు యిదివరకు చెప్పినట్లు 15-16 గ్రామాలకంటే ఎక్కువకు వర్తించే అవకాశమే లేదు మీరు పూర్తిగా యీ బిల్లు అందరికీ ఉపయోగపడేటట్టు చేయాలని మీ ఉద్దేశ్యమైతే వీరందరికీకూడా యినాంలు ఏ

ప్రాంతాలలో ఏ hamlet లు ఎక్కడున్నానరే ప్రత్యేకమైన hamlet లు గాని ప్రత్యేకమైన ఖండ్రికలుగాని రైత్వారీలో వున్న ఖండ్రికలుగాని hamlet లు గాని ఎక్కడున్నా వీటికి అన్వయించేట్టు చేయాలి కనుక యీ బిల్లును యీ విధంగా సవరించి inam villages తీసివారేసి clause (2) లో Section 2 (d) లో మాత్రమే చెబుతున్నాను పై any village అనేదానిని సవరించడంలేదు Sub section (2) లో an inam village అనేద సవరించి any village అనేదిమాత్రం పెట్టాల్సినదిగా కోరుతున్నాను

(At this stage Sri S Ranganatha Mudaliar Temporary Chairman occupied the Chair)

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అధ్యక్షా నేను యీ amendment ఉద్దేశించినదానికి కారణం యిప్పుడు case లు చాలావున్నాయి శ్రీ కళా వెంకట్రావుగారు చెబుతూ ఒక clause వుండనేవుంది కనుక amendment అక్కరలేదన్నారు కాని దాంట్లో కొద్ది తేడా వున్నది

'There is the case where a man ought to be considered a landlord so far as the exploitation is considered, but who cannot be so treated if his living conditions are taken into consideration Here, for instance, a man who used to be a rich or middle peasant for several years before liberation but because of death or the sickness of the member of his family who was engaged in essential labour, he had to rent out all his land or to hire labourers to cultivate his land and as a result his family led a life without engaging any labour It would have been inappropriate to classify such a man as landlord Rather he should be treated according to his former status ' అని వున్నది

కాని యీనాం గ్రామాలను రెండు గాచేసి పూర్వం grant యిచ్చారు మళ్లీ చిన్న portion కు grant యివ్వడం జరిగింది అందువల్ల యిదేకనుక యథాప్రకారంగా రెండోమాటిచ్చినటువంటి grant లెక్కలోకి రాకుండా పోతుంది Inam గ్రామం అన్నప్పుడు యినాంగ్రామం అని ఎప్పుడైతే మనం నిర్వచిస్తామో అది యినాం అనేది Estate Land Abolition Act క్రింద ఏదయితేవుందో అది నిర్వచనం అయినప్పుడే యినాం అవుతుంది గాని లేనప్పుడు లేదు అందువల్ల ఏ scope కోసం దానిని widen చేయాలని ఆలోచించినామో దానికి ఒక చెంపను widen చేయాలని అనుకుంటూ ఒక వంపు దిగవేస్తున్నట్లు వున్నది అందువల్ల Inam village తీసివారేసి village అని తరువాత యినాంకు అనువర్తిస్తున్నది గాని అనుకోబడ్డదిగాని లేక Revenue

Sri Vavilala Gopalakrishnayya] [18th October 1956

లెక్కలలో వున్నదిగాని తరువాత పెట్టినట్లయితే కోర్టుతో యిక్కడి నిర్ణయాలు బాగుంటుంది ప్రతి సందర్భములోనూ కోర్టు నిర్ణయం ఎప్పుడూ యినాందారుకే అనుకూలంగా వస్తుంది గాని రైతాంగానికి అనుకూలంగా వచ్చే అవకాశం శాసనంలో కనవడ్డంలేదు దీంట్లో ఒక explanation కు amendment యిచ్చాను Clause మీద అవి మాట్లాడుతున్నాను కనుక అదికూడా మాట్లాడవలసిన అవసరం వుందనుకుంటూ ఉదాహారణకు యినాందారులు వగైరాలతోపాటు భూమితోటి సంబంధం యివ్వాల్సిన రోజున తెలిపోతుంది అందువల్ల మనం Planning లో ఆలో చిస్తుంటే కొంతభూమి ఉండగలిగిన వాటికి ఉంచే ఏర్పాటు చేస్తామని చెబు తున్నారు అందువల్ల నేను మనవిచేసేది భూమి ఎంతఉండాలి అనేదాంట్లో అభి ప్రాయభేదం వున్నది ప్రభుత్వం ఆలోచిస్తాం అంటే ఆలోచించమనండి నాకు అభ్యంతరం లేదు కాని కొంతయినా భూమి వాళ్లకు ceilings క్రింద వచ్చిన మాదిరిగా యివ్వకపోతే భూసంబంధం తెలిపోతున్నది బహుశః భూమి మొత్తం మీద వారిని తొలగించడం ఉద్దేశ్యంకాదు కనుక యిదివరకున్న విధానంలోకి ఇప్పుడున్న విధానంలోకి కొంత మార్పు వస్తుందని గ్రహించాలి చైనా reforms చూచినప్పుడు కూడా వాళ్లు అన్నారు

ఒక general rule క్రింద కాకుండా ఆమనిషి బీదవాడా వాడికింతకన్నా అవకాశాలు లేవా ? లేనప్పుడే వారికి చూపించాలని మనం specific గా case-law explanation పద్ధతిలో అవలంబించాల్సిన అవసరంవున్నది 4 5 ఎకరాలు standard అంటే చిన్నరైతాంగంకూడాపోయే పరిస్థితివున్నదని నాకుతెలుసును కనుక చిన్నరైతాంగానికికూడా రక్షణవచ్చేటట్లుగా ఆవిధంగా మార్పుచేయండి నాకేమీ అభ్యంతరంలేదు అటు చిన్నరైతాంగానికి రక్షణకావాలి యిటు చిన్న ఇనాందారుపేర వ్యవహారిస్తున్నటువంటి సామాన్యమనిషికికూడా రక్షణకావాలి ఈవిధంగాచేసి కొంత exception యివ్వడం అవసరం అందుకోసం exemption యివ్వాలని కోరుతూ ఈరెండింటినీ ప్రతిపాదిస్తున్నాను.

SRI B SANKARAIAH — అధ్యక్షా మొదట ప్రభుత్వం ఈబిల్లు తీసుకు వచ్చినపుడు రెండువిషయాలు చెప్పారు సెక్షను 3 (2) (d) నిర్వచనంక్రింద కోర్టుల తీర్పులమూలంగా కొన్ని గ్రామాలలోని ఖండ్రికలు మజరాలు రావడం లేదు కాబట్టి రైతులకు ఏఇబ్బందులు లేకుండా చేయడానికి బిల్లును ప్రవేశపెట్టాము అని చెప్పారు ఇదేరీతిగా Objects and reasons పొందుపరిచారు అసెంబ్లీలో ఈబిల్లును ప్రవేశపెట్టినపుడు కూడా ఇదేసంగతి చెప్పారు ఇప్పుడు తిరిగి ఎవరణ ఇచ్చినపుడు అసలుబిల్లును ఏ ఉద్దేశంతో ప్రవేశపెటినారో ఆఉద్దేశం లేకుండా

చేశారు ఈబిల్లులో ఒకటే ముఖ్యమైన విషయం గవర్నమెంటు గ్రామాలకు కూడా అనుబంధించబడిన ఖండ్రికలు మజరాలు ఉండాలా అక్కరలేదా అనేది ఒకటే ముఖ్యమైన విషయం దానిమీద మాట్లాడాలని వెంకట్రావుగారు చెప్పారు వారుచెప్పిన విషయం మరచిపోయారు. గవర్నమెంటు గ్రామాలకు పెట్టాలని అంటున్నారు అని అందువల్ల ఈబిల్లు ప్రవేశపెట్టినారు అని avoid చేయడానికి చూస్తున్నారు Estates Land Act క్రింద whole inam గ్రామాలకు చిన్నచిన్న minor inams గవర్నమెంటు records లో ఉన్నాయి ఇటువంటివి ఇదివరకు estates క్రింద రావడంలేదు ఇటువంటివి cover చేయడానికి - గుడికట్టులో సగం కన్నపైన ఉంటూఉన్న ఈనాముగ్రామాలను estate గా treat చేస్తామని మొదట అన్నారు అనేక గ్రామాలలో 600 1000 ఎకరాలుఉంటే 10 ఎకరాలు మినహాయించి 790 ఎకరాలనో 990 ఎకరాలనో grant గా ఇస్తే ఇతర grants ఉన్నాయికాబట్టి estate కాదని కోర్టులో తీర్పులుచెప్పారు 1945లో advisory ప్రభుత్వంలో యుద్ధకాలంలో రైతులను తొలగించడంవల్ల పంటలు దెబ్బతింటాయి అని minor grants అన్నింటిని estates గానే పరిగణించాలని నిర్ణయించారు కాని అప్పుడుకూడా minor grant, major grant ఇవ్వడానికి ముందుగా ఇచ్చినపుడే estate క్రింద వస్తుందని చెప్పడంవల్ల ఇప్పుడు ఇచ్చిన grants ముందు ఇచ్చినట్లు ఋజువు చేయాలని ఈనాముదారుఅంటే కోర్టులలో రికార్డులు లేకపోవడంవల్ల— 790 ఎకరాల grant కు ముందుగానే 10 ఎకరాల grant ఇచ్చినారని ఋజువు చేయడానికి ఆధారాలు లేనందువల్ల ఈ minor grants అన్నీ estates కాకుండా పోయినవి ఎందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టారు? ఈనాము గ్రామాలుగా ప్రభుత్వం గుర్తించినవాటినన్నింటిని estates గా చేస్తారా చేయరా అనేది ముఖ్య విషయం ఖండ్రికలు, మజరాలు విషయమై తీసుకువచ్చినారు ఖండ్రికలు మజరాలు అనేవి గ్రామానికి అనేది ప్రవేశపెట్టలేదు ఇప్పుడు in any inam village అని amendment తీసుకువచ్చారు ఏ ఖండ్రికలకు మజరాలకు వర్తించాలనే విషయమై ఆలోచిస్తే ఖండ్రికలు మజరాలనేవి పెద్దగ్రామంకన్న చిన్నవి అనేది స్పష్టమైన విషయం రైతులకు occupancy rights ఉండే గ్రామాలలో కోర్టు తీర్పులమూలంగా సెక్షను 3 (2) (d) అమలుచేయడం సాధ్యంకాని సందర్భాలలో అటువంటి గ్రామాలకు సెక్షను 3 (2) (d) అప్లయి అయ్యేట్లు చేయకుండా ఖండ్రికలు మజరాలుకు extend చేస్తున్నాము అని చెప్పడం ఇచ్చిన statement కు పూర్తిగా విరుద్ధమైనది ఆంధ్రదేశంలో estates గా పరిగణించబడుతూ, 1862 నుంచి వచ్చిన rules and regulations ప్రకారం, 1908 Estates Land Act

Sri B Sankaraiah] [18th October 1956

వచ్చినతరువాత, 1936 లో కుడివరం హక్కు ఉన్నదని ఈనాందారు ఋజువు చేసుకున్నప్పుడు ఒక సంవత్సరం శిస్తుఇచ్చుకుంటే కుడివరం హక్కు రైతుకువస్తుందని pass చేసినపుడు 1945 minor inams ను కూడా estate గా పరిగణించవచ్చునని చెప్పినప్పుడు ఇవన్నీ రైతులను భూములను తొలగించకుండా రక్షిస్తూవచ్చాయి ఈనాము గ్రామాలను ఈ బిల్లుక్రిందరాకుండా చేయడం ఏ రైతుకు రక్షణ కల్పించినట్లు అవుతుంది ? 1955 లో కరివెనలో ఈనాము రైతులు సత్యాగ్రహం చేసినపుడు గవర్నరుగారు అక్కడఉండే ఈనాముగ్రామాలలోను ఖండ్రికల లోను మజరాలలోను ఉండే రైతులను తొలగించవద్దు అని ఆర్డినెన్సు జారీచేశారు దానిక్రింద 1957 డిసెంబరు వరకు వారికి రక్షణఉన్నది వారికికూడా ఇదివర్తిస్తుందా అంటే కోర్టులకుపోయి నిర్ణయించుకోవాలి ఈనాం గ్రామాల definition పెంచకుండా ఈవిధంగా తెస్తున్నారు ఇప్పుడు ఖండ్రికలు మజరాలు మాత్రమే తెస్తాము అంటున్నారు అవికూడా ఈనాము గ్రామానికి attach అయి ఉండాలని అన్నారు రైత్వారీగ్రామాలను apply చేయడానికిలేదు అంటున్నారు సెక్షను 3 (2) (d) ని రైత్వారీగ్రామాలకు apply కావాలని ఎవరూ అనడం లేదు

ఈనాము మజరాలు ఉన్నప్పుడు 1862 లో ఎందువల్ల గవర్నమెంటు గ్రామానికి attach చేశారో ఎవరైనా ఇపుడు రికార్డు తెచ్చుపోగలరా? 1862 లో చెంచలరావు కమీషన్‌వారు ఒకరికార్డు సృష్టించారు అప్పుడు గవర్నమెంటు గ్రామాలకు attach చేశారు గవర్నమెంటు గ్రామానికి attach చేశాము కాబట్టి రైతులకు హక్కులేదని ఎక్కడైనా చెప్పారా ? గవర్నమెంటు గ్రామానికి attach చేసినా inam గ్రామానికి attach చేసినా occupancy rights ఉన్నాయా లేవా అనేది main consideration ఈనాము గ్రామానికి attach అయివుంటే అది estate అయివుంటే అది రద్దయివుంటే దానికి వర్తిస్తుందంటే ఎంతమందికి ఉపయోగిస్తుంది ? Named villages లో occupancy rights వుంటే వాళ్ళకు ఇవ్వాలని కోరుతున్నాను ఇదివరకే అమ్ముకుంటూ కొనుక్కుంటూ transfer చేసుకుంటూ క్రయవిక్రయాలతో రైతులు అనుభవిస్తున్న అన్నిగ్రామాలకు వర్తింపు చేయాలని కోరుతున్నాను రైత్వారీభూముల విషయం నేను మాట్లాడడంలేదు ఈనాము గ్రామాలన్నీ ఈ చట్టంక్రిందకు వచ్చేట్లాచేయాలని కోరుతున్నాను Named Villages అయినా ఖండ్రికలు మజరాలు ఈ రెండు విషయాలలోకూడా ప్రభుత్వంవారు ఆలోచించాలని కోరుతున్నాను త్వరత్వరగా pass అయిపోవాలని ఏమిలేదు దీనివల్ల ఆంధ్రదేశంలో ఎటువంటి పరిస్థితులు ఏర్పడుతాయో ఆలోచించాలని కోరుతున్నాను మరల 2,3 నెలలలోనే సవరణ చేయవలసివస్తుంది

18th October 1956]

THE HON SRI K VENKATA RAO — రెండు మాసాలలోనూ మాకే మెజార్టీ ఉంటుంది రెండు ఏండ్లలోనూ మాకే ఉంటుంది ఏమిచేసినా మేమే చేస్తాము మీవల్ల జరగదు

SRI B SANKARIAH — మెజార్టీ మీకే ఉండవచ్చును కాని రైతులు వచ్చి సమిష్టగా అడిగితే వారే మార్చవలసి వస్తుంది ఇందులో పార్టీ రాజకీయాలు అవసరం లేదు రివెన్యూ మంత్రిగారు లేనేలేరు రేపటికైనా వాయిదా వేసి దీర్ఘంగా ఆలోచించి సమగ్రమైన పద్ధతిలో చట్టం తీసుకురావాలని కోరుతున్నాను

SRI E AYYAPU REDDI — అధ్యక్షా ఈ బిల్లును గురించి చర్చించే సందర్భంలో కొన్ని ప్రధాన సూత్రాలను గుర్తుంచుకోవలసి ఉంటుంది ఈనాము అనగా ఏమి? ఈనాము గ్రామము అనగా నేమి? ఈ విషయాలు ముందు గ్రహించి ఏ ఆశయాలకొరకు ఈ బిల్లు ప్రవేశపెట్టినామో మనస్సులో పెట్టుకుంటే కొన్ని చిక్కులు వాటి అంతట అవే విడిపోతాయని అనుకుంటున్నాను ప్రభుత్వానికి దున్నేవానికి మధ్యఉండే మధ్యవర్తులను తీసివేయాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ప్రవేశపెడుతున్నామని ఒప్పుకోక తప్పదు ప్రభుత్వానికి దున్నేవానికి మధ్యఉన్న వాళ్లను ఈనాముదారులు అంటున్నాము పూర్వకాలంనుంచి చరిత్రను చూస్తే జాగీర్దారులు అయితేనేమి భూపతులుఅయితేనేమి మండలాధిపతులు అయితేనేమి ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు కొన్ని గ్రామాలను దానంచేస్తూ పోయారు Inam title deed లో అంటే ఈనాము దాన పత్రంలో జిరాయితీ హక్కు కలిగిన వానికి దానం ఇచ్చారా లేక జిరాయితీ హక్కు ఉంటున్న భూములపై దానం ఇచ్చారా అనే విషయమై కోర్టులలో తీర్పులు వస్తున్నాయి

సాధారణంగా ఈనాం పొందినటువంటివారు జిరాయితీ లేకుండా వున్న వారు— అప్పటికీ ఆ భూమి దానంగా యిచ్చినప్పుడే ఆ భూమిపైన కొందరికి హక్కు వుంటుంది దానం యిచ్చే అధికారికి, భూపతికి గాని మండలాధిపతికిగాని జిరాయితీ హక్కు తొలగించడానికి అతనికీ హక్కు లేనప్పుడు అతని ద్వారా దానం పొందినవానికి జిరాయితీదారులను తొలగించుటకుగాని ఎక్కువ పన్నును వసూలు చేసుకోడానికిగాని హక్కు లేదనే విషయం మనందరకూ తెలుసు ప్రస్తుతం ఈనాందారులలో ఈనాములిచ్చిన వాటికంటే ఎక్కువ అధికారాలు చలాయించడం మొదలుపెట్టారు మొదటినుంచీ మన దేశంలో మన ధర్మశాస్త్ర ప్రకారంగా అయితేనేమి ఇతరశాస్త్రాల ప్రకారం అయితేనేమి భూపతి జిరాయితీ దారుడు ఉన్నారు వాస్తవానికి భూపతి భూపతి కానేకాదు జిరాయితీదారుడే

భూపతి భూమిని దున్నేవానికే భూమిపై హక్కు వుండాలి రాజుకు సర్వాధికారం లేదనే విషయం మనకందరకూ తెలుసు కాని రాజు భూమిదున్నేవానిపైన వసూలు చేసుకోవడానికి కూడా కొన్ని సూత్రాలను నిర్వచించి పండిన పంటలో 6 భాగాలో 8 భాగాలో తీసుకోవాలనే నిర్ణయాన్ననుసరించి శిస్తు వసూలుచేయడము జరిగేది ఇట్టి భూపతుల చేతనో రాజుల చేతనో దానం పొందినవాళ్ళు దున్నేవానిని తన్నేవారై జిరాయితీ హక్కు కూడా సరిగా రాబట్టలేని స్థితిలోకి వచ్చి జిరాయితీ హక్కును కూడా సమంగాతీసుకోడమో వసూలు చేసుకోడంకంటె— రాజు 5 వరహాలు వసూలు చేస్తుండేవారు 50 వరహాలు 500 వరహాలు వసూలు చేసుకొని తమకిచ్చిన అధికారాన్ని దుర్వినియోగ పర్చుకొని వారికి సంక్రమించినఅవస్థకు ఈనాడు రైతులకు ఈనాందారులకూ మధ్యన జరుగుతున్న పోరాటానికి కారణభూతమై జిరాయితీదారునకూ ప్రభుత్వానికీ మధ్యఉన్న మధ్యవర్తులను మనం తీసివేయడమో లేక మధ్యవర్తులకూ ఈనాందారులకూ ఉన్న సంబంధబాంధవ్యాలను control చేయడమో చేయాలని ఉద్దేశ్యం

మధ్యవర్తికీ రైతుకూ జిరాయితీదారునకూ మధ్యవున్న సంబంధబాంధవ్యాలను control చేయాలనీ పండిన పంటలో 4 5 భాగాలు మధ్యవర్తికి ఇవ్వాలనీ ఈ బిల్లులోని ఉద్దేశ్యం అలాంటప్పుడు ఒక్కసారి ఒకప్రక్క గ్రామంలో సగం దానంపొందిన ఆ ప్రక్కగ్రామాలు ఈనాం గ్రామాలుగా ఉండకపోవచ్చును కాని ఈనాందారుని క్రింద ఉండివుండవచ్చును శ్రీ కాశేశ్వరరావుగారు శ్రీ గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన amendments లో 5 ఎకరాలుకంటె తక్కువగావున్న ఈనాందారునకు ఈ Act అనువర్తించకూడదని ఉన్నది అయితే 5 ఎకరాలకు తక్కువగా వున్నవారిక్రింద ఉన్నటువంటి జిరాయితీదారుడు వారి దగ్గరనుంచి ఎంతైనా వసూలు చేసుకోవచ్చు ఆ రైతును పీల్చి పిప్పి చేయవచ్చు అనే అర్థం స్ఫురిస్తోంది 5 ఎకరాలకు తక్కువ వుండేవారిపైన విధవలపైనా మనకు సానుభూతి వుండాలి వాస్తవమే కాని వారిక్రింద వున్నటువంటి జిరాయితీదారుని పరిస్థితినికూడా మనం ఆలోచించవలసిఉంటుంది

ఇప్పుడు ఈనాందారుకు 5 ఎకరాలుమాత్రమే వుండి ఎక్కువలేనిచోట్ల భూమిశిస్తును—ఒక స్త్రీఅయినా విధవఅయినా సానుభూతి చూపించి జిరాయితీదారునకు హక్కు కల్గజేయకపోవడం అన్యాయమే అవుతుంది కాని న్యాయం కాదు తక్కువ భూమిశిస్తు కల్గిన ఈనాందారుకు ఎప్పటికైనా ప్రభుత్వంవారు compensation ద్వారా కల్గించవచ్చును ఏ ఈనాం ఇచ్చినప్పటికీ దానిని రద్దు చేసుకొని తిరిగి స్వీకరించే అధికారం ప్రభుత్వానికి వుంది Compensation

ఇవ్వకుండా కూడా ఈనాముఖను తీసుకోడానికి అధికారం వుంది పూర్వం ఎవరైనా రాజుదగ్గరకుపోయి ఒక శ్లోకం చదివితే 'నీవు ఈ అగ్రహారం తీసుకో అని ఇచ్చివుంటాడు అది కాలక్రమంగా వస్తున్నది ఈ విషయం మనందరకూ తెలుసు పెద్దన్నగారు ఒకపద్యం చదివితే కోకటగ్రామాది అనేక అగ్రహారాలిచ్చారు అయితే అప్పటికి ఆగ్రామాలలో జిరాయితీదారులు లేరనికాని ఆ జిరాయితీదారులను అందరినీ ఒకేసారి తొలగించాలనీ జిరాయితీ హక్కు ఆ భూమి పొందినవారికి వున్నదనీ అనుకోడానికి వీలులేదు అందుకని మధ్యవర్తులను తొలగించడం మధ్యవర్తులకు జిరాయితీ దారులకూ ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలను ఒక సక్రమ మార్గంలో రూపొందించడానికి ఏర్పడిన చట్టంలో ఈనాం గ్రామమని - ఈనాం గ్రామం కాదని వ్యత్యాసం చూపడం సబబుగా న్యాయంగా వుండదనుకొంటున్నాను

అంతేకాకుండా ఈనాములరద్దుచట్టంలో ధర్మసూత్రాలను సరిగా పరిశీలించి చూస్తే క్రిందివిధంగా కనుబడుతోంది

ఒక భూమిపైన జిరాయితీదారుడు వుంటాడు అతనికి పూర్వకాలంనుంచీ జిరాయితీ హక్కు వుంటుంది అతడు పన్ను వసూలుచేసి ప్రభుత్వానికి చెల్లించినా ఈనాందారుకు చెల్లిస్తూ వున్నాడు 'ఈనాడు ఈనాములన్నింటినీ రద్దు చేస్తున్నాము నీకు 10 ఎకరాలలో వున్న జిరాయితీ హక్కు నశించింది ఇకమీదట 7 ఎకరాలలోనే జిరాయితీ హక్కు వుంటుంది 3 ఎకరాలు నాదికాదు పో అని చెబుతున్నాము నాకు 10 ఎకరాలువున్న జిరాయితీ హక్కు తీసివేయడానికి ప్రభుత్వానికి ఏమి అవసరం ? అని ప్రశ్నించవచ్చు అది చట్ట ప్రకారంగా ex-Propriatory Legislation అవుతుంది కాని మరొకటి కానేరదు ఈ విధంగా 3 ఎకరాలలో జిరాయితీ హక్కును తొలగించేస్తున్నాము అతనికి లాభం ఏమీలేదు మధ్యవర్తిని ప్రవేశపెట్టిన పీడను తొలగించి సక్రమంగా ఇంత అని ఖచ్చితంగా నిర్ణయించి శిస్తు రూపంగా ప్రభుత్వానికి చెల్లించాలంటున్నాము అంటే జిరాయితీ హక్కు నశింపుచేసి పైన ప్రవేశపెట్టిన మధ్యవర్తిని అట్లా తొలగించడం అతనికి సహాయం చేసినట్లు అవుతుందా కాదా అనేది కూడా ఆలోచించవలసి వుంటుంది

జిరాయితీదారునకూ ప్రభుత్వానికీ మధ్యన వుండిన మధ్యవర్తులను తొలగించుటకు ఒకటే ప్రధానమైన సూత్రాన్ని అనుసరించి ఆ ఆశను ప్రతిబింబించేలా మాత్రం Act రాలేదని విన్నవిస్తున్నాను

SRI A KALESWARA RAO — అధ్యక్షమహాశయా ! 3 (2) (d) అనేదానికి ఉన్నటువంటి definition కు సమగ్రరూపం యివ్వాలని ఈ బిల్లు యొక్క ప్రధానోద్దేశమని స్పష్టంగా తెలుస్తున్నది 1908 సం॥రంలో ఈనాముకు ఈనాందారుకు మేలివరం హక్కువున్న వారికి మాత్రమే వర్తింపజేశారు దానికి మాత్రమే Abolition Act వర్తించింది 1947 వ సం॥లో శ్రీ కళా వెంకట్రావు గారు రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు Abolition Act తీసుకువచ్చారు ఈనాం గ్రామాలను మాత్రమే abolish చేశారు అపుడు చిన్న చిన్న ఈనాములను మినహాయించాలా ? లేదా అనే విషయంలో నాకుతోచిన అభిప్రాయం చెప్పాను కళా వెంట్రావుగారు నేను చెప్పిన విషయాలను తీసుకొన్నట్లు కనబడుతోంది కొద్ది ఈనాంభూమి ఉన్న వారంతాకూడా ఈనాందారులై పోయారు Estate holders అయిపోయారు Estate holders కు అందరికీ compensation యిచ్చినప్పుడు వారికి ఎక్కువగా ఇవ్వాలని అడుగుట తటస్థబడింది కాని ఇప్పుడు అట్లాకాదు ఈ బిల్లులోని definition లో abolition లేదు 1936 వ సం॥ కి వచ్చే ఈనాములకు abolition లేదు అవి exceptional గా అట్లాగే ఉంటాయి Select Committee report అట్లాగే వుంది ఇప్పుడు కూడా అట్లాగేవుంది ఖండ్రికలు hamlets క్రొత్తవి చేరుస్తున్నారు Hamlets ను estates క్రింద చేస్తున్నారు 1936 సం॥పు Kandrikas and hamlets కొన్ని ఇప్పుడుకూడా estates అవుతున్నాయి అవి 2 3 సార్లు grants యిచ్చినవి 2 తేదీలలో చేసినవి

వాటన్నింటినీ estates చేస్తున్నారు క్రొత్తగా వచ్చిన వాటికికూడా abolition లేదని Select Committee లో వుంది అట్లాగే వారుకూడా పెట్టారు రైతులకున్నూ ఈనాందారులకున్నూ ఇంకొక చిక్కు పెట్టారు Select Committee లో క్రొత్తగా వచ్చినవాటికి abolition లేదన్నారు ప్రభుత్వంవారి బిల్లులోనే confusion వచ్చింది 1936 Act లో abolition లేదు కంద్రికలు hamlets వచ్చినప్పుడు వాటిల్లో జిరాయితీ హక్కులులేకుండా వున్నవాటికి abolition లేదన్నారు ఇదేమిటో అర్థంకావడం లేదు

ఈ విషయంలో అనేక తగాదాలువస్తాయి కోర్టులకు పోతారు చివరకు ఇద్దరు నాశనంఅవుతారు కాబట్టి ఇది ఇద్దరు నాశనమయ్యేటటువంటి బిల్లు అందువల్ల దీనిని ఆపవలసింది మాట్లాడుదామంటే మంత్రిగారు ఒప్పుకోలేదు ఇప్పుడీ బిల్లులో abolition పెట్టడంలేదు Rent reduction మాత్రం చేస్తున్నారు పాత వాటికి abolition, rent reduction ఇదివరకే ఉన్నది ఇప్పుడు దీనిలో క్రొత్త వాటికి మాత్రం rent reduction పెడుతున్నారు ఈబిల్లులో ముఖ్యంగా రెండు

విషయాలు జరుగుతున్నవి ('Definition కు సమగ్రమైనటువంటి రూపం ఇవ్వడం అందులో మళ్ళీ confusion లేకుండా "in a village ' in an inam village') అనే విషయాలు జాగ్రత్తగా చూసుకోవాలి ఈ విషయంలో కోర్టులకు పోయి వ్యాజ్యాలాడుకోకుండా 'in a village in an Inam village అని అనే కంటె general గా Hamlets or Kandrikas which are of the nature of Inams అని అంటే బాగుంటుందని నేను వెంకటరావుగారికి మనవిచేస్తున్నాను

Abolition విషయంలో సమగ్రంగా చేయలేదు దానికి ఇంకోబిల్లు తీసుకురావాలని అన్నారు బహుశా ఆంధ్రప్రదేశ్ వచ్చినతరువాత అప్పుడు ఉండేటటువంటివారు దానిని తీసుకువస్తారు ఇప్పుడు క్రొత్తగా 1936వ సంవత్సంలోని Estates కు definition ను విస్తరింపచేస్తూ ఈనాములను ఒకసారిగా కాకుండా రెండు మూడుసార్లుగా వచ్చినటువంటి వాటిని కంద్రికలను, hamlets ను అన్నిటిని estates లో చేరుస్తున్నారుసంతోషమే అవి అట్లా చేయవలసిందే ఇప్పుడీబిల్లు సమగ్రమైన రూపంలో వచ్చినపుడు చిన్న వాళ్లను మినహాయించండి అని కోరుతున్నాను చిన్నవాళ్లంటే share holders చిన్న ఈనాములుకాదు ఈనాములబిల్లు వేరేవస్తుంది అది రైత్వారీగాచేర్చి పట్టా లిచ్చేటటువంటిది The small share holders of the estates either in inam villages or Khandrigas or hamlets ఇట్టి భూములన్నీ estate లు అవుతున్నాయి అందులో 2½ ఎకరాలు dry land ఒకఎకరం wet land ఉన్నటువంటి చిన్నవాళ్లందరిని మినహాయింపు చేయవలసిందని కోరాను అయితే వాళ్ళను నాశనం చెయ్యమంటారా అని అయ్యపురెడ్డిగారు అన్నారు రైత్వారీ పట్టా దారును చిన్నరైతులను నాశనము చేయకుండా 1956వ సంవత్సరంలో Andhra Tenancy Act ను pass చేశాము దానివల్ల 6 ఏండ్లకు ఒకసారి కౌలుకు ఇస్తాము ఏటా తీసివేయడానికి వీలుఉండదు ఇష్టంవచ్చినట్లు శిస్తు వసూలు చేయడానికి వీలులేదు Fair rents determine అవుతాయి అందువల్ల చిన్నఈనాందార్లను చిన్నరైతులను నాశనంచేయడమంటూ ఉండదు Section (11) లో small share holders ను ఈ Act లోనుంచి మినహాయిస్తే ఈనాందారులకే పట్టాఇవ్వాలని నేను consequential గా amendment నొకదానిని ఇచ్చాను

ఇకముందు తీసుకురాబోయే బిల్లులో ఈనాందార్లకుకూడా పట్టాలు ఇస్తున్నాం Small share holders కూడా inam lands ఉన్నటువంటివాళ్లక్రిందేలెక్క కాబట్టి "These inamdars must get ryotwari pattas and the provisions of

the Andhra Tenancy Act, 1956 should apply to both cases ' అని నా మనవి

చిన్న ఈనాందారులకు protection ఇవ్వడం చాల ముఖ్యము వాళ్లు దాని మీదనే ఆధారపడిఉన్నారు Rent reduction అంతావాళ్లకే తీసుకొచ్చిపెట్టారు Abolition ఇంకా ఎప్పుడో తీసుకువస్తాము ఏదో ఇష్టంవచ్చినట్లుగా nominal, compensation ఇస్తామన్నారు కాని 131 వ section of the constitution మారినందువల్ల market value compensation మొదలైనవేమీ ఇవ్వనక్కరలేదని అన్నారు వాళ్లు కూడా మన sympathy కి అర్హులైనటువంటివారే కనుక protection ఇవ్వవలెనందే వాళ్ల సంఖ్యకూడా పెద్దది అందువల్ల వాళ్లను వాళ్ల క్రింద ఉండేటటువంటి రైతులను Andhra Tenancy Act 1956 క్రిందకుచేర్చి వాళ్లకు రక్షణ కలుగజేశాము అందువల్ల రైతాంగంలో ఎవరుకూడా నాశన మయ్యేస్థితిలోలేరు అట్లాగే చిన్న ఈనాందార్లకువలె share holders ను కూడా రైత్వారీ పట్టాదారులుగా చేయవలెనందని నేను గవర్నమెంటుకు appeal చేస్తున్నాను ఇది శాశ్వతంగాఉండేటటువంటివిషయం అన్నిపార్టీలుకూడా sympathy చేయవలెననటువంటివిషయం అంతేగాని ఏదో బిల్లు పెట్టాము అందులో ఎన్ని తప్పులున్నా తెలివిగా pass చేసుకుపోతాము వ్యాజ్యాలు అవి వస్తే తరువాత చూసుకొందాము అనేటటువంటి callous గా ఉండడం ధర్మంకాదు న్యాయం కాదని నేను మనవిచేస్తున్నాను

Seperation అయినటువంటి స్త్రీలు ఉన్నారు భర్త చావగొడుతూ ఉంటే seperation తీసుకొన్నారు Law ప్రకారం maintenance క్రింద వాళ్లకు కొంత భూమి ఇచ్చారు అది Inam land ఇంకా widows కు daughters కు కొంత భూమి ఇచ్చారు వాళ్లు helpless people గనుక వాళ్లనైన రక్షించడం మనకు న్యాయం అందువల్ల వాళ్లను Inam Estates లో నుంచి మినహాయించవలెనం దనిన్నీ, వాళ్లకు Andhra Tenancy Act ప్రకారము రైత్వారీ పట్టాలివ్వవలెనందని తెలియచేస్తున్నాను

గవర్నమెంటుయొక్క లోపమువల్లనే Municipality లో ఉండేటటువంటి వాళ్లకు కూడా వస్తున్నది ఆ Municipality దానిని మనమంత్రిగారు ఎట్లాగో కొట్టి వేయబోతున్నారు కాబట్టి వాళ్లకు risk ఇచ్చేదానికంటే వాళ్లకు ఉన్న legal chances వదలిపెట్టమంటున్నాము వాళ్లమీద సానుభూతి లేక కాదు ఈ Excep

tions విషయంలో గోపాలకృష్ణయ్యగారు ఒప్పుకొని అందరుకూడా ఒప్పుకోవలెనందని మనవిచేస్తూ దీనిని accept చేయవలెనందని Government కు కూడా appeal చేస్తున్నాను

SRI P NARASIMHAPPA RAO — అధ్యక్షా ఈ బిల్లును గురించి నేను కొంత చెప్పదలచుకొన్నాను ఈ బిల్లును మొట్టమొదట చాలా మంచి ఉద్దేశ్యంతోనే ఒకటిగా తీసుకువచ్చారు కాని ఈ మధ్యకాలంలో దానిని ఒకటిగాచూపిస్తూ రెండు చేశారు మొదట ఒక Select Committee పెట్టారు అది రాష్ట్రమంతటా తిరిగి ఒక రిపోర్టు సమర్పించిన తరువాత ఒకటిగా యుండిన ఈ బిల్లును రెండు చేశారు మళ్లీ ఇంకో బిల్లు పెట్టి దానికి కూడ Select Committee లో పెట్టారు ఒకటిగా ఉండినదాన్ని రెండు చేశారు ఈ విధంగా చేయడానికి కారణం ఏమిటో అర్థంకావడంలేదు రాష్ట్రంలో ఎంతో పెద్ద estates ను తీసుకొన్నారు అటువంటప్పుడు ఈ ఇనాము అగ్రహారాలు ఏమిలెక్క వాటికి కొద్దోగొప్పో ఎందుకు ఇచ్చివేయకూడదు అని అడుగుతున్నాను ఇటువంటి పెద్దపెద్ద whole estates జమీందారీలు ఉన్నాయి వాళ్ళందరుకూడ తీసుకొన్నారు అటువంటప్పుడు ఈ చిన్నచిన్న అగ్రహారాలలో ఉండేవాళ్ళకు ఎందుకు ఇంతవరకు delay చేయాలి వాళ్ళకు ఆ రైతులకు మధ్య తగవులు పెట్టాలనా ఉద్దేశము ? భుక్త బాగు పడ్డాడా అంటే బాగుపడలేదు రైతు బాగుపడ్డాడా అంటే రైతూ బాగుపడలేదు రైతు కోర్టులకు పోను pleader లకు పోను తిరుగుతూనే ఉన్నాడు ఇప్పుడు మళ్లీ అదేరకంగా తీసుకువచ్చారు వాళ్ళకు వీళ్ళకు తెగతెంపులుచేయడానికి ఈ విధంగా తీసుకువచ్చారేమోనని చెప్పడానికి అవకాశము ఏర్పడుతున్నది బిల్లు ఒక మోస్తరుగా తీసుకువచ్చారు Select Committee పెట్టారు అందులో గవర్నమెంటు తరఫున amendments పెట్టారు మళ్లీ అందులో opposition వాళ్ళు కొన్ని amendments తీసుకువచ్చారు మళ్లీ ప్రభుత్వ పార్టీలోనే కాళేశ్వరరావు వగైరాలు ఇంకా కొన్ని amendments తీసుకువచ్చి పెట్టారు అంటే ఈ బిల్లుయొక్క అర్థం ఏమిటి ? ఈ బిల్లు మీరు చేయదలచుకొంటే ఎమాత్రం డబ్బు యివ్వవలసి యుంటుంది ? పోనీ ఒక bond రూపములో వాళ్ళకు ఇవ్వకూడదా ? రైతును భూమి సాగునుంచి ఎందుకు తప్పించాలి ? శాశ్వతంగా ఉంచకూడదా దున్నేవానిదే భూమి అన్నారే ! కనుక భూమిమీద రైతుకు హక్కు ఇచ్చివేసి రేపు వాళ్ళకు ఒక bond రూపంగా ఇచ్చివేయండి ఇంతపెద్ద జమీందారులకు ఇచ్చిన వాళ్ళు చిన్నఅగ్రహారస్తులకు ఇవ్వలేరా అని అడుగుతున్నాను, లేక కలహాన్ని పెంచడానికి ఈవిధంగాచేశారా అని ప్రశ్నిస్తున్నాను ఒకటిగా ఉండినదాన్ని రెండు

చేశారు కాబట్టి ఈ బిల్లును సాంతంగా ఆలోచించవలసిన అవసరమున్నది భూమి మూడువంతులు ఇస్తారనిచెప్పారు మూడువంతులుఇచ్చేటప్పుడు 10 15 ఎకరాలు ఉంటున్న చిన్నవాళ్లమాట ఏమిటి ? వాళ్ళకు మీరు భూమిఇవ్వవద్దు, దేవస్థానం భూములవిషయంలో రైతుకు సాగుహక్కు ఏవిధంగా ఇస్తున్నారో ఈచిన్నరాబడి వాళ్ళకుకూడ మీరు ఎందుకు ఆవిధంగా పెట్టకూడదు ? దేవాదాయభూములు దేవస్థానాలభూములకు ఏప్రకారం అయితే అప్పజెప్పనామో 15 ఎకరాలలోపుగ ఉండేవారికి అప్రకారంగానే భూమిహక్కు రైతుకే మీరు ఇవ్వండి మీరు ఒకవేళ డబ్బులేదంటే డబ్బుఇవ్వనక్కరలేదు అప్రకారంగా హక్కుఇస్తే వాళ్లకు జీవనాధారము కల్పించినవారవుతారని మనవిచేస్తున్నాను ఇక హెచ్చుగాఉండేవారికి డబ్బుయివ్వండని చెప్పమన్నారు భూమిఇస్తాము భూమిఇస్తామని అంటున్నారు కాని అది జరుగదు అది జరగకుండా అది ఇంకా తగాదాలు పెంచడానికే పనికి వస్తుంది రెండవది పదిఎకరాలుదున్నే వాడికిఉంటె అదంతా ఒకేచోటఉండదు నాలుగుచోట్ల ఉంటుంది నాలుగుస్థలాలలోఉంటూవ్యవసాయం చేస్తాడు ఇదికూడ మీరు ముఖ్యంగా ఆలోచించవలసియుంటుంది అందువలన తొందరపడి రేపు ఆంధ్రప్రదేశ్ వచ్చేలోపల ఈబిల్లు pass చేస్తామని తొందరగా చేసేదానికంటె సాంతంగా ఆలోచించుకొని ఇంకొకవిధంగా దీనిని మార్చుకోవలెనని నేను మీకు మనవిచేస్తున్నాను రెండవది మీరు వారికి డబ్బు ఇవ్వనక్కరలేదు bonds మూలంగా ఇవ్వండి పదియేళ్ళకు భుక్తకు ఇస్తున్నామని చెప్పి ఇచ్చివేయండని చెపుతూ నేను విరమిస్తున్నాను

SRI V VISWESWARA RAO —అధ్యక్షా ఇది చాలా simple equation Estate Land Actలో 3 (2) (d) కి మాత్రమే మేము చేస్తున్నామని వెంకట్రావుగారు చెప్పుతున్నారు మేము ఎట్లాగు అయిదు సంవత్సరములవరకు majority లో ఉంటాము, మేము ఈ విధంగానే చేసేది మీ ఇష్టంవచ్చినట్లు చేయండి అన్నట్లుగా చెప్పుతున్నారు కాని నేను మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే ఇది 12 సంవత్సరములనుంచి పరిష్కరింపబడలేకుండా క్రిందా మీద పడుతున్నటువంటి సమస్య దీనికి ఎన్నిసార్లు amendments పెట్టినప్పటికీ వాటికి కోర్టులలో తీర్పులలో ఏవో అభ్యంతరాలు రావడమూ మరల దానిని మార్చడమూ జరుగుతున్నది నేను మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను మీరు 3 (2) (d) ని amend చేయదలచుకున్నారు కాని దానిక్రింద వచ్చే ఇనాములు ఏవో తెలియడంలేదు ఈ విషయం గురించి 12 సంవత్సరముల నుంచి ఒక పెద్ద చరిత్ర ఉన్నది దాని క్రింద వచ్చే ఇనాములేవో ఆ బిల్లులో ఒక

schedule తయారుచేసి పెట్టండి ఫలానా ఇనాము మీరు దీనిక్రిందకు రాదని చెప్పితే అది ఎందుకు రాదో తెలియడంలేదు. కారణం ఏమిటంటే estates ఏవో మనకు తెలుసు estates క్రింద ఉండేటటువంటి ఇనాములు ఏవో మనకు తెలుసు ఏవ కంద్రికలు అగ్రహారాలు రావని మనము అనుకొంటున్నామో వాటినిగురించి చాల సంవత్సరములనుంచి చర్చలు జరుగుతున్నాయి కనుక ఏయే ఇనాములు దీని క్రిందకు వస్తాయో ఆ shedule ఒకటి తయారుచేయవలసి యున్నది ప్రభుత్వ పరిపాలనా యంత్రం ఏడువేల గ్రామాలమీద అజ్మాయిషీ చేస్తున్నప్పుడు కనిసం ఎందుకు ఈవిధంగా చేయకూడదో నాకు అర్థంకావడంలేదు ఎందువల్లనంటే ప్రతి సందర్భంలోను ఎంత legalitic గా తీసుకువచ్చినా రేపు ప్రొద్దున మళ్లీ దీంట్లో సందేహము ఏర్పడి ఇది కంద్రికా శివారా లేకపోతే దీనిని ఎప్పుడు ఎలిచారు అని మరీ ఇంకొక మంత్రిగారు ఒక amendment తీసుకు వస్తారు ఒకప్పుడు ఉంటూ ఈనాడు మళ్లీ జమీందారీ బిల్లు వచ్చి attach చేసినప్పటికి కూడమళ్లీ తగాదాలు వస్తాయని ఇంకొక amendment తీసుకు వస్తారు ఇటువంటి complications అన్నీ లేకుండా ఎందుకు నేను చెప్పినవిధంగా చేయకూడదని మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను

ఇక రెండవది చాలా సందర్భాలలో చర్చకు వచ్చినటువంటిది ఒక విషయమున్నది అది ప్రభుత్వానికి రైతుకు మధ్య ఉన్నటువంటివాడు పోవాలనేది, కేంద్రప్రభుత్వము ప్రకటించినటువంటి మొదటి పంచవర్ష ప్రణాళికలో కనీసం ఈ feudal విధానాన్ని రద్దుచేయాలని ఈ జమీందారీ విధానాన్ని లేకపోతే ఈ ఇనాందారీ విధానాన్ని ఈ ఇజాలు రద్దుచేయడానికి పూనుకొంటున్నామని ఈ విషయంలో కొంతవరకు ముందుకు పోయామని ప్రకటించడముకూడ జరిగింది ఈనాడు ఏదో భూమి సీలింగు అనేదికూడ వస్తున్నది అయినప్పటికి, ఈనాడు జమీందారీ Act ను మాత్రము మేము సవరణ చేస్తాము ఇనాందార్లను మాత్రం మేము మినహాయిస్తున్నాము ఇనాము చట్టాన్నిమాత్రం పూర్తిగా మినహాయిస్తామని చెప్పవలసినటువంటి అవసరం ఏర్పడుతున్నది ఒక ప్రక్కన కేంద్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారంగా ఇనాందారీ విధానాన్ని రద్దుచేస్తున్నామని ప్రభుత్వానికి రైతుకు మధ్య ఉన్నటువంటి ఇంకొకవర్గాన్ని రద్దు చేస్తున్నామని చెబుతూ, ఈనాడు ప్రత్యేకించి జమీందారీవిధానంలో వచ్చేటటువంటి భాగములు మాత్రమే రద్దు చేస్తున్నాము. ఇనాందార్ల విషయంలో మేము ఏమీ మాట్లాడడం లేదు దానికి ఇది apply కాకూడదు అని చెప్పవలసిన అవసర మేమిటో నాకు సరిగా బోధపడడంలేదు ఇంకొకటికూడా మనకు స్పష్టంగా బోధపడుతున్నది.

Sri V Visweswara Rao] [18th October 1956

ఆనాడుకూడ జమీందారీవిధానము రద్దుఅయినప్పుడు తీసుకువచ్చింది 1936 ఇనాములనుంచినేకాదు మొత్తం ఆంధ్రదేశంలో ఇనాముదారు విధానముకూడ ఒకటి ఉన్నది అదికూడ రద్దు చేయవలసిన అవసర మున్నది అది కొన్ని గ్రామాలలో కంట్రెకల రూపములో ఉండినా శివారు రూపములో ఉండినా ఏ రూపములో ఉండినా రద్దుచేయాలని చెప్పడం జరిగింది కాని ఈనాడు దానిని కూడ పూర్తిగా మార్చివేసి దాని విషయంలో రాబోయే ప్రభుత్వం చూచుకొంటుందన్నట్లు చెప్పడం జరిగింది ఇప్పుడు రెండు బిల్లులు తీసుకొని వస్తున్నారు— ఒకటి ఆంధ్ర ఇనాము రద్దుబిల్లు ఇంకొకటి సవరణబిల్లు ఈ రెండు తీసుకువచ్చారు ఈ రెండిటిలోను ఎక్కడైనా ఈ మాట చెప్పడం జరిగిందా అంటె లేదు పైపెచ్చు ఇనాందార్లకు భూములకు పట్టాలు ఇవ్వాలని చెప్పడంకూడ జరుగుతూన్నది అసలు ఇనాందారీ విధానాన్ని రద్దుచేయడానికి పూనుకోకుండా దానిని వాయిదా వేయాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశమా అని ప్రశ్నిస్తున్నాను చిన్న ఇనాందార్లను మినహాయించాలా లేదా వాళ్లకు ఎంత నష్టపరిహారం ఇవ్వాలి వాళ్లవిషయం ఏమిచేయాలి అని ఆ విషయంలో బిల్లు తీసుకువచ్చినప్పుడు దాంట్లో concrete suggestions ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము కాని ఇంతవరకుకూడ ప్రతి సందర్భంలోను ఇనాందారు అని పేరు మాత్రం చెప్పడం జరుగుతున్నది కాని తీరా ఆచరణలోకి వచ్చినపుడు మాత్రం బిల్లులోని చిన్నమార్పులు చేయడంద్వారా జమీందారీ విధానంక్రింద వచ్చేటటువంటి ఇనాందార్ల విషయంమాత్రం తీసుకోవడం జరుగుతున్నదీ గాని మిగిలిన ప్రాంతాలలో అసలు ఈ విషయాన్ని ఆలోచించకుండా వాయిదావేయడం జరుగుతూ ఉన్నది దానికీ దీనికీ ముడిపెట్టి ఆలోచనచేయడం సరియైనది కాదు ఈనాడు ఏ గ్రామంలోకూడ అది రైత్వారీగాని జమీందారీగాని లేకపోతే ఇనాం village గాని అక్కడ ఉన్నటువంటి ఇనాందార్ల విషయం ఆలోచించితే అది దీని purview లోకి తీసుకురావలసినటువంటి అవసరమున్నది చిన్న ఇనాందార్లకు ఏవిధంగా రక్షణ కలుగజేయాలి వారికి ఏవిధంగా వసతి చూపించాలి అనేది మనము స్పష్టంగా ఆలోచించవలసి యున్నది ఆవిధంగా చేసినప్పుడు, కేంద్ర ప్రభుత్వము పంచవర్ష ప్రణాళికలో చెప్పినవిధంగా ఈ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పడం న్యాయంగా ఉంటుంది ఆలా చేయకపోతే కేవలం ఇది కాగితాల మీద ఉండిపోతుంది చెప్పినదానికి ఆచరణకు పరస్పర విరుద్ధంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి విన్నవిస్తున్నాను ఈ బిల్లు సమగ్రంగాలేదని, ఈ బిల్లు ఈ

నిర్వచనచేస్తూరావాలని ఆవిధంగా చేయకపోతే చాలా నష్టం కలుగజేస్తుందని మనవిచేస్తున్నాను రెండవది దీనికొక schedule కూడ పెట్టవలెనందని కోరుతున్నాను ఎన్ని ఇనాములకు ఈ బిల్లు వర్తిస్తుందో తెలియజేయవలసియుంటుంది ఈవిషయం గతసారికూడ చెప్పాను కృష్ణాజిల్లాలో నేను దీనిని పరిశీలించిచూస్తే రెండు మూడు గ్రామాలకు మాత్రం దీనిక్రిందికి వస్తాయని నాకు అర్థం అయింది మిగిలిన గ్రామాలు దీనిక్రిందికి రావు అని చెప్పవలసిన అవసరమేమిటి ? కృష్ణాజిల్లాలో ఈనాడు అనేక గ్రామాలలో రైతులను తొలగించడం జరుగుతున్నది ఇందాక మంత్రిగారు ఒక విషయం చెప్పారు దిగువపల్లి గ్రామంలో తెలగాల కంద్రిక అని స్పష్టంగా ఒక ఊరు ఉన్నది అక్కడ నాలుగు అయిదు వందల ఎకరాల పొలము ఉన్నది ఆ గ్రామంలో ఇనాందార్లు కౌలుదార్లను తొలగిస్తున్నారు 30 40 సంవత్సరములనుంచి కౌలుదార్లు ఆ భూములలో ఉన్నారు దాన్నిగురించి కోర్టుకు వెళ్లితే మీకేమి right ఉన్నదని అంటున్నారు సాగు లెక్కలన్నీకూడ ఇప్పటివరకు ఇనాందారు చేతుల్లోనే ఉంటున్నాయి కాని వారికి ఎప్పుడో 1945 46 47 సంవత్సరంలో మాత్రమే వాళ్లు సాగుచేసినట్లు ఆధారాలు, అంతవరకే ఉన్నాయి అయినప్పటికీ ఇనాందార్లు ఈవిధంగా వాళ్లను తొలగిస్తున్నారు వారికి రక్షణ ఇచ్చేటటువంటి విధానము మన ప్రభుత్వం తీసుకోవడంలేదు ఇది సరియైనదికాదు అందువల్ల దీని purview లోకి ఇతర ఇనాములనుకూడ తీసుకురావలెనందని మంత్రిగారికి విన్నవిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

SRI N VENKAIAH — అధ్యక్షా మన ఆంధ్రదేశములో యీనాందారీ విధానము చాలా విషాదకరమైనపరిస్థితులు కలుగజేస్తున్నది ఈ యీనాము గ్రామాలు మూడురకాలుగ ఉన్నవి అవి ఏమిటంటే జమీందారీ గ్రామాలు రైతువారీ గ్రామాలు ఈనాముదారీ గ్రామాలు ఈ విషయము అందరికీ తెలిసిన విషయమే రైతువారీ గ్రామాలలో ఉన్న రైతులు జిరాయితీ హక్కులు పొందియున్నారు జమీందారీ గ్రామాలలోని రైతులు కూడ జిరాయితీ హక్కులు పొందారు కాని ఈనాముదారీ గ్రామాలలోని రైతులు జిరాయితీ హక్కులు పొందలేకపోయారు 1936 వ సంవత్సరములో బొబ్బిలి రాజాగారు అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక చట్టము తెచ్చి ప్యాసు చేయించారు ఆ చట్టము ద్వారా Inamdar villages లో ఉన్న రైతులు కూడ జిరాయితీహక్కులు పొందటానికి అవకాశము కలిగింది అయితే ఆ చట్టములో ఉన్న సందిగ్ధ పదముల ననుసరించి కోర్టులలో అనేక రకముల తీర్పులు రావడము సంభవించింది అందులో

ఒకటి పూర్తి యీనాము గ్రామము అన్న పదమునకు minor inams గాని చాకిరీ యీనాములు గాని భటవృత్తి యీనాములు గాని ఆ గ్రామాలలో ఉంటే అవి పూర్తి యీనాములు కావు అని తీర్పులు యిచ్చారు దానిని సవరించ టానికి ప్రభుత్వము ఒక సవరణ చట్టము తెచ్చింది అప్పుడు ఆ సందిగ్ధము తొలగి పోయింది ఇక పోతే రెండవది ఈనాములు రెండుసార్లుగాను ఉంటే అది యీనామ గ్రామము కాదు అని మరల తీర్పు వచ్చింది అలాగే ఇద్దరు ముగ్గురికి యీనాములు ఒకే గ్రామములో ఉంటే అదికూడ పూర్తి యీనాము గ్రామం కాదు అని తీర్పు వచ్చింది ఈ రెండున్నూ ఆధారముగా తీసుకొని కొన్ని వేల గ్రామాలలో తగాదాలు ప్రారంభమై చివరకు ఈనాందార్లు రైతులు కోర్టుల చుట్టూ తిరగడము కూడ జరుగుతున్నది ఇరువురు కూడ నష్టమునకు కష్టమునకు లోనై పోతున్నారు ప్రభుత్వము మొదట తెచ్చిన బిల్లు వల్ల యీ తగాదాలు చాలా వరకు అంతమైపోతాయని ఆశించాము కాని ఆ బిల్లును సెలెక్టుకమిటీవారి ఎదు టకు పోయినందున వారేదో మార్పు చేశారు ఆ మార్పువల్ల యింకొక బిల్లును తీసుకురావడము జరిగింది ఈనాందార్లు రైతులు కోర్టుల కెక్కినందున అక్కడ యిరువురికి ఎక్కువగా ఖర్చులు అయి చివరకు విపరీత పరిస్థితులలోనికి రావటము నకు అవకాశము కలిగింది కాబట్టి ఈలాంటి పరిస్థితులు ఉభయులకు లేకుండా తొలగించటానికి ప్రభుత్వము ప్రయత్నించాలి ఇప్పటికైనా యీ బిల్లులో సంధి గ్ధాంశములు లేకుండా చక్కగా ఆ 1936 లో తేబడిన యాక్టు క్రిందనైనా పూర్తి యీనాము గ్రామము యిది అనిగాని రెండుమూడుసార్లు యిచ్చిన యీనాములు ఒక గ్రామములో ఉన్నా, అవికూడ పూర్తి యీనాముగ్రామము క్రిందకు వచ్చేటట్లు సరియైన సవరణ ఆనాడైనా తెస్తారని ఆశించాము కాని యింతవరకు ఆ విధమైన యిబ్బందులు లేకుండా తొలగలేదు కాబట్టి అలాంటి యిబ్బందులు యీ బిల్లువల్లనైనా రాకుండాపోవటానికి, కోర్టు తీర్పులు మనకు అనుకూలముగా వచ్చేటట్లు మంత్రిగారు తన యొక్క మేధాశక్తిని ఉపయోగించి తెచ్చారని అనుకుంటున్నాను ఆ విధముగా సరియైన సవరణ యిప్పటివరకూ ఎందుకు తీసుకునిరాలేదో తెలియలేదు ప్రస్తుతముతెచ్చిన బిల్లు సరియైనదని తోచకపోతే మరొకసారి అయినా ఆలోచించి ఒక సమగ్రమైనసవరణతో బిల్లు తెస్తారనిఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను

SRI RAJA V V KRISHNAMRAJA BAHDUR — అధ్యక్షా ఈ నాడు ప్రభుత్వముతెచ్చిన బిల్లువిషయములో యింతవరకు కమ్యూనిస్టుపార్టీ సభ్యు లైతేనేమి యితరపార్టీలవారైతేనేమి చాలామంది చర్చించారు నేనుకూడ ఈ

18th October 1956] [Sri Raja V V Krishnamraja Bahdur

బిల్లునుగురించి ఒకటి రెండువిషయములు మనవిచేయదలచుకున్నాను మొదట సారిగా యీబిల్లు ఏరూపములో తేబడింది యీనాడు ఏవిధానమునుగురించి చర్చించుచున్నాము అనేది దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను ఎందుకంటే ఈయీనాములు ఏనాడో ఎవరో రాజులకాలములో యివ్వబడినవి అప్పటినుంచి యిప్పటివరకు ఈ యీనాములు ఎవరిచేతులలో ఉంటున్నప్పటికిని వాటియొక్క ఆదాయమును అనుభవిస్తూ వస్తున్నారు అవి మొట్టమొదట యీనాము అనే పేరుతో యివ్వబడినవి తరతరాలుగా అనుభవిస్తూవస్తున్నారు ఇందులో యీనాము గ్రామములని ఖండ్రికలని సవార్లని ఈవిధముగా ఉంటున్నవి ఈ యీనాములు కూడా అనే రకాలుగా ఉద్దేశించబడి యివ్వబడినవి ఈ యీనాములవిషయములో Act XXVII of 1802 ప్రకారము Civil Courts కే Jurisdiction పెట్టబడింది సివిల్ కోర్టులకు ఎప్పుడైతే ఒకసారి ఈ యీనాములగురించి తగాదాల పరిష్కార మునకుపోయి వచ్చిందో వాటికి full ownership ఉంటుందని ఆనాడే చెప్పారు 1802 సం॥లో 25 వ Regulation ప్రకారం ఒక నిర్వచన చేశారు అందులో చెప్పిందేమిటంటే ఈ ఇనాములకు ఏవిధంగాచూచినాగూడా Full ownership along with the Jamindars కు ఇనాం రైతులకు ఇవ్వగూడదని ఈరోజున మరల వాటిని తీసుకొనివచ్చి జమీందార్లతోటి అన్ని ఈనాములు అన్నిఖండ్రికలు ఇంకా రైతువారి ఇనాములు ఇతర ఇనాములు అన్నీ కలుపాలని మన కమ్యూనిస్టుపార్టీ వారు ఆవేశాలతో మాట్లాడుతూవుంటే అదిమాత్రము Estates Abolition Act లోని 3 (2) (d) యొక్క Fundamental Principle కు వ్యతిరిక్తమని గుర్తించాలని మనవిచేస్తున్నాను అలాంటప్పుడు మనము యీబిల్లును ఎవరికొరకు తీసుకునివస్తున్నామనేదికూడా ఆలోచించాలి చిన్నచిన్న inamdars ఉన్నప్పుడు లక్షలకొలది కుటుంబాలు ఈ యీనాములమీద ఆధారపడినవారిని యీనాడు landless poor గా చేస్తూంటే అదికూడ దృష్టిలోపెట్టుకుని యీబిల్లుమీద చర్చ సాగించాలని మాత్రము కోరుతున్నాను ఈనాటి పరిస్థితులనుబట్టి ప్రభుత్వము landless poor కు భూములు యివ్వాలని అనుకుంటూంటే యిప్పుడు కమ్యూనిస్టు పార్టీవారు చెప్పేవిచూస్తే ఏనాటినుంచో అనుభవిస్తూవున్న ఈ యీనాందార్లుగా ఉన్నటువంటి కుటుంబాలను ఈనాడు landless poor గా మార్చాలని ఉపన్యాసాలు చేయడము యిది ఎంతవినాశకరమైన విషయమో ఈ యీనాము సమస్యమీద మాట్లాడేవారిని గుర్తించాలని పదేపదే మనవిచేస్తున్నాను అంతేకాకుండా ఈబిల్లును గురించి చర్చించే విషయములో ఏపగ్రామాలనైనాసరే ఏ రైతువారీ గ్రామాల లోనైనాసరే, యీ ఖండ్రికలుకూడ చేర్చాలి అని అంటే అసలు ఈబిల్లే పోతుందని

మాత్రము నేను హెచ్చరిస్తున్నాను ఏదో ఆవేశముతో యీబిల్లు చర్చలలో పాల్గొని ఈనాందార్లువుండనేకూడదు ఉండేవారినితీసివేయాలనిఅంటే నాఅభిప్రాయంకూడ కొంతవరకు వెల్లడించవలసి వున్నాను ఈ యీనాందార్లుకూడా Citizens of the State అనేది మాత్రము గుర్తించాలని అంటున్నాను వారికికూడ మనతో బాటు provision చూపించాలి Constitution లోని 31వ నిబంధన ప్రకారము ఎవరి property అయినా ప్రభుత్వము తీసుకుంటే దానికి compensation యివ్వాలి అని అన్నప్పుడు యిప్పుడు యీ బిల్లుప్రకారము వీరికియిచ్చే compensation ఏమీలేదే పోనీ కొంతవంతు అయినా యిద్దామనిఅంటే అదికూడ వల్లకాదని అంటున్నారు బిల్లు పెట్టుతున్నప్పుడు రైతులనుగాని Inamdars ను గాని కోర్టుల పాలు చేయవద్దని కోర్టులకు వెళ్ళే అవకాశముఉంటే అది ఉభయ పార్టీలకు లాభము లేదని అంటున్నాను అందువల్ల ఈ యీనాముల విషయములో సాకల్యంగా చర్చించటానికి ఒక Comprehensive Bill ను తేవడం మంచిదేమో అనికూడ ఆలోచించి తిరిగి యీ వ్యవహారము కోర్టులకు పోయే మాదిరికాకుండా బిల్లును తెస్తే మంచిదేమో ఆలోచించాలని అంటున్నాను ఎటుచూచినా చివరకి రైతే నష్టపడుతాడు కోర్టులకు పోయినా అతడే నష్టపడతాడు ఈ విషయములో ఆవేశములతో తమతమ అభిప్రాయములను వెల్లడించితే ప్రయోజనము లేదు

మరొక విషయమును గురించి చెప్పదలచాను ఇప్పుడు మనము ఏఏ ఈనాములనుగురించి మాట్లాడుతున్నామో ఆ యీనాములమీద assessment వేశాము రెండవది పట్టాలు యివ్వటానికి రెండవబిల్లు ప్రభుత్వము సిద్ధముచేసింది Same Village, Khandriga hamlet అని మాట్లాడుతూ Any village' khandriga or hamlet అనేవిధముగా మాట్లాడితే అందులోచాలా complications వస్తాయి కాబట్టి దానివల్ల ఏవిధంగానూ లాభములేదు మంత్రిగారు యీ విషయములో సాంకేతముగా ఆలోచించి జవాబుచెప్పాలని అంటున్నాను ఇదిగాక మన Composite Madras State లో ఉండగా Estates Abolition Bill తీసుకొనివచ్చినప్పుడు ఆ బిల్లులోనుంచి ఈ యీనాములను తప్పించేటప్పుడు ఏమిచెప్పారంటే అందులో చేర్చటానికి సరైన charges లేవు అని కళా వెంకట్రావుగారు అన్నారు వారు ఆనాడు ఎందువల్లచెప్పారో మనకు తెలియడములేదు కాబట్టి నేను మరొకసారి మనవిచేసేది ఏమిటంటే యీనాములనుగురించి సాంకేతముగా చర్చించటానికి ప్రస్తుతము యీ బిల్లుకు తగినంత వ్యవధి యిస్తూ వేరే సమగ్రమైన బిల్లును తీసుకుని రావలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను —

(At this stage Mr Speaker resumed the Chair)

THE MADRAS ESTATES LAND (ANDHRA AMENDMENT) BILL 1955 (L A BILL No 27 OF 1955) AS REPORTED BY THE SELECT COMMITTEE

18th October 1956]

SRI M SATYANARAYANA RAJU — అధ్యక్షా మా శ్రీకాకుళం జిల్లాలో hamlets, khandrigas ఏవీలేవు Inam villages మాత్రము ఉన్నవికాని ఒక్క విషయముమాత్రము మనవిచేయదలచుకున్నాను మనము అతిత్వరలోనే హైదరాబాదుకు వెళ్లబోతున్న సమయములో యీ బిల్లును తెచ్చి rush చేయడము ఎందుకో అర్థముకాలేదు ఇప్పటికే యెన్నోసార్లు యీనాములనుగురించి బిల్లులు తెచ్చారు కాని రైతులు యీనాందార్లు ఉభయులుకూడా తగాదాలుపడి కోర్టులకు వెళ్లడమువల్ల వాళ్లందరికి ఎక్కువగా ఖర్చులు అవుతున్నవని యింతవరకు కూడా ఆ తగవులు పరిష్కారముకాకుండా వున్నవని ప్రభుత్వానికి మంత్రిగారికి తెలుసును పోనీ యీ బిల్లుద్వారానైనా వారితగవులు పరిష్కారమవుతాయా అని ఆలోచిస్తే అదిగూడ అయ్యేటట్లులేదు ఈమధ్యనే రెండుమూడు సంవత్సరములక్రిందట ఒక యీనాందారు రైతులు యిద్దరు తగాదాలుపడి కోర్టులకు వెళ్లారు చివరికి Inamdar గెలిచాడు

Mr SPEAKER — కోర్టులలో ఉన్న కేసులనుగురించి యిక్కడమాట్లాడకూడదండి అది subjudice అని అంటారు అలాంటివి యిక్కడ చర్చిస్తే ప్రభుత్వానికిఉండే ప్రయోజనము పోతుంది

SRI M SATYANARAYANA RAJU — రైటేనండి అధ్యక్షా నేను ఎందుకు చెబుతున్నానంటే యీలాంటి బిల్లులను ప్రభుత్వము ప్రచురించడమువల్ల యిక్కడ సభకు తీసుకునివచ్చి ఏదోరకంగా ప్యాసు చేయడమువల్ల రైతులకు యీనాందార్లకు మధ్య హక్కులనుగురించి తగాదాలుపడి కోర్టుకు వెళ్ళడమువల్ల ఖర్చులకు తట్టుకోలేక నానా యిబ్బందులు పడుతున్నారు ఈవిధంగా ఆకుటుంబాలు ఉభయులవైపునా అప్పులపాలై నాశనముఅవుతున్నారు అందువల్ల యిది చాలా దీర్ఘంగా ఆలోచించవలసిన సమస్య ఈనాటి బిల్లు కాకుండా వేరే బిల్లును తేవటానికి ఉభయులు మనుష్యులే కాబట్టి రైతులకు ప్రభుత్వము ఏవిధంగా వాళ్ళకు తొలగింపు లేకుండా రక్షణ కలిగిస్తున్నదో అదేవిధంగా యీనాందార్లకు కూడ రక్షణకలిగించాలని కోరుతున్నాను ఈ బిల్లును ప్రస్తుతమునకు వాయిదా వేస్తూ వేరే సమగ్రమైన బిల్లును తీసుకుని రావలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను

SRI G YELLAMANDA REDDI — అధ్యక్షా నేను యీ బిల్లు విషయములో చాలా సంగతులు చెప్పవలసినవి యున్నవి అందులో ముఖ్యంగా మంత్రిగారు చెబుతూ యీబిల్లుకాక యింకొకటికూడ ఉన్నదని అన్నారు ఇవి

వేరువేరుగా తెచ్చేబదులు యీ రెండూకూడా కలిపి ఒకే బిల్లుగా తెచ్చి ప్రతిపాదించినట్లయితే అందులోని విషయాలుకూడ చూచుకుని మొత్తముఅంతా అర్థము చేసుకోగలిగేవారమే ఈ సంగతి యింకా చాలామంది చెప్పారు ఈ బిల్లువల్ల ఒక ఉదాహరణ చెప్పవలసివస్తున్నది మా నెల్లూరుజిల్లాలో చెన్నూరు అనే గ్రామము ఉన్నది ఆ గ్రామముయొక్క గుడికట్టు 6 500 ఎకరాలు ఇంత భూమి ఉంటే అందులో పది ఎకరాలుమాత్రము ఒక చిన్న మైనరుయీనాందారుకు చెందియున్నది అందువల్ల ఆ గ్రామము విషయము యీ బిల్లుక్రిందకు రాకుండా పోయే పరిస్థితి ఏర్పడుతున్నది ఆ భూమిని ఎంతో కాలమునుంచి రైతులు సాగుచేస్తున్నారు ఒక్క పది ఎకరాలుమాత్రము అందులోది వేరె మైనరుగా ఉన్నందువల్ల యీ బిల్లువల్ల ఆ గ్రామము Inam Estate గా నిర్వచించక పోవడము దానివల్ల అక్కడ సాగ చేసే రైతాంగానికి తీరని నష్టం వాటిల్లపోతున్నది ఇదే విధముగా తల్లాయిపాలెం అనేది మరొక గ్రామము ఉన్నది దానికి 300 ల ఎకరాలు ఉంటే అందులోది పది ఎకరాలు మాత్రం ఒక చిన్న ఈనాందారుది ఆ గ్రామములో యిద్దరికి ఉండడమువల్ల వీరి యిద్దరికి ⅔ వంతులు ఒకరికి ⅓ వంతు యింకొకరికి రానున్నది (Interruption by the Hon Sri K Venkata Rao)

SRI G YELLAMANDA REDDI — అవి రెండూ ఒక్కరికేనండి దీనిమీద legal opinion కూడ తేవడము అయింది మా జిల్లా కంతటికి బాగా పేరుబడ్డ పెద్ద లాయరు యీ బిల్లు ప్రకటించిన తరువాత వారు ఆ opinion యిచ్చారు కాని రావు అని మంత్రిగారు చెబుతున్నారు 'రావు అని మంత్రిగారు హామీ యిస్తే పరవాలేదు మంత్రిగారు యిక్కడ మంత్రివర్గములోకూర్చుని ఎంతైనా రావు అని చెబుతున్నారు అక్కడ వారు వస్తాయని అంటున్నారు వస్తే మంచిదే రావు అని అంటే చాలా యిబ్బంది వస్తుంది సోమవరపుపాడు గాని, లేకపోతే కాలంభొట్లవారి ఖండ్రిక గాని అనంతభొట్లవారి ఖండ్రిక గాని యివి అన్నింటిలో కూడ రెండువందలు అయిదువందల ఎకరాల వరకూ ఉన్నవి ఈ బిల్లు యిప్పుడు ప్యాసుచేస్తే కొన్నింటి విషయములో రైతులకు పట్టాలు రాకుండా యీనాందార్లకే పట్టాలు వచ్చే ప్రమాదం వస్తున్నది వెంకట్రావుగారు యీ బిల్లు విషయములో ఎంతో చెబుతున్నారు కాని యిప్పుడు దీనిని ప్యాసు చేయడము ఏమంత సమంజసముగా లేదు ఈ బిల్లువల్ల చాలామట్టుకు రైతులకే ఎక్కువ నష్టం కలుగుతున్నది కాబట్టి యీ బిల్లును యింత తొందరగా ప్యాసు చేయకుండా యీనాముల విషయములో అన్ని విషయాలు తెలిసిన వారి అభిప్రా

యాయి తీసుకోటానికి సమావేశపరచి public opinion సేకరించటానికి ప్రయత్నించాలని అంటున్నాను

ఇందులో ఒక చిన్న సవరణ కూడా ఇచ్చినాను Any kandrika or hamlet which was given in Inam in which the tenants are having occupancy rights అని కనీసం దీనిని ప్రభుత్వంవారు గమనిస్తారని మనవిచేస్తున్నాను ఎందువల్లనంటే రైతులు చాలాకాలం నుంచి occupancy rights అనుభవిస్తున్నారు వారికి జిరాయితీ హక్కు కలుగ చెయ్యవలెను ఈనాడు బిల్లు ప్యాసు చేస్తే చాలా చిక్కులు రావచ్చును అనేక సంవత్సరాలనుంచి జిరాయితీ హక్కులు గలవారికి భూమి ½ తగ్గిపోవడము జరుగు తుంది అందువల్ల నిదానించి విచారించి సరైన నిర్ణయానికి రావలెను నేను పూర్తి జడ్జిమెంటు ప్రైముతేక చెప్పవడంలేదు ప్రభుత్వంవారు దానిని పరిశీలించి ఈ amendment pass చేసే ముందు అది ఏ విధముగా రైతులకు నష్టం కలుగ చేస్తుందో enquiry చేయవలెనని కోరుచున్నాను ఒక్క కమ్యూనిస్టుపార్టీయేకాదు మీ కాంగ్రెసు సభ్యులు కూడా ఈ విషయమై చెప్పినారుకాబట్టి జాగ్రత్తగా ఆలోచించవలెనని కోరుచున్నాను

SRI PILLALAMARRI VENKATESWARLU —అధ్యక్షా మనము చాలా ముఖ్యమైనట్టి శాసనము ఈనాడు చర్చించి కొన్ని లక్షలు కాకపోయినా వేలమంది రైతులయొక్క పరిస్థితులను అవస్థలను హక్కులను తారుమారు చేసే పరిస్థితులను తీసుకొని రాబోతున్నాము దానితోపాటు చర్చించబోయే బిల్లును కూడా దృష్టిలో పెట్టుకొనవలసిన అవసరం ఉన్నది అసలు ఇనాముల చరిత్రగురించి మన రాష్ట్రములో చాలా సంవత్సరాలనుంచి చర్చిస్తున్నాము ఇది తీవ్రభేదాభిప్రాయాలకు లోనైన బిల్లు 1908 లోనే అట్టు frame చేసినప్పుడు వీటిని కూడా Estates గా పరిగణించాలని Bill move చెయ్యడము అప్పుడు పెద్ద పెద్ద భూస్వాముల ఒత్తిడివల్ల Part Inams ను వదిలివెయ్యడము జరిగింది 1908లో బిల్లు ప్యాసు అయిఉంటే ఈనాడు వెంకటరావుగారు భూములకుపట్టా ఇచ్చే అవకాశము అనేదిలేదు గాని అది ఆనాడు జరుగక పోవడంవల్ల ఈ అవకాశం వచ్చింది ఈనాములు పుట్టినప్పటినుంచికూడా రైతులకు కొన్నిహక్కులుఉన్నవి వాటికి మనము భంగముకలుగచేస్తున్నాము చిన్న చిన్న ఈనాందార్లుఉన్నారని కాశేశ్వరరావుగారు అన్నారు చిన్న చిన్న రైతులు అట్లాగేఉన్నారుకదా వారికి కొన్ని హక్కులుఉన్నవి ఒకరిహక్కులను తీసుకొని ఇంకొకరికిఇస్తే ఎవరూహర్షించరు దానిని అభివృద్ధికరమైన మార్పుగా ఎవరూ ఆమోదించరు చిన్నచిన్న ఇనాం

దార్లకు ఏవిధముగా rehabilitation చెయ్యవలెను ఏవిధముగా compensation ఇవ్వవలెను అనే విషయములో కాళేశ్వరరావుగారికిఉన్న సానుభూతి మాకుకూడా ఉన్నది రైతులు చాలారోజులనుండి అనుభవిస్తున్నారు అలాంటిది ఈనాడు Part Inams అని వారిని వెళ్ళగొట్టి యితరులకు యివ్వడము ఏమిన్యాయము ? అందువల్ల ఈరోజున ప్రధానముగా Part Inams ను తొలగించవలెను కొంతమంది రైతులకు నష్టము కలుగచేసి లేనిహక్కులను ఇనాందార్లకు కలుగచేస్తున్నాము 1936 లో వెంకటరావుగారు బిల్లుతీసుకొనిరావడము జాయింటు సెలక్టుకమిటీలో దానిని వదలివెయ్యడము జరిగింది కోర్టులలో తీర్పులవల్ల రైతుల position తారుమారుకావడం జరిగింది క్రిందటిసారి ప్రభుత్వం పడిపోయినతరువాత మళ్లీ President s Act ఒకటి వచ్చింది ఆనాడు రాష్ట్ర కాంగ్రెసు కమిటీకూడా సమగ్రమైన ఒకచట్టము తీసుకువస్తామన్నారు దానిని అనుసరించే ఈప్రభుత్వము ఈబిల్లు తీసుకువచ్చిందంటున్నారు గాని ఈనాటిబిల్లుకు దానికి వ్యత్యాసముఉంది దానిని అక్టోబరు 22 న ప్రకటించారు దానిమీద సెలక్టుకమిటీవేశారు అనేకమంది సాక్ష్యం విన్నాము రైతులు ఇనాందార్లు చెప్పుకొన్నది విన్నాము అనేకచోట్ల తిరిగి అభిప్రాయములు సేకరించి ఒక రిపోర్టు తయారుచేసినారు గాని ఈనాడు ప్రభుత్వం మళ్లీ భిన్నముగా అమెండుమెంటు తీసుకువచ్చింది తీవ్రమైన మార్పులకు గురికావడము జరుగుతూఉంది అందువల్ల ఈ అమెండుమెంటును మేము ఆమోదించలేకుండా ఉన్నాము

ముఖ్యంగా అక్టోబర్ 22-న మనము pass చేసిన బిల్లులో వున్న ఉద్దేశాలు చూచుకొనేటట్లయితే Courts తీర్పువల్ల ఇనామ్సుగా రాకుండా పోయినటువంటివి marginal inams ఇక్కడ ఒకముక్క అక్కడ ఒకముక్క మిగిలి వుండడంచేత నైతేనేమి ఏకారణాలవల్లనైతే యీరోజు Estates క్రింద రాకుండా పోయినాయో వాటినన్నిటినీ కూడా తప్పకుండా తీసుకురావాలనే ఉద్దేశముచేత మేము యీ బిల్లును ప్రకటిస్తున్నామని చెప్పారు అదీ సరిపోదు ఇంకా దానినిముందుకు తీసుకు పోదామనే ఉద్దేశముతో Select Committee కి ఒప్పుకొన్నామేకాని యీరకమైనటువంటి బిల్లు వస్తుందని తెలిస్తే బాబూ దానిని ఆ రోజే pass చేయమని కోరి వుండేవాళ్ళము కళా వెంకట్రావుగారిని

' It is considered that the tenant in such marginal inams should also be assured of the benefits of the Estates Land Act అని వుంది

దీనిలో యీ marginal inams కు benefits వస్తాయని కళా వెంకటరావు గారు చూపించగలరా ? Marginal inams కు benefits లేకుండా పోతున్నాయి

ఏ ఉద్దేశముతోటైతే తీసుకొచ్చారో ఆ ఉద్దేశాలకు భంగకరముగనే ఇది జరిగింది అని చెప్పుతున్నాను తర్వాత దీనిలో not less than half అని పెట్టడమువల్ల చాల ఈనాము గ్రామాలను Estates గా పరిగణించేందుకు అవకాశములేదు ఇపుడు Estates గా పరిగణించే అవకాశంవల్ల advantages ఏమిటి ! రైతుల హక్కులు స్థరపడిపోతాయన్నమాట ఈరోజు జమీందారి villages లో వుండే రైతులకు ఏవిధంగా వెంకటరావుగారు హక్కులు సంక్రమింపజేశారో ఆలాంటి హక్కులు వాండ్లకు వచ్చేందుకు అవకాశం కల్గించాలి ఇపుడు ఏమి జరుగుతుంది దానివల్ల ? ఏ హక్కులైతే యివ్వాలని మనము ముందు ప్రకటించామో ఆ హక్కులు లేకుండా చేసి దానిలో రెండువంతుల భూమిమాత్రమే మీకు యిస్తాము మిగిలినవంతు భూమిఅంతా తీసుకపోయి ఈనాందారులకివ్వదలచారు

The Bill accordingly provides for amendment of Section 3 (2)(d) of the Estates Land Act so as to include within the definition of Estate any hamlet or khandriga or portion of a village not less than one half the total extent of the village the grant of which as inam has been made, confirmed or recognised by the Government' అని ఉంది

THE HON SRI K VENKATA RAO — Sir, this is not in the Bill, Sir

SRI PILLALAMARRI VENKATESWARLU — Sir, he knows, I know and everybody knows that we are going to discuss the other Bill also and what I am speaking has a bearing on that

Mr SPEAKER — Your amendment is not large enough to include all those villages

THE HON SRI K VENKATA RAO — The point is, there is another Bill He is criticising the grant of 2/3rd of land to certain categories That can be discussed when the other Bill comes before the House

Mr SPEAKER — Yes, let not the hon Member go into the details of it

SRI PILLALAMARRI VENKATESWARLU — అందువల్ల ఇవన్నీ చూచినపుడుమాత్రము యీ బిల్లు చాల defective గా వుంది మొదటి నుంచికూడా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ తుదకు యీ బిల్లు తీసుకొచ్చాము Courts కు పోతే ఏమిచేస్తారో ఎవరికి తెలియని పరిస్థితిలో వున్నాము తర్వాత ఇపుడు ఎల్లమందారెడ్డిగారు శంకరయ్యగారు కొన్ని విష

Sri Pillalamarri Venkateswarlu] [18th October 1956

యాలు చెప్పారు గవర్నమెంటు villages వున్నాయి Minor inams గురించి కాదు మేము మాట్లాడేది కళావెంకటరావుగారు కూడా ఒక విధంగా concede చేశారు అందుకు అనుకూలంగా amendment move చేస్తామన్నారు ఎప్పుడైనా సరే inam గా యిచ్చినటువంటి ప్రాంతముకాని కండ్రికకాని Hamlet కాని ఏదైననరే అది యీ రోజున inam village కి attach కాకుండా Government villages కు attach అయినాసరే వాటిని కూడా estates గా పరిగణించాలి ఐతే యీరోజున చిక్కు ఇంకొకటి కూడవుంది నెల్లూరుజిల్లాను గురించి చెప్పారు ముఖ్యమంత్రిగారికి అందరికి తెలుసు Government Villages కు attach అయిన కండ్రికలు hamlets ఎక్కువగా ఆ జిల్లాలోనేవున్నాయి 10 కాదు 20 కాదు 50 కాదు వందకాదు 5 వందలుకాదు ఆరువందలుకాదు వేల ఎకరాలలో వుండేటటువంటి కండ్రికలున్నాయి గవర్నమెంటు బిల్లును ఆమోదించేటట్లయితే వాటి position ఏమిటిఅని నేను అడుగుతున్నాను అందువల్ల దానిలో any inam village లో inam తీసివేసిన కూడా ఇంకా అనుమానముగావుండే position వుంది హైకోర్టుకు లాయర్లకు కావలసినంత అవకాశముంది అందువల్ల వాటి position categorical గా చెప్పవలసిన అవసరముంది ఈ రోజు జడ్జిమెంట్లు కూడా మంత్రిగారికి చూపించినాను High Courts నుంచి District Courts నుంచి తీర్పులు వచ్చాయి అక్కడ వుండే రైతులు పూర్తి occupancy rights యీ రోజు అనుభవిస్తున్నారు వాండ్లు శిస్తు 5-10 రూపాయలకంటే ఎక్కువ చెల్లించడం లేదు ఆ ఇనామ్‌దారులు గవర్నమెంటుకు జోడీ యీనాటికి కూడా చెల్లిస్తున్నారు ఈనాము రైతులకు కావలసినటువంటి రక్షణలన్నీ వాండ్లకు వున్నాయి రైతులకు ఇనామ్ villages లో వుండే privileges అన్నికూడా వాండ్లకున్నాయి ఈ బిల్లు కనుక కళా వెంకటరావుగారు pass చేసేటట్లయితే వారి చేతులతోవారు చేయబొయ్యేది ఏమని అడుగుతున్నాను ఈనాడుండే position ఏమిటి? గవర్నమెంటు village కా attach అయివుండాలి Registers కాని accounts ఎవరిదగ్గర కూడా దేవునిదగ్గర కూడా దొరకవు అందుచేత ఎట్లా inam కు attach ఐవుందనిచెప్పేది నా contention ఏమిటంటే అసలు గవర్నమెంటు villages కూడా ఇంత పెద్దపెద్దవి attach ఐవున్నపుడు కండ్రికలుగావున్నపుడుఈనాము characteristics కాదు ఇనాముకుండే లక్షణాలుపూర్తిగాఇనామే ఐవుండాలనుకోవడముతప్ప వేరేమిలేదు కాని ఆధారాలు రుజువుకావాలని యీ తతంగమంతా చూచుకున్నట్లయితే court వ్యవహారాలుచూచుకున్నట్లయితే తేలవేమో ఆరైత్వారీగ్రామాలని తీర్పు రావడానికి అవకాశమున్నదికాని ఇనామ్అని అనుకోడానికి వీలులేకుండా

వున్నది ఈ పరిస్థితులలో మరొవిధంగా చేయబోతున్నారు నేనేదో చట్టము తీసుకొస్తాను అదే మేము pass చేసుకపోతాము అది మాయిష్టమంటే—మీ ఇష్టము వచ్చినట్లు pass చేయగలరని మాకుతెలుసు దానిని పదేపదే మాకు జ్ఞాపకము చేయవలసినపనిలేదు ఇంకొక position వచ్చింది ఇపుడు మనము చూడనటువంటి position Courts లో judgement clear గా చెప్పినటువంటి position గవర్నమెంటు villages కు attach ఐ వున్నాయి కొన్ని కంద్రికలు పూర్వము అవి records లో లేవు గవర్నమెంటు village యొక్క hamlet అని కంద్రికఅని దానిలో mention చేశారు 10 కాదు వంద కాదు 5 వేల ఎకరాలు యీ విధంగా వున్నాయి దానిలో రైతులు యీ రోజున బావులు త్రవ్వుకుంటున్నారు అన్ని హక్కులు అనుభవిస్తున్నారు Transfer of property rights కూడా రైతులు యీ రోజున పొందివున్నారు ఇన్ని rights వుండేటటువంటిచోటున యీ రోజు పోయి మేము పూర్తిపట్టా తీసుకుపోయి ఇనామ్‌దారుకు యిస్తామని చెప్పడము ఏవిధంగా న్యాయమని నేను అడుగుతున్నాను అందువల్ల నేను రెండవ బిల్లులోనికి పోవడానికి కారణముంది మీరు దానిని Estate Abolition క్రిందనో దీని క్రిందనో తీసుకరావలసిన అవసరమున్నదని సూచించారు ఏవిధంగానైనాసరే ఎప్పుడైనాసరే inam గ్రామమును attach అయినా Government villages ను attach అయివున్నాసరే వర్తింపజేస్తామన్నారు

రెండవబిల్లులోని 4 వ clause లో చూడండి గవర్నమెంటు villages లో వుండే inams అన్నిటికికూడా ఇనామ్‌దారుకు పట్టా యివ్వబోతున్నామని చెప్పారు నేను దీనిక్రిందికి తీసుకురావాలని చెప్పుతున్నాను దీనిని యీ Estate Abolition Act క్రింద తీసుకరాకపోయినట్లయితే ప్రమాదమైన పరిస్థితులు వస్తాయని చెప్పుతున్నాను ఎందువల్లనంటే existing rights పోతున్నాయి

Mr SPEAKER — లేదండీ మీరు అలాంటి amendment పెట్టలేదు మీరు argue చేసిన point ఇక్కడలేదు

SRI PILLALAMARRI VENKATESWARLU — Government Village కి కంద్రిక అనేటటువంటిది వుండడమువల్ల దానిలో permanant occupancy rights వున్నప్పటికికూడా అదేమైనా Estate క్రింద రాలేదు దానికి Estate characteristics వున్నప్పటికికూడా Estate క్రిందరాకుండా పోయింది అదీ మా point అందువల్లనే యీ point మళ్లీ నేను చెప్పవలసి వచ్చింది అందువల్ల ఇప్పటి point కూడా అదే అదృష్టవశాత్తో దురదృష్టవశాత్తో తప్పో ఒప్పో యీరోజు వుండే position అది దానినుంచి మార్చుకోవలసిన అవ

Sri Pillalamarri Venkateswarlu] [18th October 1956

సరముందన్నమాట గవర్నమెంటు villages కు Inam characteristics వున్న వానికి వున్నవి అక్కడవాండ్లు జోడీ కట్టుతున్నారు దానిని క్విట్ రెంట్ అనేమో ఒక విధంగా అంటారు అక్కడే బావులు త్రవ్వినారు ఇపుడు ఆ position ఏమై పోతుందని మిమ్ములను అడుగుతున్నాను ఈ బిల్లులో 4-వ Clause చూచుకున్న ట్లయితే ఇనామ్‌దారుకేమో పట్టా యివ్వబోతున్నాము That is what is going to happen అందువల్ల యీ క్రమలో యీబిల్లు pass అయ్యేటట్లయితే రత్నసభాపతిగారు చెప్పినట్టు చాల కొద్ది గ్రామాలకు మాత్రమే వర్తిస్తుంది ఎక్కువ ఉపయోగంగా వుండదు దానివల్ల రైతులకున్నటువంటి హక్కులు చాల భాగము భంగకరము కాబోతూ వున్నాయి కనుక దీని విషయంలో మా amendments ను తప్పనిసరిగా ఆమోదించాలని కోరుతున్నాము

THE HON Sri K VENKATA RAO —అధ్యక్షా నేను యిందాకటి నుంచీ ఏరకంగానయినా ఒక కొత్త point తీసుకువస్తారేమోనని న్యాయంగా ఆలోచించి అటువంటి సవరణ మనం ఒప్పుకోవలసినదిధర్మం అనేటటువంటి బుద్ధితో నేనుకూర్చున్నాను కాని నామిత్రులుచేసిన ఉపన్యాసములన్నిట్లోకూడా ఒకటే point ను గురించి వారికీ ప్రభుత్వానికీ భేదాభిప్రాయంవున్నది ఆ ఒకవిషయాన్ని గురించి కావలసినది ఏదో చెప్పమంటే అది అవతలపెట్టి అవతలబిల్లులోవీ యివతల బిల్లులోవీ వాళ్ల ఊరిప్రక్కనున్న విషయాలన్నిటినిగురించి individual cases అన్నీ చెప్పి యీబిల్లునుగురించి మొండివీ బండవీ యివన్నీ ఏమోచెప్పడంమాత్రం భావ్యమైన విషయంకాదు అసలు ఏమిటి దీనిచరిత్ర ? 1908 వ సంవత్సరంలో Section 3 (2) (d) కి ఒక definition యిచ్చారు

'Under the Act passed in 1908, where the grant of a village as inam was of the land revenue alone to a person not owning kudivaram then the village was an estate' అని

1936 వ సంవత్సరంలో యీకుడివరం హక్కుకూడ యినాందారుకివుంది అనేటటువంటి విషయం స్ఫుటంగా తెలిసినప్పటికికూడా అటువంటి కుడివరం హక్కు యినాందారు స్థాపించుకున్నప్పటికీకూడా Tribunal ముందర ఒకఏడాది శిస్తు ఆయనకు పరిహారంక్రింద యివ్వడంవల్ల అంతక్రితం అక్కడ వ్యవసాయం చేసుకునేటటువంటి రైతుకు స్థిరమైనహక్కు కలుగుతుందని అప్పుడుచెప్పారు దీని గురించి ఏవిధమైన తేడా అక్కడలేదు అందుచేత యిప్పుడు యీబిల్లు పెట్టడంవల్ల యిదివరకున్నటువంటి occupancy rights తీసేస్తున్నాం అనే భ్రమవడ్డంఅవుతుంది గానిఅది legislation యొక్క భావనలో గాని చేసినటువంటి sections లో గాని

చేయబోయే విధానాలలో గాని ఎక్కడా లేదు ఇక వున్నటువంటి తేడా ఎక్కడ వస్తుందంటే అసలు ఆ గ్రామం ఎలాంటిది ? ఆ గ్రామం యినాంగ్రామం అవునా కాదా అనేటటువంటి విషయంలో వున్నటువంటి భేదాభిప్రాయంవల్ల రెండో భాగం వేశాము అసలే యినాంగ్రామం కాకపోతే అక్కడున్నటువంటి రైతుకు occupancy right ఏమి వస్తుంది ? ఇప్పుడు అసలు ఆ విషయం గురించి మనం చర్చించాము దానిమీద వచ్చింది అసలు యీ గొడవంతా ఈ యినాం గ్రామం ఎలా వుండాలి అనేటటువంటి విషయం క్రింద యిచ్చినటువంటి definition లో నున్న లోపాలనుగుర్తించి Madras High Court వారు 4 5 తీర్పులు చెప్పారు వీటన్నిటినీ మనవాళ్లుచెప్పారు ఒక ఊర్లో 10 ఎకరాలు minor inam వున్నప్పుడు గాని waste వున్నప్పుడు గాని రెండు grant ల క్రింద యిచ్చినప్పుడు గాని ఇలాంటివన్నీ అడ్డుచెప్పి యిది whole inam village కాదు కనుక ఈ చట్టం దీనికి వర్తించదని తిర్పులు తిసుకొచ్చారు ఈ పరిస్థితులలో వీటిని తొలగించడంకోసం 1945 వ సంవత్సరంలో Advisors Regime లో ఒక amendment పెట్టి సవరించారు అయితే subsequent గా కూడా కొన్నిరకాలయినటువంటి judgment లు యినాం గ్రామముల యొక్క స్వరూపాన్ని పూర్తిగా తీసుకురావడానికి వీలు లేకుండా కలుగజేశారు అందువల్ల యీ బిల్లు తీసుకురావడం జరిగింది నిజంగా తొందరపడి చేస్తున్నారు అంటున్నారే— ఇది 1946 దగ్గరనుంచి 10 సంవత్సరాలపాటు మనం ఆలశ్యంచేశాము దీని implication లేనప్పుడు abolition బిల్లు పెట్టినప్పుడు తెలిస్తే అప్పుడే amend చేసేవాడిని కాని అప్పటికి ఇంకా High Court Judgment clear కాలేదు Subsequent గా అది clear అయినటువంటి కారణంచేత అప్పటినుంచి ఇప్పటివరకూకూడా ఆబిల్లుపెడదామని అనేకసార్లు ప్రయత్నించడం జరిగింది ఈ పరిస్థితులలో యీబిల్లు పూర్ణమయినటువంటి ఆలోచనతో తీసుకువచ్చినదికాని ఇంకోటికాదు అయితే జరిగినటువంటి పొరపాటు అనండి కార్యవిధానంలో జరిగిన తొందర అనండి మొట్టమొదట bill ను publish చేయడంలో జరిగింది మొట్టమొదట High Court వారు ఏయే స్వరూపమువల్ల యిది యినాం గ్రామంకాదని నిర్ణయించారో దానిని దిద్దుదామనే కారణంచేత పెట్టినటువంటి బిల్లు అది కాని చర్చలన్నీ అయిపోయిన తరువాత ప్రభుత్వానికి ఏమి తోచిందంటే—వారుచెప్పిన intermediary వారిని తీసివేయాలని ఆ తీసివేయాలనే భావన దేశంలోవున్నప్పుడు యిప్పుడు మనం అట్టే పెట్టి ఏమిలాభం అని ఇవాళ మనం ఏబిల్లుతెచ్చినా యివన్నీ మొత్తంమీద litigation కు వెళ్ళుతున్నాయి Rent Reduction Act apply చేయడంవల్ల పన్ను

Government వసూలుచేసి యినాందారుకు యివ్వడం అనే సిద్ధాంతంవుంది Government పన్ను వసూలు చేయలేకుండా వున్నారు ఇనాందారుకు అసలు చెల్లించడం మానేశారు ఒకాయనకూడా అన్నాడట Evidence లో చెప్పారుకనుక నేను చెప్పుకోవచ్చు తప్పేమీలేదు కళా వెంకట్రావు Nagpur లో బ్రతికాడు నీకు పన్నివ్వనన్నాట్ట అని నేనేదో యివ్వద్దన్నట్టు ఫలానా Section క్రింద ఇదివస్తుంది పన్నిమ్మంటే పన్నెగకొట్టడానికి కళా వెంకట్రావు బ్రతకడం కారణం క్రింద నిరూపించారు వీటన్నిటినీ శాసనంలోకితీసుకొని ఒక schedule తయారుచేసి ఇదంతా ఫలానిది ఫలానిది అని వ్రాసే విషయం అసంభవమైనటువంటిది మనం చేసినటువంటి Law లోని లోపాలు High Court చూపిస్తే అటువంటి లోపాలు సవరించే యత్నం చేయడానికి మనం ప్రయత్నం చేస్తున్నాం మొట్ట మొదట చెప్పనటువంటి స్వరూపాలు లేవనే యినాం గ్రామాలను Estate ల క్రింద చేయడం రెండు బిల్లులకు వున్న ప్రధానమైన ఆశయం ఈ బిల్లుక్రింద Estate క్రిందకు వచ్చినట్లయితే దానికి ప్రభుత్వం Rent Reduction Act apply చేసి ప్రభుత్వమే abolish చేసి మిగిలిన Inam ల Estates తో పాటు compensation ప్రభుత్వం యిచ్చుకోవాలి ఇంక రెండో రకం వున్నది వాట్ల characteristic పూర్తిగా రుజువు కాకపోవడంవల్ల మిగిలిన వాటినికూడా యిప్పుడు రద్దుచేసినట్లయితే compensation యివ్వవలసినటువంటి బాధ్యత Constitution క్రింద ప్రభుత్వంమీద వున్నది కనుక ఆ మిగిలి నEstate లన్నీకూడా తీసుకొని యినాం గ్రామాలను Estate ల క్రిందవ్రాసి ఏ 4 5 కోట్ల రూ॥లు compensation యిచ్చే శక్తిలో ప్రభుత్వం లేదిప్పుడు కనుక రెండో భాగంలో యీ compensation యొక్క స్వరూపం మార్చాము ఇదేం కొత్తదికాదు మూడో వంతు భూమి కనక యినాందారుకు వదిలేస్తే రైతుకు పూర్ణమైన హక్కు మిగిలిన కే వంతులకు వుంటుంది అయితే రైతు దగ్గరనుంచి డబ్బు పుచ్చుకుని లేక భూమి పుచ్చుకొని compensation యిచ్చేటటువంటి పద్ధతి మీరు కొత్తగా తీసుకువస్తున్నారనేది ఒకవిమర్శ నేను మనవిచేసే దేమిటంటే U P Act చూడండి! ఇండియాఅంతకూ ఎక్కువ జమీందారీలు కలిగినటువంటిది ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అక్కడేమిచేశారు? భూమిదార్ అని వ్రాశారు భూమిదార్ అంటే ఎవరు? occupancy tenant ముఖ్యంగా యిదివరకు tenant at will అతనికి స్థిర రూపమయిన హక్కు 1908లో మద్రాసురాష్ట్రంలో ఇచ్చారు అది ఊరికే యిచ్చినటువంటి హక్కు అతనికి హక్కు కలుగచేయడానికి అతనుయిచ్చే శిస్తుకు 12 రెట్లుగనుక Governmentదగ్గర deposit చేస్తే అది వారికి compensation

యిచ్చి ఆహక్కు వారికి ఏర్పరచడానికి శాసనం పెట్టారు అక్కడ ఎవరూ మాట్లాడరే ఇక్కడ అంతదూరం వెళ్ళకుండా డబ్బిచ్చుకోమంటే రైతు యిచ్చుకోలేడు గనుక మనదగ్గర సామర్థ్యం లేదనేసంగతి గుర్తించి దానినిగురించి ఆలోచించాము రెండువిషయాలు క్రింద ఆలోచించాము మొట్టమొదటి విషయం ఏమిటంటే 20 సంవత్సరాలు గనుక యిప్పుడున్న శిస్తులో 6 వంతు శిస్తు యిచ్చినట్లయితే abolition పూర్తవుతుందని లేదా మూడోవంతు భూమి ఈనాందారుకు ఇవ్వడం Tenant యిష్టంవచ్చినట్టు యిదికాని అదికాని చేయవచ్చుననే amendment వచ్చింది నిజమేకాని పెద్దలందరూ కూడా ఆలోచించి 20 ఏళ్లుఅంటే యివ్వాళ 5 రూపాయల చొప్పున అంటే ఆ రైతుకాని ఆవంశంలో వున్నవాళ్లు కాని నశించిపోతారు అనుకోండి అప్పుడు ఇంకొకడు నాకు gift క్రింద యిచ్చారు అంటాడు నాకు పన్ను తిసేఎ యిచ్చారు అంటాడు అందుచేత 20 ఏళ్లదాకా దీనిని pending case క్రింద అట్టేపెట్టకుండా ఈ హక్కులు ఒక్కసారి settle చేసి further litigation లేకుండా తప్పో ఒప్పో ఏదో ఒక పరిహారం ఇచ్చి వారిద్దరి మధ్య వున్న తగవులు ఒక్కమాటుగా తీర్చివేయడానికి వీలవుతుందనే వుద్దేశంతో యీ బిల్లునుంచి రెండో భాగం విడతీయవలసివచ్చింది అందుచేత Select Committee ఆలోచించినటువంటిపరిస్థితి వేరు ఈ రెండుబిల్లులు విడతీసిన పరిస్థితులు వేరు అందువల్ల యీ నిముషంలో మనముందర చర్చకున్నటువంటి బిల్లు గురించి నేను తమకు మనవి చేసేదేమిటంటే— ఇది least Complicated Bill అని ఇప్పుడు వారు అంగీకరించినదీ మనం అంగీకరించినదీ యీ hamlet ఏది ? Whole inam village ఏది ? అని 1936 లో వచ్చినటువంటి definition ను యిప్పుడు 'any village granted in an inam" అని పెట్టారు

Whole అనే శబ్దం ఉపయోగించినట్లయితే యీ categories అన్నీ వస్తాయి Whole అనే ముక్క తీసేసి any village granted in any inam అని ఎప్పుడైతే అన్నామో ఈ మాటలన్నిటికీ పరిహారం జరుగుతుంది ఇంక village అనే ముక్కలో ఖండ్రిక చేరుతుందా చేరదా ? మజరా చేరుతుందా చేరదా ? Hamlet చేరుతుందా చేరదా ? అనే విషయం మీదమాత్రం భేదాభిప్రాయం వున్నది దీనిని గురించి నేను మనవి చేస్తున్నాను

నేను legal advice ను complete గా explain చేస్తాను ఈ difinition పెట్టడం వల్ల రెండుభాగాలు చేసినా మూడుభాగాలు చేసినా నష్టంలేదని రుజువుఅవుతుంది Explanation I A in clause 2 of the Bill వల్ల రుజువు అవుతుంది Any hamlet

or khandrika అంటూ in an inam village అని వ్రాశారు దీనివల్ల ఈనాము గ్రామానికి చెందిన ఖండ్రిక అని అర్థం అవుతుంది In any inam village అని వ్రాయడం మంచిదా exception వ్రాయడం మంచిదా అనే అనుమానం వచ్చింది నాలుగు విషయాలు గురించి వెంకటేశ్వర్లుగారికి ఉన్న అనుమానాలే మాకూ ఉంటూ వచ్చాయి Occupancy rights గురించి Section 23 of the Estates Land Act వర్తించడంవల్ల ఈ presumption వస్తుంది అక్కడ ఉండే మనిషికి occupancy rights వస్తాయి Granted more than once అన్నది explanation I A of the clause 2 of the Bill వల్ల వస్తుంది Subseqently partitioned అనడం వల్ల Sub section 2 of the Bill clause 2 (d) (1) క్రింద వస్తుంది ఎపుడో ఒకప్పుడు ఈనాం గ్రామం క్రిందఉండి రైత్వారీ గ్రామం క్రింద కలిసి పోవడంవల్ల ఇప్పుడు రైత్వారీగ్రామంగా ఉండడంవల్ల ఈ Act benefit రాదుఅని నేను క్రొత్త amendment ను move చేసి ఎప్పుడోఒకసారి history లో ఈనాము గ్రామం క్రింద విడివిడిగా కాని గ్రాంటులో కలిసికాని ఉంటే రైత్వారీగ్రామం క్రింద ఉండేదోషం ఉండదని ఈ definition తీసుకువచ్చాము ఎంతగా widen చేయడానికివీలున్నదో అంతగానుwiden చేశాము ఎక్కడోదావా వస్తుంది లక్షలాది కోట్లాదిఉన్నారంటేజరిగేది 1948వ సంవత్సరంలో నేనుమనవి చేశాను మద్రాసు రాష్ట్రంలో 6978 ఈనాముగ్రామాలుండేవి అధమ పక్షం అందులో సగం మనవి అనుకుందాము మూడువేలకుపైగా మనవి అనుకుందాము ఇందులో ఎన్ని కోర్టులకు వెళ్లాయి ? కోట్లాది అంటే ఎక్కడనుంచి వచ్చారు ? కొంతమంది రైతులు ఉన్నమాట నిజమే దీనిని broad issue చేసి ఎదోచెప్పడం సరికాదు మూడువేల గ్రామాలలో ఈనాము ఎస్టేట్లుఅయినవి ఎన్ని Section 9 A of the Abolition Act క్రిందపోయినాయి ఈబిల్లు రెండుక్రింద విడతీసేసరికి మళ్లీ ఖండ్రికలక్రింద estates అయినవి ఎన్నిఉంటాయి ? ఈనాం abolition క్రింద పోయినవి ఎన్నిగ్రామాలున్నాయి ఇన్నీపోయినతరువాత ఇంకా లక్షలాదిఅంటే ఏమిలాభం ? కోర్టుకువచ్చిన జడ్జిమెంటులను తీసిచూస్తే 100 కూడా లేవు Court upset చేసినచోట ఈస్థితివస్తుంది మరొకచోటీ ఎక్కడయినా అన్యాయం జరిగిందంటే జబర్దస్తీవల్ల జరుగుతోందికాని శాసనంవల్లకాదు ఇపుడు నేను చెప్పిన 4 references వల్ల అనుమానాలన్నింటికి సమాధానంవచ్చింది Occupancy rights గురించి granted more than once గురించి subsequent partition గురించి ఎప్పుడో ఒకప్పుడు hamlet or kandrika గురించి వ్యవహారంనడుస్తోంది తగవు ఎక్కడ అంటే — ఎప్పుడూకూడా Inam grant క్రింద లేక మొదట

రైత్వారీగ్రామం క్రిందనేఉంటూ అందులో ఒకభాగం ఈనాముక్రిందఇస్తే ఈ characteristic రాదు దానినికూడా కలపాలని వారికోరిక దానిని కలపడం ఈ శాసనం scope లోనికిరాదు future reforms లో అన్ని ఈనాములు తీసివేస్తారో రైత్వారీపట్టాదారులనుకూడా క్రిందకుతిసుకుపోతారో అనేది భవిష్యత్తులో జరగవలసిన విషయం కాని ఈరోజుపరకు Estates Land Act స్వరూపంబట్టి చూస్తే ఇపుడుచేసేచట్టంవల్ల ఇదివరలో హైకోర్టుతీర్పులవల్లకాని ఇతరఇబ్బందులవల్లవచ్చిన లోపాలు తొలగించడం జరుగుతుంది ఇంతకన్న విస్తృతమైన అర్థం తీసుకువచ్చే అవకాశంలేదని మనవిచేస్తున్నాను కాశీశ్వరరావుగారు రెండు exceptions గురించి మాట్లాడారు 10 ఎకరాలున్నవారిని తప్పించాలని female ఈనాందార్లను తప్పించాలనిచెప్పారు ఈ విషయమై చాలా చర్చ జరిగింది వెంకటేశ్వర్లుగారికి చెప్పినదే జవాబు ఎన్నిఎకరాలు ఈనాముదారుకు ఉన్నా భూమి స్వభావాన్నిబట్టి రైతులకు హక్కువస్తుందికాని భూమి 2 ఎకరాలా 5 ఎకరాలా అన్నదానినిబట్టి కాదు Legislation, land కు సంబంధించినదికాని persons కు సంబంధించినదికాదు Social legislation భావం అదికావేలేదు కష్టాలుపడుతున్న మాట నిజమే 5 ఎకరాలున్నవాళ్లను జమీందారులతో సమానంచేసి abolition చేయాలంటే కష్టమే కాని మరొక మార్గంలేక 1908 Act లో కాని 1936 Inam Act లోకాని landholding ను బట్టి exempt చేసే అవకాశంలేదు ఇపుడు కూడా అదే పరిస్థితి ఉన్నది ఈ exemption ఇవ్వడానికి లేదు ఆడవాళ్లు అని మగవాళ్లని వ్యత్యాసం చూపించడానికిలేదు Man contains woman, woman contains man, అది legal భాష Biological భాషకూడ అదే ఒకప్రక్కన సమానమైన హక్కులు స్త్రీలకు కావాలంటూ మరొకప్రక్క అబలలు అని exemption అడగడంసరికాదు మాకుఉన్న హక్కులు ఆడవాళ్లకు ఇస్తాము మాకు ఉన్న లోపాలనుకూడా తీసుకోవాలి, అందుచేత ఈ amendments అన్నింటిని వ్యతిరేకించవలసి వస్తోంది అని చెప్పడానికి విచారిస్తూ ఈ amendments అన్నింటిని withdraw చేసుకోవాలని సభ్యులను కోరుతున్నాను

Mr SPEAKER —I want a clarificaion from the Minister We are using the term inam village In defining an etate in the Estates Land Act only 'village' is defined, but not inam village' An inam village" is not defined in this Bill Don't you feel the same difficulty Mr Ayyapu Reddi? What is an inam village' will certainly arise before the courts for codsideration

SRI E AYYAPU REDDI —There is absolutely no definition of what is meant by inam village anywhere

[18th October 1956

Mr SPEAKER —Except those which are registered as inam villages in Government records

SRI E AYYAPU REDDI —That point has to be made clear

Mr SPEAKER —We are using a term which is not defined any where I have sent for the General Clauses Act

SRI S K V KRISHNAVATARAM —There is no definition of inam village' anywhere Originally in the present Bill 'village alone was used but to make the meaning clear to remove any ambiguity they included the word 'inam village meaning as village which is granted as inam

Mr SPEAKER —That is something like begging the question

SRI S K V KRISHNAVATARAM —Originally the Select Committee said any village What they wanted was any village of which the grant has been made an inam So to bring out their intention clear they used inam village

Mr SPEAKER —So instead of clearing the meaning they have confounded it

THE HON SRI K VENKATA RAO —Sir the characteristics of made confirmed and recognised are there, and there is already the inam fair register

